Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 197 Issue No :197 | మంగళవారం Tuesday | డిసెంబర్ 9, 2025 9 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

- మరి అదే చట్టాన్ని కించపరిస్తే ఎలా ..
- నాడు వారు ..నిన్న మీరు...నేడు వారిదే...రేపు..ఎవరిదో...
- మీరంతా ప్రజా రక్షకులు గా..
- మీరు చెప్పిందే వేదం..
- మీరే శాసన కర్తలు..మీరే సమ సమాజ స్థాపకులుగా..
- మీకే నీతి లేకుంటే ప్రజలకు ఇంకేమీ చేస్తారు...
- ప్రజలు ప్రజాస్వామ్యమంటే అంత చులకనా
- అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కుతారా..
- మీ అధికారం కోసం ఎన్ని కూతలైనా కూస్తారా..
- మీకు అధికారం అన్నది శాస్వితం కావాలి..
- ప్రజలనే బలి పశువులు చేస్తున్నారుగా ..
- మీరొక ప్రజాస్వామ్య వాదులు.. మీదొక ప్రజాస్వామ్యం..
- ఛీ..మీరేమి రాజకీయ నాయకులురా అయ్యా..
- సిగ్గుతో ప్రజలు తలదించుకోవాలి మిమ్మల్ని చూసి..
- మీ ప్రజాస్వామ్యం తగలెయ్యా..
- మీరేనా నీతి వ్యాఖ్యలు చేసేది.. మీ నీతి పాడుగాను..
- ఇందుకేగా ఈ వ్యవస్థ ఇలా ఏడ్చేది..

# ఓ నేత.. మీ నీతి ఇదేనా..!

మీరంతా చట్టాలు చేసేవారుగా..



(రామమోహన్ రెడ్డి)

ఒకనాడు రాజకీయ నాయకులన్నా రాజకీయలన్నా ఎంతో హుందాతనం గా ఉండేవి. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నికలు రాజకీయ నాయకుల విధానాలు అధికార వ్యవస్థ తో విసిగి వేసారిపోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయల పాలనను గుర్తు చేసుకుంటారని ఆనాడే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పడం జరిగింది.ఆయన మొదటి చివరి గవర్నర్ గా 1937 లో ఉమ్మడి మద్రాస్ ముఖ్యమంత్రి గా పని చేసారు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు ఉపయోగపడే చట్టాలు చేయడానికి ప్రజల చేత ఎన్నుకోబడి సభలలో పెద్దలుగా చెలామణి అవుతున్నారు.అయితే ఇదే పెద్ద మనుషులు గోడ మీద పిల్లులు లాగా చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారుతున్నది కూడా ప్రజా సేవకోసమేనా లేక పదవి లేకపోతే ప్రజల్లో పలుకుబడి తగ్గి ఏలుబడి పోతుందని భయమా అన్నది అర్థం కావడం లేదు. అయితే వర్తమాన కాలంలో రాజకీయాలు ఊసరవెల్లి రంగులకంటే దారుణంగా రంగులు మార్చుకుంటుంది.

2 పేజీలో..

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్



- మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడి
- డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు
- రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ప్రకటన

2 పేజీలో..

న్యూఢిల్లీ : విమాన సర్వీసులు నడపలేక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఇండిగో ఎయిర్ లైన్స్ ఇప్పటివరకు పలువురు ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి డిసెంబూర్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.



# వందేమాతరం శక్తిని, ప్రేరణనిచ్చింది

- ప్రధాని మోడీ


న్యూఢిల్లీ : నేడు లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకిం రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు.

- మిగతా 2లో..

## కోనసీమకు దిష్టి తగిలిందన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై

# స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్

- రైతులతో మాట్లాడే సందర్భంలోనే అలా అన్నారని వివరణ
- ఆ వ్యాఖ్యల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టీకరణ
- తెలంగాణ ప్రజలంటే పవన్‌కు ఎంతో గౌరవం అని వెల్లడి
- ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దని సూచన



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన "కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలింది" అనే వ్యాఖ్యలు ఎంతటి రాజకీయ దుమారం రేపాయో తెలిసిందే. తెలంగాణ మంత్రులు ముక్తకంఠంతో పవన్ వ్యాఖ్యలను ఖండించారు. విపక్ష నేతలు కూడా పలువురు పవన్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను కొన్ని వర్గాలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నాయని అన్నారు.

వివరాలు 2లో..



## 2025-26 రెండో త్రైమాసికంలో 11.28 శాతం

# జీఎస్డీపీ వృద్ధి నమోదు

- రాష్ట్రస్థూల ఉత్పత్తిలో పరిశ్రమలు, వ్యవసాయం, సేవల రంగాల పురోగతి
- ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 17.11 శాతం జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం
- పరకామణి చోరీ చిన్న విషయమని సమర్థింపు ఏమిటి..?
- తప్పు చేసిన ఈవోను సస్పెండ్ చేసి...అరెస్ట్ చేయించాం
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: గత పాలకులు విధ్వంసం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టి... రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా గతంతో పోలిస్తే మెరుగైన వృద్ధి రేటు గణాంకాలు నమోదు అవుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ప్రస్తుత ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం.

2 లో

## దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాతాపం

# పడుతుంటే..

## జగన్ చిన్నతప్పునివాదించడం విడ్డూరం

- పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్ వెనుకేసుకొని వస్తున్నాడు.
- గంజాయి సరాఫరా దారుడు కొండా రెడ్డిని జగన్ వెనకేసుకొని రావడం బాధాకరం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి నేడు పశ్చాతాపం పడుతుంటే.. జగన్ చిన్న తప్పుని వాదించడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్ వెనకేసుకొని రావడం బాధాకరమన్నారు.




పరకామణి కేసులో ఎవర్ని రక్షించడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని రాం ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. పరకామణి చిన్న చోరీ అంటున్న జగన్.. ఆ కేసు గురించి అంతలా ఎందుకు స్పందిస్తున్నారో చెప్పాలన్నారు. గతంలో జగన్ చేసిన పాపాలు నేటికి ఆ పార్టీని వెంటాడుతున్నాయని పేర్కొన్నారు. ఆ పాపాలు నుంచి బయటపడడానికి జగన్ ఆపసోపాలు పాడుతున్నారన్నారు. పరకామణి కేసులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందన్నారు.

2 పేజీలో..



## గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైఫస్‌తో

# మరో ఇద్దరు మహిళల మృతి

- మూడుకు చేరిన మొత్తం మరణాల సంఖ్య
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 50 కేసుల నమోదు
- అప్రమత్తమైన అధికారులు, జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు

2 పేజీలో..

## సంపాదకీయం

### ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?



ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ది చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నా యి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖ్యలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడున్నట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణంపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్థాయిలో తన ఆధిపత్యం కొనసాగిం చడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయం గా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమానాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ద రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుపం దన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

### గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైఫస్‌తో

# మరో ఇద్దరు మహిళల మృతి



ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో స్క్రబ్ టైఫస్ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ వ్యాధితో చికిత్స పొందుతూ ఆదివారం మరో ఇద్దరు మహిళలు మృతి చెందడంతో, మొత్తం మృతుల సంఖ్య మూడుకు చేరింది. మృతులను పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడికి చెందిన లూరమ్మ (59), బాపట్ల జిల్లా దేగావారిపాలేనికి చెందిన డి. నాగేంద్రమ్మ (73)గా అధికారులు గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లూరమ్మ నవంబర్ 28న ఆసుపత్రిలో చేరారు. ఆమెకు కిడ్నీ సంబంధిత సమస్యలు కూడా ఉన్నట్లు తెలిసింది. నాగేంద్రమ్మ తీవ్ర జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో చేరారు. ఇద్దరికీ నిర్వహించిన వైద్య పరీక్షల్లో స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, శనివారం రాత్రి ప్రకాశం జిల్లా యర్రగొండపాలేనికి చెందిన ధనమ్మ (64) కూడా ఇదే వ్యాధితో జీజీహెచ్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే. మరోవైపు, ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 50 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వ్యాధి నివారణకు చర్యలు ముమ్మరం చేసింది. గుంటూరు జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ వార్డులో 14 మంది చికిత్స పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు పర్యటిస్తూ వ్యాధి కట్టడికి చర్యలు చేపడుతున్నాయి.

# ఓ నేత...మీ నీతి ఇదేనా...!

మొదటి పేజీ తరువాయి

గతంలో కూడా ఇలాంటి బావ దరిద్రం ఉన్నా నేడు చూస్తున్న దిగజారి పోయిన రాజకీయాల కంటే చాలా భిన్నంగా ఉండేవి.ముఖ్యంగా తెలుగు రాజకీయాలు మరింత దారుణంగా ఉన్నాయి. ఈ దారుణ పరిస్థితి నవీన రాజకీయాల్లో మరింత ముదిరిపోయి మానవత్వం కూడా లేకుండా మరి నీచ స్థాయికి దిగజారి పోయాయన్నది నిత్య సత్యం గా నిలుస్తుంది.రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ లో నాటి నుండి నేటి వరకు జరుగుతున్న నాటకీయ రాజకీయాలు నవ్వుల పాలు చేసేలా ఉన్నాయి.నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం తరువాత నాటి నేటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడి దార్శనికత ముందు చూపు అని అనేక మంది ఇతర పార్టీల నేతలు టీడీపీ లోచేరి ఉన్నత పదవులు అనుభవించారు.ఆ తరువాత వైసీపీ ప్రభంజనం లో టీడీపీ అధికారాన్ని కోల్పోయిన వెంటనే టీడీపీ ని వీడి వైసీపీ కి క్యూ కట్టి అక్కడ అధికారాన్ని అనుభవిస్తూ కనీస రాజకీయ జ్ఞానం లేకుండా ఆ పార్టీ పై అవాకులు చవాకులతో రెచ్చిపోయారు.ఇక జనసేన పైకూడ కుటుంబ విలువలను దిగజార్చే విదంగా చెండాలంగా వెకిలి కూతలు కూసారు. ఇపుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదహారు నెలలు దాటుతున్న ఇంకా గత ప్రభుత్వ విధానాలు, గతం తాలూకు అనుభవాలు ,వైసీపీ అధినేత ఆ పార్టీ పై కారు కూతలు కూస్తున్నారు. ఇదే నాయకులు అసెంబ్లీ సాక్షిగా అర్థ శతాబ్దపు రాజకీయ అనుభవం కలిగి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా ప్రతిపక్ష నేత గా ప్రజాక్షేత్రం లో ప్రజాభిమానాన్ని కూడగట్టుకున్న చంద్రబాబు నాయుడుపై ఆయన కుటుంబం పై కారుకూతలు కూస్తుంటే ఆనందంతో ఆస్వాదించిన వారు అధికారం పోయే సరికి అయ్యో తప్పులు జరిగాయి చీ తూ అంటూ తడబాటు లేకుండా కూటమి కి జైకొట్టి జగన్ పై కూతలు కూస్తున్నారు.ఇది నేటి రాజకీయ నాయకులు ఆత్మగౌరవము. మరి ఇలాంటి వ్యక్తులను పార్టీలలో చేర్చుకుని పదవులు కట్టబెట్టే పార్టీ అధ్యక్షుల పాదాలకి పాలాభిషేకం చేయాలా లేక ఉసరవెల్లి కంటే తొందరగా రంగులు మారుస్తూ కండువాలు మారుస్తున్నవారికి కనకాభిషేకం చేయాలో ఆయా పార్టీల కార్యకర్తలు పార్టీ కేడర్ ఆలోచన చేయాలి. ఇలాంటి రాజకీయ పరిస్థితి చూసి ఆహా ఇదేగా అసలైన ప్రజాస్వామ్యం వీరేనా మన ప్రజాస్వామ్య వాదులని పక్కున నవ్వుతున్నారు నాటి రాజకీయ కురువృద్ధులు.అంతిమంగా ప్రజలే అమాయకత్వం తో అల్లాడి పోవాల్సిందేనని అంటున్నారు అన్ని తెలిసిన వారు. అందుకే సిరివెన్నెల మాటలలోని మారదు ఈలోకం..మారదు ఈ కాలం అని మౌనంగా ఉండాలని అంటున్నారు మేధావి వర్గం వారు.అలానే ప్రతిపక్షము లో ఉండి ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రభుత్వం పై పెద్ద స్థాయిలో పోరడాల్సిన వైసీపీ నాయకుల మాటలు రోత పుట్టిస్తుంటే మేమేమి తక్కువ కాదంటూ అధికార పార్టీ నాయకులు కూడా అంతే స్థాయిలో దిగజారి మాట్లాడు తున్న తీరు చూస్తుంటే ప్రజా ప్రయోజనాలు అంటే ఇవేనా అనే ఆలోచన కలుగుతోంది. ఒక ముఖ్యమంత్రి గా చేసిన వైసీపీ అధినేత అధికార వ్యవస్థ పై మాట్లాడుతున్న తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైస్సార్ హయాంలో ఐపీఎస్, ఐఎఎస్ లు జైలు కూడు తిని వచ్చారు.వైసీపీ ప్రభుత్వం లో నేటి ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ని రాజమండ్రి జైలు లో పెట్టించారు. కనీస వసతులు కూడా లేని దిక్కుమాలిన పరిస్థితి నుంచి ప్రజాజీవనంలోకి వచ్చి అధికారం చేపట్టారు.నీవు నేర్పిన విద్యేగా నీరజాక్ష అన్నట్లు డిజి స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావు కి విరమణ రోజు యూనిఫామ్ వేసుకుని ఇంటికి పోయేలా చేశారు.ఇదంతా ఎవరు అధికారంలో ఉంటే వారు వ్యక్తిగత జీవితం పై ప్రభావితం చేసేలా ప్రవర్తిస్తుండటం పరిపాటిగా మార్చుకున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఏ అధికారిని కానీ ఏ వ్యవస్థ ను వ్యవక్తిగతంగా కించ పరచడం అనేది ఏమాత్రం సరైనది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితులు రాను రాను అధికమవ్వడం తప్ప నీతివంతమైన రాజకీయాలు చేయడం ఇక సాధ్యం కాదనేది ప్రజల భావన. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు కూడా ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదంతా చూస్తున్న మేధావి వర్గాలు అసహనం వ్యక్తం చేయడం తప్ప మరొకటి సాధ్య పడదనే ధోరణిలో కె వచ్చేసారు.చూడాలి ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో నేతల కూతలు ఎలా ఉండ బోతున్నాయో.

### 2025-26 రెండో త్రైమాసికంలో 11.28 శాతం

# జీఎస్డీపీ వృద్ధి నమోదు



ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఛిన్నాభిన్నమైన వ్యవస్థను సరి చేయడం చేత కాదని పారిపోవటం లేదు... రాష్ట్రాన్ని పరుగులు పెట్టించేలా చూస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తాం. కూటమిపై ఉన్న నమ్మకం, విశ్వాసంతోనే భారీస్థాయిలో ప్రజలు మద్దతు పలికారు. ప్రజలు సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశారు. ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని ముందుకు తీసుకెళ్లగలిగాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లాం, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లాం. డీఫంక్ట్ అయిన వివిధ కేంద్ర పథకాలను మళ్లీ పునరుద్ధరించాం. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను మళ్లీ రివైవ్ చేయగలిగాం. గత పాలకులు పీక్ లోడ్ సమయంలో బహిరంగ మార్కెట్ లో విద్యుత్ ను యూనిట్ కు రూ.15 చొప్పున కొనుగోలు చేసిన పరిస్థితి. పీపీఎల రద్దుతో విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. కక్ష పూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనానికి నష్టం కలిగించారు. ఈ వ్యవస్థలన్నీ గాడిలో పెట్టి ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ముందుకు వెళ్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వ్యవస్థలను నిలబెట్టి ముందుకు తీసుకెళ్తున్నాం. సమర్థవంతమైన సాగునీటి వ్యవస్థను కూడా చేపట్టాం. తద్వారా 950 టీఎంసీల నీరు రిజర్వాయర్లలో నిల్వ ఉంది. ఏపీ బ్రాండ్ పునరుద్ధరించాం. క్రమంగా పెట్టుబడులు వస్తున్నాయి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**వారసత్వంగా అప్పులే కాదు..చెత్త కూడా ఇచ్చారు**

"రూ. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్నాం. ఎస్ఐపీబీల ద్వారా రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఆమోదం తెలియ చేశాం. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు... ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చాం. గత పాలకులు విద్య శాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లారు. చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోంది. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకూ అవగాహన రావాల్సిన అవసరం ఉంది. జీవన ప్రమాణాలు పెరగాలంటే... జీఎస్డీపీ పెరగాలనే అంశం ప్రజలకు తెలియాల్సి ఉంది. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగింది. 2019-24 లో జరిగిన పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయి. రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయింది. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ. 7 లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయాం. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయాం. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలిగింది. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రానికి బ్రాండ్ తగ్గితే బ్యాంకులు ఎక్కువ వడ్డీలు చెల్లించాలని డిమాండ్ పెడతాయి. దీని ద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయింది. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ నా ఆలోచన."అని సీఎం వివరించారు.

**అభివృద్ధికి బాటలు వేస్తున్నాం**

"25 ఏళ్ల క్రితం రూపొందించిన పాలసీల కారణంగా తెలంగాణా రాష్ట్రం ఇప్పుడు ఆదాయం సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాలు ఎప్పుడూ అభివృద్ధి సాధించాలని ట్వీట్ చేశాను. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విద్యుత్ సహా వివిధ మౌలిక సదుపాయాలు కల్పించటం వల్ల పరిశ్రమల రంగంలో వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రొడెక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్ లాంటి 10 సూత్రాలను సమర్థంగా అమలు చేస్తున్నాం. వెంటిలేటర్ లో ఉన్న రాష్ట్రానికి తిరిగి ఊపిరి పోయగలిగాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ ఏడాది కొనుగోలు చేస్తున్నాం. ప్రజలు తినే ఆహారానికి అనుగుణంగా పంటలను పండించటం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుంది. దీనిపై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాలను కూడా మరింతగా ప్రోత్సహిస్తున్నాం. సమీకృత వ్యవసాయం ఇప్పుడు కీలకమైన అంశంగా మారింది. బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో అగ్రిటెక్ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో రైతు సేవా కేంద్రం వారీగా వ్యవసాయ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాం. ప్రకాశం సహా 9 రాయలసీమ జిల్లాల్లో ఉద్యాన క్లస్టర్ గా తయారు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**వైసీపీ తలా తోక లేని పార్టీ**

"తప్పులు చేస్తారు... తప్పులు చేసిన వారిని సమర్థిస్తారు. ఇలాంటి వారు సమర్థిస్తున్న వ్యక్తులు ప్రతిపక్షంలో ఉన్నారు. పరకా మణిలో డబ్బులు కొట్టేసిన వ్యవహారాన్ని చిన్న నేరం అని కామెంట్ చేయడాన్ని ఏమనాలి...? ఓ దేవాలయంలో ఈవో చోరీ చేస్తే తక్షణం సస్పెండ్ చేశాం, అరెస్ట్ చేయించాం. దేవాలయంలో దేవుడి దగ్గర సొమ్మును చోరీ చేస్తే దానిని సమర్థిస్తారా..? కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోనే చోరీ జరిగితే అది చిన్నదని ఎలా సమర్థిస్తారు..? గతంలో నాసిరకం ప్రసాదాన్ని భక్తులకు ఇస్తే దానినీ సమర్థించారు. కల్తీ నెయ్యి స్వామివారి ప్రసాదం తయారీకి సరఫరా చేసిన ఘటనను వెనకేసుకు వస్తారా..? ఇలాంటి వారితో రాజకీయం చేయడానికి నాకు సిగ్గు అనిపిస్తోంది. సింగయ్య అనే వ్యక్తిని కారు కింద తొక్కించేసి ఆయన భార్యతోనే మాపై ఆరోపణలు చేస్తూ మీడియా సమావేశం పెట్టించారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో ఓ పాస్టర్ మరణిస్తే.. ఆ ఘటనను కూడా హత్య కింద చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ప్రతీ అంశంలోనూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసిన వ్యక్తుల పై కఠినంగా వ్యవహరిస్తాం. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు అమలు చేశారు. విమాన ప్రయాణికుల భద్రత పెంచటంలో భాగంగా పైలట్లు, క్రూ సభ్యులకు విశ్రాంతి సమయం ఇచ్చేలా కేంద్రం నిబంధనలు పెట్టింది. ఇండిగో సంస్థ సరిగా వ్యవహరించ లేకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. జరిగిన పరిణామాలపై కేంద్రం చర్యలు తీసుకుంటోంది... పరిస్థితిని చక్కదిద్దుతోంది."అని సీఎం చెప్పారు.

### వందేమాతరం శక్తిని, ప్రేరణనిచ్చింది

ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట యొక్క భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు.

### ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్

విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాగేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది. ఇదిలా ఉండగా, సర్వీసుల పునరుద్ధరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తమ మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ప్రత్యేకంగా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు ఇండిగో తెలిపింది. డిసెంబర్ 4న జరిగిన బోర్డు సమావేశంలో దీని ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

### కోనసీమకు దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై

## స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్

పవన్ కల్యాణ్ ఎటువంటి దురుద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

కేవలం రైతులతో మాట్లాడే సందర్భంలో మాత్రమే అలా అన్నారని వివరించారు. ఈ చిన్న విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.పవన్ కల్యాణ్‌కు తెలంగాణ ప్రజలపై ఎంతో ప్రేమ, నమ్మకం ఉన్నాయని నాదెండ్ల గుర్తుచేశారు. గతంలో అనేక సందర్భాలలో ఆయన తెలంగాణ ప్రజలను, వారి పోరాట స్ఫూర్తిని ప్రశంసించారని తెలిపారు. కాబట్టి, ఈ వ్యాఖ్యలను అపార్థం చేసుకోవద్దని, దీనిపై వివాదం సృష్టించవద్దని మంత్రి నాదెండ్ల కోరారు.

# దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాతాపం పడుతుంటే..

తప్పు చేసిన ఎవర్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పరకామణి కేసులో పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ఎవరిని కాపాడడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడు సీఐ సతీష్ కుమార్ ఎలా చనిపోయారు అనే దానిపై విచారణ సాగుతుందన్నారు. దీనిపై త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. ఇవాళ నెలకోసారి సొంత మీడియా ముందుకు వచ్చి మాట్లాడ్సిన పరిస్థితికి వచ్చారన్నారు. జీవితాంతం సీఎంగా ఉంటా నా పటం ఇంట్లో పెట్టుకోండని ప్రజలకు చెప్పిన జగన్.. ఇవాళ ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదన్నారు. ఇలాంటి వ్యక్తి కూటమి ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను విమర్శించడం సిగ్గు చేటని మండిపడ్డారు.

**గంజాయి సరఫరా దారులను జగన్ వెనుకేసుకొని రావడం బాధకరం**

"కూటమి ప్రభుత్వంలో యువత భవిత కోసం ఈగల్ అనే టాస్క్ ఫోర్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. జగన్ హయంలో పదేళ్ల చిన్న పిల్లోడు నుంచి ముసలి వారు వరకు డ్రగ్స్, గంజాయికి బానిసలయ్యారు. విశాఖపట్నానికి చెందిన గంజాయి సరఫరా దారుడు పులగాం కొండారెడ్డిని ఇవాళ జగన్ వెనకేసుకొని వస్తున్నాడు. కొండా రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి సరఫరా చేస్తుంటాడు.చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ దృష్టిలో అమాయకులు. సొంత బాబాయిని చంపిన వ్యక్తులను జగన్ వెనుకేసుకొని వచ్చారు. గత వైసీపీ నాయకులు లిక్కర్, శాండ్, డ్రగ్స్, ల్యాండ్ మాఫీయాకు పాల్పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రౌడీ షీటర్లు, డ్రగ్స్ సరఫరా దారులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. లిక్కర్ స్కాంలో ముఖ్యపాత్ర జగన్మోహన్ రెడ్డిదని ఆరోపించారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి చాలా మంది అరెస్టయ్యారన్నారు. ఈ కేసులో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదన్నారు.

**బ్రాండ్ సీబీఎన్ నినాదంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయి**

"జగన్ ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు పారిపోయాయి. రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ పోయింది. బ్రాండ్ సీబీఎన్ నినాదంతో రాష్ట్రానికి ఇవాళ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. 2047 విజన్ లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. భారతదేశంతో పాటు ప్రపంచం మొత్తం ఇవాళ మన రాష్ట్రం వైపు చూస్తోంది. మొన్న విశాఖ సీఐఐ సదస్సే ఇందుకు మచ్చుతునక. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ పనితీరుతో పెట్టుబడుల పరంపర కొనసాగుతుంది. కర్నూల్ సిటీ డ్రోన్ సిటీగా అభివృద్ధి జరుగుతుంది. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుంది. కడప స్టీల్ ప్లాంట్ కలలను సాకారం చేస్తున్నాం.. అతి త్వరలోనే నిర్మిస్తాం. కొప్పర్తి సెజ్ రూ.1000-1500 కోట్లతో ఆధూనికరించాం. ఓర్వకల్లు సెజ్ లో రిలయన్స్ వారు పెట్టుబడులు పెట్టారు. వైసీపీ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం సరి చేస్తోంది. రాజకీయ ప్రమేయం లేకుండా విద్య వ్యవస్థలను సమూల మార్పులు తీసుకొస్తున్నాం. స్కూల్ యూనిఫాం నుంచి బ్యాగ్స్, భోజనం నాణ్యమైనవి ఇస్తున్నాం. జగన్ నిర్వాకంతో రాయలసీమలో చాలా మంది రైతులు నష్ట పోయారు. పోలవరం 70 శాతం పూర్తి చేశాం. అమరావతిలో ఇవాళ అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. అమరావతి బ్రాండ్ నిలబెట్టి ప్రపంచ స్థాయి నగరంగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది." సంక్షేమ ఫలాలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కూటమి అందిస్తోందని గుర్తు చేశారు.



# యువ మేధతో నవ ఆవిష్కరణలు

- ఆర్‌టీఐహెచ్ తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు
- ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: యువ మేధస్సు నవ ఆవిష్కరణలకు దోహదం చేస్తోందని.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్-విజయవాడ స్పోక్ ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్‌లో యువత వివిధ సమస్యలకు చూపిన సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మోడళ్ల కంటే 60 శాతం తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ప్రోస్తెటిక్ చేతిని విష్ణు అసిస్టివ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రదర్శించింది. అదేవిధంగా ఎస్ఆర్ఎం వర్సిటీ-టీమ్ స్కైవర్క్స్ బృందం స్వయం నియంత్రిత డ్రోన్ లాస్ట్-మైల్ డెలివరీ వ్యవస్థను ప్రదర్శించింది. మారిస్ స్టెల్లా కళాశాల విద్యార్థులు సామాజిక ప్రభావం కలిగించే పలు సాంకేతికతలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ యువ ఆవిష్కర్తలు, విద్యార్థి పరిశోధకులను ఆర్‌టీఐహెచ్‌తో పాటు కలెక్టరేట్‌లోని ఇగ్నైట్ విభాగం ప్రోత్సహిస్తోందని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేసేందుకు ఈ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలోప్రోగ్రామ్ అసోసియేట్స్ జి.సుజాత, సౌమ్యా మనోజ్, ఆర్‌టీఐహెచ్ సీఈవో జి.కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 - 2026 సీజన్ కు 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి లక్ష్యం కేటాయింపు



ఢిల్లీ / అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని సోమవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఢిల్లీలో కలిశారు. ఆంధ్ర పౌర సరఫరాల సంస్థ 25 రోజులలో 2.69 లక్షల మంది రైతుల నుండి 17.37 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసిందని కేంద్ర మంత్రికి తెలిపారు. రోజువారి సేకరణకు గాను 90 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను సంతోషం నింపే విధంగా రెవెన్యూ వ్యవసాయ శాఖ తో కలిపి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి దృష్టికి తెచ్చారు. తీసుకున్న ధాన్యానికి గాను 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ చేసేమని తెలిపారు. ఏడు కోట్ల 87 లక్షల గోనెసంచాలను సిద్ధం చేసి రైతులకు అందించామని తెలిపారు. గత 15 రోజుల్లో రాష్ట్రం ఇప్పటికే 96 వేల మెట్రిక్ టన్నుల 10% బ్రూక్ అండ్ రైస్ ను డెలివరీ చేసిందన్నారు. రాష్ట్రంలో రైస్ మిల్లులు వారి డెలివరీ సమయాలను చేరుకోవడానికి పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. సీఎంఆర్ ని సకాలంలో స్థిరంగా పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ మాత్రమేనని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ప్రహ్లాద జోషి జనవరి నుండి గోధుమలు రాగులను అదనంగా కేటాయించటానికి అంగీకరించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని నాదెండ్ల ప్రహ్లాద దృష్టికి తీసుకెళ్లారు. మధ్యాహ్న భోజనం పథకం కింద రైతులు మిల్లర్లు గొడవల నుండి వివరాలను పూర్తిగా వీక్షించటానికి వీలు కల్పించే క్యూఆర్ కోడ్ ఆధారిత బ్యాక్ ట్రాకింగ్ వ్యవస్థను అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని నాదెండ్ల తెలిపారు. పిడిఎస్ బియ్యానికి సైతం క్యూఆర్ కోడ్ అమర్చేలా జనవరి నుండి వ్యవస్థ అమల్లోకి తీసుకొస్తున్నామన్నారు. అరటి కొన్ని పంటల విషయాల్లో అనుకోని విధంగా దిగుబడి వచ్చిందని, పొగాకు మామిడి ప్రతి పంటల విషయంలో రైతులను ప్రభుత్వం ఆదుకుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పెట్టుబడిల కోసం అనేక సందర్భాల్లో మాట్లాడినప్పుడు వారికి ల్యాండ్ చూపించాల్సిన అవసరం ఉందని పెట్టుబడులు పెట్టే వారికి భూ కేటాయింపులు చేయాలని వస్తుందని అవసరాన్ని బట్టి అమరావతిలో భూసేకరణ చేస్తున్నామని ప్రహ్లాద జోషి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర తీర ప్రాంత జిల్లాల్లో ఆగస్టు 20 25 నుండి రాగి పంపిణి ప్రారంభించింది అని 16 వేల మెట్రిక్ టన్నుల రాగి పిడిఎఫ్ తో పాటు పంపిణీ చేస్తున్నమన్నారు.

# రాయచోటి వద్దు — కడప ముద్దు

ఒంటిమిట్ట–సిద్ధవటం మండలాల కోసం నిరసనలు ఉద్ధృతం

తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు గఫూర్ రెహామాన్




ప్రజాభూమి ఒంటిమిట్ట: రాయచోటి వద్దు–కడప ముద్దు రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మూడో రోజు కూడా నిరసనలు ఉద్ధృతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, టీడీపీ గ్రామ కమిటీ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, గ్రామ కార్యదర్శి బి. గోవిందు, ఎస్సీ సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్యతో పాటు జేఏసీ సభ్యులు, జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి పాల్గొని జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం మైనార్టీ నాయకుడు గఫూరు రెహామాన్‌కు నిమ్మరసం అందజేసి దీక్షను ముగింపజేశారు ఈ సందర్భంగా గఫూర్ రహిమాన్ మాట్లాడుతూ, "ఒంటిమిట్ట–సిద్ధవటం మండలాలను గతంలో ఉన్నట్లుగానే కడపలోనే కొనసాగించాలి. ప్రజల ఆత్మీయ అభిలాషలను ప్రభుత్వం గౌరవించాలి. లేనిపక్షంలో దీక్షలను విరమించే ప్రసక్తే లేదు. జేఏసీ తరఫున ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం" అని హెచ్చరించారు. బుధవారం నిర్వహించనున్న మహా యజ్ఞానికి ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు దీక్ష స్థలంలో పెద్ద సంఖ్యలో చేరుకున్న ప్రజలు "రాయచోటి వద్దు – కడప ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ నిర్ణయాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సిద్ధవటం, ఒంటిమిట్ట మండల ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని ఈ రెండు మండలాలను కడప డివిజన్‌లోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బొబ్బిలి రాయుడు, లాయర్ రాందాస్, చెరువు చైర్మన్ పాటూరి గంగిరెడ్డి, కట్ట యానాదయ తదితర్రులు పాల్గొన్నారు.

# రైతుల గోడు ప్రభుత్వానికి పట్టలేదు

ప్రధానమంత్రి పసల్ భీమా గడువు వచ్చే నెల 15 వరకు పెంచాలి



ప్రజాభూమి,పులివెందుల టౌన్

రైతుల గోడు ప్రభుత్వానికి పట్టలేదని,రబీ సీజన్ కు చేసిన పంటలకు ప్రధానమంత్రి పసల్ భీమా గడువు పెంచాలని కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి పసలు భీమా డిసెంబర్ 15వ తేదీ లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు. కానీ రైతులు ఆర్బీకే లకు వెళ్తే అక్కడ అధికారులు మాకు షోయింగ్ సర్టిఫికేట్ ఇచ్చేదానికి పై అధికారులు మాకు ఇంకా చెప్పడం లేదు అంటున్నారన్నారు. ఇంకా వారం రోజులు గడువు మాత్రమే ఉంది జిల్లాలో లక్షల్లో రైతులు అన్ని పంటలు వేశారు అన్నారు. వారం రోజుల్లో ఎలా సాధ్యమవుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపా రు. వ్యవసాయ శాఖ మంత్రి తో రైతులు పడుతు న్న కష్టాలను గుర్తించి జనవరి 15 వరకు గడువు పెంచే విధంగా చూడాలని ఆయన కోరారు.



# కళాకారులను సత్కరించిన డాక్టర్ కందుల

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులను విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అమ్మవారి ఖ్యాతితోపాటు తెలుగు వారి సాంస్కృతిక సాంప్రదాయాలను తెలియజేయడం జరుగుతుందన్నారు.ఆలయ ఈవో శోభారాణి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు భక్తుల నుంచి అలాగే స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు.మంచి కార్యక్రమాలకు ఎప్పుడు మంచి స్పందన ఉంటుందని తెలియజేశారు.సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు పాల్గొన్న వారందరికీ అమ్మ వారి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి,ఈ ఈ సిహెచ్ వి రమణ,ఏఈఓ లు నరేంద్ర, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యురేనియం ప్రాజెక్టు టైలింగ్ పాండ్ వల్ల కేకే కోట్టాల గ్రామస్తులకు సమస్యలు



ప్రజాభూమి, వేముల మండలంలోని మబ్బు చింతలపల్లి గ్రామస్తుల సమస్యలుకొన్ని సంవత్సరాలుగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న కేకే కొట్టాల గ్రామస్తుల సమస్యలపై పరిష్కారం చూపకుండా టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యురేనియం అధికారులు ప్రయత్నం చేస్తుండటంతో సోమవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి . నాయకత్వంలో టైలింగ్ పాండ్ వద్ద పేర్ల శేషా రెడ్డి మబ్బుచింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేకే కొట్టాల మబ్బుచింతలపల్లి. గ్రామస్తుల కలిసి టెయిలింగ్ పాండ్ వద్ద నిరసన చేయడం జరిగింది కేకే కొట్టాల ,మబ్బుచింతలపల్లి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించిన తరువాత టెయిలింగ్ పాండ్ ఎత్తు పనులు ప్రారంభించాలని నిరసన చేయడం జరిగింది.




# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలి

ప్రయివేటీకరణ ఆపకపోతే రాష్ట్ర వ్యాపితంగా అందోళనలు చేపడతాం




ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన హక్కులను నిర్దాక్షిణ్యంగా ఉల్లంఘిస్తూ, రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే చర్యలకు కూటమి ప్రభుత్వం తెరతీసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం . ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రజా వైద్య వనరులను కార్పొరేట్‌లకు అప్పగించడం అనేది ప్రజా ఆరోగ్యాన్ని రాబందులకు అప్పగించినట్లే అన్నారు.ఈ అన్యాయ నిర్ణయానికి వ్యతిరేకంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యం లో పులివెందుల మెడికల్ కాలేజీ ఎదుట నిరసన చేయడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యద ర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు బి. నారా యణ లు మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడి ఉన్నారు మెడికల్ విద్యను ప్రైవేటు వ్యాపారంగా మార్చే ప్రయత్నం సామాన్యుల భవిష్యత్తును పూర్తిగా దెబ్బతీస్తుంది అన్నారు. ఇది ప్రభుత్వ వైద్య విద్యా చదవాలనునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం చేయడమే అన్నారు.ఇది అభివృద్ధి పేరుతో వెనుకబడిన ప్రాంతాల పట్ల మరో భారీ అన్యాయం.కూటమి ప్రభుత్వం తక్షణ మే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్రస్థా యిలో ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని తెలియజేసారు . విద్య, వైద్యం ఇవి హక్కులు, వ్యాపారం కాదు. వీటిని ప్రైవేటీకరించే అధికారాన్ని రాజ్యాంగం ఎవ్వరికీ ఇవ్వలేదన్నారు.ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఒక ప్రత్యేక వర్గం అంబానీ. అదానీల ప్రయోజనాలకు వాడుకునే పాలనను ఇక సహించేది లేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తూ, ప్రజా హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా తుఫాను లాంటి పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు .ఈ కార్యక్ర మంలో కడప జిల్లా అధ్యక్షులు కేసీ సుబ్బరాయు డు జిల్లా నాయకులు సగిలి రాజేంద్ర , మల్లేల జగదీష్, జాల జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలన చీకటి పాలన

- రైతుల పరిస్థితి కడు దయనీయం
- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



ప్రజాభూమి ,వేముల

కూటమి పాలన చీకటి పాలన అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్. తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15 ఏళ్ల పాటు కూటమి అధికారంలో ఉండడం ఖాయమని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాష్ట్రం స్పీడ్ కు బ్రాండ్ అని మంత్రి లోకేష్ చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 18 నెలలకే ప్రజలకు తలకు బొప్పి కట్టిందన్నారు. 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉంటే ప్రజలకు గోచిపాత కూడా మిగలదని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం అప్పుల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని, అప్పుల్లో మాత్రమే స్పీడ్ కీ బ్రాండ్ గా మారిందన్నారు. రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని, ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. వ్యవసాయం దండగ అనే వాతావరణం ఏర్పడిందన్నారు. రైతులకు కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలు పెంపు, మద్యం ఏరులై పారుతుందని, ఇంటికి ఓ తాగుబోతును తయారు చేసే విధంగా తయారైందన్నారు. జూదం విచ్చలవిడిగా సాగుతోందని, పాఠశాలల్లో డ్రగ్స్, గంజాయి దష్ట సంస్కృతి ప్రవేశించిందన్నారు. సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా తయారైనట్లు తెలిపారు. శ్రీశైలం డ్యాం కు ప్రమాద గంటికలు మ్రోగుతున్నాయని, రైతులు రగిలి పోతున్నారన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు నిరాశతో ఉన్నారన్నారు. కూటమి పాలనలో మాటలు కోటలు దాటుతున్నాయని, తెడ్డు గడప దాటడం లేదన్నారు. ఇప్పటికైనా మాటలు తగ్గించి చేతల్లో పని తనాన్ని చూపించాలని తులసిరెడ్డి హితవు పలికారు.



# భవానీ దీక్షల విరమణలకు పటిష్ట ఏర్పాట్లు

- విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు జరిగే భవానీ దీక్షల విరమణలకు వచ్చే భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తెలిపారు.సోమవారం ఆర్‌డీవో కావూరి చైతన్య.. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో వీకే శీనా నాయక్‌తో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు, వైద్య శిబిరాలు, తాగునీరు, ప్రసాదాల పంపిణీ, స్నాన ఘాట్లు, క్యూలైన్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు తదితరాలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో చైతన్య మాట్లాడుతూ భక్తుల భద్రతతో పాటు సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టిపెట్టామని.. రెవెన్యూ, దేవాదాయ, విజయవాడ నగరపాలక సంస్థ, పోలీసు తదితర శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, దసరా ఉత్సవాల విజయం స్ఫూర్తితో భవానీ దీక్షల కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు కావూరి చైతన్య తెలిపారు.

# జగ్గయ్యపేటలో బాల చైతన్య స్ఫూర్తి 14 వ వార్షికోత్సవ ఆటల పోటీలు అట్టహాసంగా ప్రారంభం

క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి బాల చైతన్య స్ఫూర్తి 14వ వార్షికోత్సవ ఆటలు పోటీలు పట్టణంలోని బాలుర హైస్కూల్లో అట్టహా సంగా ప్రారంభమయ్యాయి. ఆటల పోటీలను శాసన సభ్యులు శ్రీరామ్ రాజ గోపాల్ లాంచనంగా ప్రారంభించారు.బ్రహ్మశ్రీ గంటెల వెంకటరమణ ఆశీస్సులతో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) 2009 సంవత్సరం నుండి జగ్గయ్యపేట పట్టణంలో నిరంతరంగా నిర్వహిస్తున్న బాల చైతన్య స్ఫూర్తి ఆటల పోటీలు, సోమవారం 14వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మరింత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని బాలుర హై స్కూల్ ప్రాంగణంలో ఈ క్రీడా మహోత్సవాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్యా) , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు , యువనేత నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త శ్రీరాం చిన్నబాబు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గేయం ఆలపించగా, అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. తర్వాత జాతీయ జెండా, బాలచైతన్య స్ఫూర్తి పతాకాలను ఎగురవేశారు. విద్యార్థుల మార్చ్ పాస్ట్‌ను పెద్దలు గౌరవ వందనం గా స్వీకరించారు. అనంతరం ప్రముఖుల ఉపన్యాసాల తరువాత అధికారిక టి ఈ టి లకు ప్రత్యేక టీషర్టు అందజేశారు.తరువాత వాలీబాల్ కోర్టును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , కబడ్డీ కోర్టును మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు , కోకో కోర్టును సీఐ వెంకటేశ్వర్లు , కోకో రెండవ కోర్టును డివై ఈవో శ్యామ్ సుందర్ , రెండో కబడ్డీ కోర్టును మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ... బాల చైత న్య స్ఫూర్తి ఆటల పోటీల ద్వారా మన పిల్లల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అన్నారు. గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్ర మాన్ని అంగరంగ వైభవంగా కొనసాగించడానికి ప్రజల ఆశీర్వాదాలు, గురువుల మార్గదర్శనం, నిర్వాహకుల కృషి నాకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలిచాయి అని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్య–క్రీడల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలోని పాఠశాలలను ఆధునీకరిస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 'మంచి విద్య – మంచి భవిష్యత్తు' లక్ష్యంతో విద్యార్థుల ప్రతిభను వెలికి తేవడానికి, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించడానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు అన్నారు.



ఈ ప్రభుత్వ మార్గదర్శకత్వంలో జగ్గయ్యపేట పిల్లలకు మరిన్ని అవకాశాలు, మెరుగైన వేదికలు అందించేందుకు కట్టుబడి ఉన్నానన్నారు. జగ్గయ్యపేట నుంచే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ కలను మనం కలిసి నెరవేర్చాలి" అని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో డివైఈవో శ్యామ్ సుందర్, సి ఐ పి. వెంకటేశ్వర్లు, ఎం ఈ ఓ ఎల్ చిట్టిబాబు, పీ డీ ,ఎం. శ్రీనివాసరావు, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, ఎలమంచిలి రాఘవ, గంటేల చక్రవర్తి, కానూరి కిషోర్, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, సూర్యదేవర రాంప్రసాద్, పి వి నాగేశ్వరరావు (బాయ్స్ హెచ్‌ఎం), కే. హేమ మాధవి (గర్ల్స్ హెచ్‌ఎం), గుత్తా సురేష్, కాకులపాటి కృష్ణమోహన్, యామర్తి బోస్ యాదవ్, కూకుట్ల రామలింగేశ్వరరావు, బొల్లేపల్లి భోజరాజు, మారేపల్లి శౌరి, మల్లెల కొండయ్య, బద్య నాయక్, గుడిసె నాగేశ్వరరావు, రాచర్ల సతీష్, పి ఎం ఎస్ ఆర్ బాబ్జి, కేలి నాగేశ్వరరావు, షేక్ మదార్, ముల్లపూడి అప్పారావు, ఎలమంచిలి రాజేంద్ర, వేద కుమార్, షేక్ అక్బర్, గద్దె నాని, నాయిని రజిని, ఆదిమల్ల రమేష్, నారసాని శివ, రామకృష్ణ, ఎనికే గోపి, షేక్ షబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 9, డిసెంబర్ 2025


## జాతీయ స్విమ్మింగ్‌లో "శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల" విద్యార్థి ఎంపిక




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

జాతీయ స్థాయి క్రీడల్లో శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల నుండి ఒక విద్యార్థి జాతీయ స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంస్థలో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ యన్.సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్.నాయుడు విద్యార్థిని అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ జి.చంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ వి.సుభాష్ విద్యార్థి సాధనలో చూపిన కృషి, నిబద్ధత, పట్టుదల, అలాగే శారీరక విద్య విభాగం అందించిన శిక్షణను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. అధ్యాపకులు విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలను అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి విజయం కళాశాలకు గుర్తింపునిచ్చే మరో అదుతే ఘట్టంగా నిలిచింది.

## సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా



ప్రజాభూమి ప్రతి నిధి–పాలకొల్లు

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు పోరుబాట పట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ వద్ద కూడా ఆ బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. జీవో 36 వెంటనే అమలు చేయాలని, 2019, 2024 వేతన సవరణ చేపట్టాలని, గ్రాటిటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని, డ్యూటులో పెట్టిన జీతాలను రద్దు చేయాలని, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 కు పెంచాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సంఘాలకు శేరుదనంపై ఇవ్వవలసిన ఆరు శాతం డివిడెంటు మరియు వడ్డీ చెల్లించా లని, సొసైటీ లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు, ఉద్యోగ సంఘ నేతలు ఎం మురళీకృష్ణ, కే కృష్ణ కిషోర్, ఏ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎలమంచిలి డిసిసిబి బ్రాంచ్ వద్ద కూడా సహకార సంఘాల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు ఉద్యోగ సంఘ నేతలు వి సుబ్రహ్మణ్యం, కదలి నరేష్, పడాల వెంకటరమణ, బి శ్రీనివాస్, ఎం సత్యనారాయణ, తదితరులు పాల్గొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టీబీ మందులు వాడేవారు

## శీతాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

–డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు.



ప్రజాభూమి ప్రతి నిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షులు నిక్షయ మిత్ర డాక్టర్ కోసూరి రామకృష్ణఆనందరాజు మరియు రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో 20 మంది టీబీ మందులు వాడు వారికి పోషకాహారం కిట్లు అందజేశారు. ఈ సందరరేగా డాక్టర్ ఆనంద్ రాజు మాట్లాడుతూ టీబీ మందులు వాడు వారు అదనపు పోషకాహారం తీసుకోని శీతాకాలంలో చలిగాలిలో ఎక్కువ తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నుండి త్వరగా కోలుకోవడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ లంకలకోడేరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి టీబీ యూనిట్ నందు పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వాటితో పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని. ఈ మందులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పోతబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాస్ రావు. చందక రాము. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. ఎస్ టి ఎస్ కే. సత్తిబాబు. సూపర్వైజర్ జి ఉదయ చందర్ . స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక. ఎల్ టి లు కే వరప్రసాద్. సిహెచ్ ప్రసాద్ లు. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రహదారుల విస్తరణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాం

### ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

అభివృద్ధి యజ్ఞంలో భాగంగానే అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణ పనులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేలక్ష్యంతో భవిష్యత్తులో మరిన్ని రహదారుల నిర్మాణానికి దశలవారీగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బడేటి చంటి పరుగులు పెట్టిస్తున్నారు. దీనిలో భాగంగానే నిత్యం రద్దీగా ఉండే స్థానిక తంగెళ్ళమూడి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్ళే రోడ్డుతో పాటూ, చింతలపూడి వైపు వెళ్ళే రోడ్డు విస్తరణా పనులు చివరిదశకు చేరుకున్నాయి. సోమవారం ఉదయం రోడ్డు విస్తరణా పనులను పరిశీలించిన ఆయన అనంతరం ఆ ప్రాంతంలోని దుకాణ యజమానులతో స్వయంగా మాట్లాడారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా వాహనాలు పార్కింగ్ చేసేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన ప్రాంతాల్లో రోడ్డు విస్తరణా పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఇదేక్రమంలో తంగెళ్ళమూడి రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్‌క్యాప్ నిధులు కోటి 10లక్షల రూపాయలు, కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ 24లక్షల రూపాయలు మొత్తం కలిసి కోటి 34లక్షల రూపాయలతో ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. ఎండ్ టూ ఎండ్ రోడ్డే లక్ష్యంగా అన్నిప్రాంతాల్లోనూ ఇదే విధానాన్ని అవలంభించనున్నామన్న ఆయన తద్వారా వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని వెల్లడించారు. ఇదేక్రమంలో ఇక్కడి దుకాణ యజమానులు పార్కింగ్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా లారీలను రోడ్డు పక్కన నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో లారీ యజమానులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం ,డిప్యూటీ మేయర్ వందనాల శ్రీనివాస్, కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు ,డివిజన్ ఇన్చార్జి నెరుసు గంగరాజు,లంకలపల్లి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇసుకపల్లి తాతారావు, వేముల రంగమ్మ ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్, మంచెం మైబాబు, బుగ్గల నాగేశ్వరరావు ఉన్నారు.

## ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక




ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్, ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమమును జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా "పేపర్‌లెస్" పద్ధతిలో స్వీకరించబడ్డాయి.

ప్రజలు తమ యొక్క విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్-డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వెబ్‌సైట్ ను ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్ ను సంప్రదించ వచ్చని తెలియజేశారు. ఈరోజు మొత్తం 48 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు మరియు మోసపూరిత లావాదేవీలకు సంబంధించిన ఎక్కవ పిర్యాదులు అందినవి, ఎస్పీ ఫిర్యాదుదారుల తో నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించవలసినదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ నాకు వచ్చిన వృద్ధులకు వద్దకు జిల్లా ఎస్పీ స్వయముగా వెళ్ళి వారి యొక్క సమస్యలను గురించి అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తగిన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక యోగంలో ప్రతి ఒక్కరూ ఫోన్ వినియోగించడం వలన సైబర్ నేరగాళ్లు ఎక్కువగా ఆన్లైన్ నేరాలకు పాల్పడు తున్నట్లు, ఎక్కువగా వృద్ధులను రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారి ఫోన్లకు ఫోన్లు చేస్తూ డిజిటల్ అరెస్ట్ గురించి బెదిరింపులకు గురి చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తస్కరిస్తున్నారని, అపరిచిత వ్యక్తుల ద్వారా పంపించబడుతున్నటువంటి సందేశాలను గాని ఏపీకే ఫైల్స్ గాని ఫోన్ కాల్ లకు స్పందించ వద్దని, ఎవరైనా స్పందించిన ఎడల వారి యొక్క బ్యాంక్ అకౌంటు సంబంధించినటువంటి వివరాలను సైబర్ నేరగాళ్ళు తస్కరిస్తారని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930కు సమాచారం అందించిన ఎడల వారి యొక్క సహాయ సహకారాలను అందిస్తారని తెలియ చేసినారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంఘం వారు భోజన ఏర్పాట్లు చేసినారు.

## పన్ను చెల్లించని క్రిప్టో కరెన్సీ సంస్థలపై చర్యలు

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఆదాయపు పన్ను చట్టం కింద నిబంధనలను పాటించని ఆఫ్ షోర్ క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజిలపై చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలియజేశారు. ఈమేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. మనీ లాండరింగ్ కార్యకలాపాలు, మరియు ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే సంస్థల నియంత్రణకు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ నేతృత్వంలో వర్చువల్ అసెట్స్ సర్వీస్ ప్రొవైడర్లను రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆదాయపన్ను చట్టం 1961 సెక్షన్ 133 ఏ కింద 3 క్రిప్టో ఎక్స్ఛేంజిలపై దాడులు చేయగా, నిబంధనలు పాటించని 39.8 కోట్ల విలువైన లావాదేవీలు, 125.79 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆదాయం బయటపడ్డాయని మంత్రి సమాధానం ఇచ్చారు. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 133 ఏ కింద గత మూడేళ్లలో అనేక క్రిప్టో ఎక్స్ఛేంజి సంస్థలపై సర్వే చేపట్టగా వర్చువల్ డిజిటల్ ఆస్తులకు చెందిన లెక్కల్లో చూపని 888.82 కోట్ల ఆదాయం బయటపడిందని వెల్లడించారు. క్రిప్టో సంస్థల నుంచి వసూలు చేసిన పన్నులకు సంబంధించి రాష్ట్రాల వారీగా వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ.. క్రిప్టో ఎక్స్ఛేంజిల నుంచి 2024- 25 ఏడాదికి వసూలు చేసిన ఆదాయపన్ను లెక్కల ప్రకారం 293.40 కోట్లతో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండగా, 133.94 కోట్లతో గుజరాత్ రెండో స్థానంలో ఉందని తెలిపారు. క్రిప్టో ఎక్స్ఛేంజిలు తక్కువగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ 12 లక్షల పన్ను వసూళ్లతో 10వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు.

## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- **అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా, నాణ్యతతో ఉండాలి**
- **జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె. అభిషేక్ గౌడ**
- **పిజీఆర్ఎస్‌లో 363 అర్జీలు అందాయి**



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం. ముక్కంటి, భాస్కర్, దేవకీదేవి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, సర్వే ఏడి అన్సారీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా ద ృష్టి సారించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వ హించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్య లకు క్షేత్రస్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెంనకు చెందిన ప్రత్తి నాగమణి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామానికి చెందిన ఉప్పులూరి విజయ తన కుమార్తెకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ నిలుపుదల చేసారని, తనకు న్యాయం చేయాలనీ కోరారు. ముదినేపల్లి మండలం వడలి గ్రామానికి చెందిన యార్లగడ్డ లక్ష్మి కనకదుర్గ తన అత్తింటివారు తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని తనకు న్యాయం చేయాలనీ కోరారు. కుక్కునూరు కు చెందిన షేక్ సైదాబీ తన భర్త మరణించిన కారణంగా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ని తనకు మంజూరు చేయాలనీ కోరారు. మండవల్లి మండలం ఇంగిలిపాక లంక గ్రామానికి చెందిన ఘంటసాల విషు తన స్థలం ను గ్రామంలోని కొందరు కబ్జా చేసి, ఇళ్ల నిర్మాణం చేసుకున్నారని, తన స్థలం ను తనకు ఇప్పించాల్సిందిగా కోరారు. ద్వారతిరుమల మండలం దొరసానిపాడు గ్రామానికి చెందిన రాయపాటి శ్రీనివాసరావు తన గ్రామంలోని రహదారి స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని, ఆక్రమణలను తొలగించాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 363 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం యలమంచిలి మండలం పోలవరం గ్రామానికి చెందిన పోత్తూరు నరసింహ రాజు నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. మీరు చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. అది తెలుసుకుని పాలకొల్లు కాస్మో క్లబ్ అధ్యక్షులు శ్రీ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు గారు సూచనల మేరకు క్లబ్బు సెక్రెటరీ వేగిరాజు వెంకట సోమరాజు రాజు గారు క్లబ్బు తరపున రూ.20000/-మరియు క్షత్రియ సంక్షేమ పరిషత్తు అధ్యక్షులు చేకూరు సూరిబాబు గారు కార్యదర్శి డాక్టర్ కేవస్పీఎన్ వర్మ గారు పరిషత్ తరపున రూ.10000/-రూపాయలు, జున్నూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లర్ పెనుమచ్చ రామచంద్ర రాజు రూ.10000/- ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తం 40 వేల రూపాయలు కాస్మో క్లబ్బు వద్ద పేషెంట్ కుమార్తె లక్ష్మి,అల్లుడు ముదు నూరి శ్రీనివాసరాజు కు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో వసుదా ఫౌండేషన్ కన్వీనర్ పెన్మచ్చ బుద్ధ రాజు క్షత్రియ పరిషత్ ఈసీ మెంబర్ పోత్తూరు వరప్రసాద్ రాజు క్లబ్బు ఈసీ మెంబర్ కలిదిండి గణపతి రాజు గారు,సభ్యులు అల్లూరు తిమ్మరాజు గారు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం చేసిన దాతలకు పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



# గోదావరి పుష్కరాల నాటికి కోటసత్తెమ్మ తల్లి ఆలయ ఆధునికీకరణ పనులు పూర్తి

- మంత్రి కందుల దుర్గేష్
- అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ
- కోటసత్తెమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని సారె సమర్పణ
- నిడదవోలు పట్టణంలోని నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహణ
- నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని ప్రార్థన



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు చేపట్టి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ తల్లి దేవాలయాన్ని తిరునాళ్ళ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకున్నారు. శంఖ చక్ర గద అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయంభూ విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యం కోసం కోటసత్తెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం నిడదవోలు పట్టణంలో వేంచేసి ఉన్న నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పళ్లు సమర్పించారు. ఈ సందర్భంగా మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య కోటసత్తెమ్మ ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ తో పాటు నిడదవోలు మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని స్థానికంగా కొలువైన శక్తి స్వరూపిణులు కోటసత్తెమ్మ తల్లి, నంగాలమ్మ తల్లిని మంత్రి దుర్గేష్ ప్రార్థించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-మలికిపురం

సోమవారం శాసన సభ్యుల క్యాంపు కార్యాలయం నందు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన 39 లక్షల రూపాయల మొత్తాన్ని 64 బాధిత కుటుంబాలకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 18 నెలల కాలంలో రూ 5 కోట్ల 11 లక్షల మొత్తాన్ని 611 మంది రోగులకు వైద్య సహాయం నిమిత్తం అందించాం అని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులను మీరు పొందిన సాయాన్ని ప్రజలకు తెలియచేయాలని తద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాకారం ప్రజల్లోకి పూర్తి స్థాయిలో వెళ్తుందని తద్వారా మరికొంత మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. కూటమి నాయకులు మరియు గ్రామశాఖలు, గ్రామ కమిటీలు లబ్ధిదారులకు ఎన్. డి. ఏ. కూటమి చేసిన వైద్యసహాయన్ని గ్రామ ప్రజలలోకి తీసుకెళ్ళాలి అని సూచించారు.
పార్టీలకు అతీతంగా చెక్కుల పంపిణీ చేస్తున్నాం. గ్రామశాఖ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం సాయం పొందిన బాధిత కుటుంబాలు మాట్లాడుతూ మాకు సకాలంలో ఈ సాయాన్ని అందించటానికి కృషి చేస్తున్న శాసన సభ్యులు దేవ వరప్రసాద్ కి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

## జిల్లా ఎస్.పి రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్.పి రాహుల్ మీనా ప్రతి అర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 36 ఫిర్యాదులు వచ్చాయి. ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి రాహుల్ మీనా ఐ పి ఎస్, అడిషనల్ ఎస్.పి ఏ వి ఆర్ పి బి ప్రసాద్ తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా పైలా సుభాష్ చంద్రబోస్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం గ్రామానికి చెందిన పైల సుభాష్ చంద్రబోస్ కి భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసి నియామక పత్రం రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ సూచనలు మేరకు,రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా అధ్యక్షులు రోంగల గోపి శ్రీనివాస్ నిర్ణయుం మేరకు ఈ యొక్క నియామక పత్రాన్నిసోమవారం అందచేసారు. ఈ నియామక పత్రం అందించడం పట్ల భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ఓబీసీ వివిధ అనుబంధ సంఘాలు నాయకులు భారతీయ జనతా పార్టీ, శ్రేణులు పైల సుభాష్ చంద్రబోష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పైలా బోస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల, ఎన్నికలలో 2029లో పార్టీ బలోపేతానికి ఓబీసీ నాయకులమైన మేము పార్టీని అభివృద్ధికి అహర్నిశము శ్రేయోబద్ధుడనై పార్టీకి కృషి చేస్తానని ఈ సందర్భంగా పైలా సుభాష్ చంద్రబోసు పేర్కొన్నారు, పైలా సుభాష్ చంద్రబోస్‌కి ఈ పదవి ఇవ్వడం పట్ల భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు, పూర్వాధ్యక్షులు చిలుకూరి. రామ్ కుమార్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి. వెంకట్రావు సీనియర్ నాయకులు సింగిలిదేవి. సత్తిరాజు ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పైల.అయ్యప్ప ఏలేశ్వరం రూరల్ మండలం అధ్యక్షులు ప్రత్తి పాడు మండల అధ్యక్షులు ఊటా. వీరబాబు శంఖవరం మండల యువమోర్చా సోము. సత్తిబాబు రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను ప్రతిపాడు నియోజ కవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కూరాకుల.రాజా చిట్రా పాపా రా వు, పతివాడ. వెంకటేశ్వరరావు, బండారు. సూరిబాబు, ఊటా.శ్రీను, బాలిపల్లి. చక్రి, ఏలేశ్వరం మండలం యువ నాయ కుడు గరి కి.నాగు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులకు ఆదాయం రావాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం

- డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి.
- రావులపాలెం మార్కెట్ యార్డులో ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - రైతు నిలదొక్కుకోవాలి, రైతులకు ఆదాయం రావాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మార్కెట్ యార్డులో రైతుల కోసం రావులపాలెం సొసైటీ అధ్యక్షులు కె.వి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయంలో నానాటికీ పెరిగిపోతున్న ఖర్చులను తగ్గించడానికి సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకోసమే ప్రభుత్వం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు. తక్కువ ఖర్చుతో పంటలను పండించడం, దిగుబడులు ఎలా పెంచాలి, విత్తనశుద్ధి, రుణ సౌకర్యం, మార్కెటింగ్ మొదలైన అంశాల్లో ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రభుత్వ అధికారులు వ్యవసాయం గురించి మనకి చెప్పాలా? మనకి తెలియని వ్యవసాయమా? అని కొందరు రైతులు అనుకోవచ్చన్నారు. ప్రభుత్వం చెబుతున్న పంచ సూత్రాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మారిన కాలం బట్టి ముందస్తు అంచనాలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు పండించడం ఎలా? ఏ పంటకు రేటు వస్తుంది అనేది తెలుసుకుని పండించడం, పంట మార్పిడి మొదలైన వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. పంటలకు



విలువ పెంచేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకుంటే సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పసుపు పండించడమే కాకుండా, గ్రైండ్ చేసి విక్రయించడం చేయవచ్చన్నారు. అరటి నుంచి 20 వరకూ ఉప ఉత్పత్తులను తయారుచేయచ్చన్నారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు స్థాపించవచ్చన్నారు. నానో యూరియా వాడటం ద్వారా, డ్రోన్ల ద్వారా పురుగు మందులు చల్లడం ద్వారా శ్రమ, ఖర్చు తగ్గుతాయని అన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కేతా శ్రీను, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని దత్తత గ్రామంగా స్వీకరించి అభివృద్ధి పథంలో నడిపిస్తాం

-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం పెద కంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో కాన్స్టెన్సీ విజనరీ యాక్షన్ ప్లాన్ కమిటీ అధికార బృందంతో ఎమ్మెల్యే వరుపుల ప్రభ రాజా సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రూపొందిస్తున్న వివిధ ప్రణాళికలు, పి జి పి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల ప్రభ రాజా మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని దత్తత పద్ధతిలో అభివృద్ధి చేయడం, సిఎస్ఆర్ నిధుల సేకరణ, గ్రామాలలో మౌలిక వసతుల నిర్మాణం, స్మశానాల అభివృద్ధి, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, వ్యవసాయాభివృద్ధి, నీటిపారుదల సమస్యల పరిష్కారం, హౌసింగ్ మరియు ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి ప్రజా సమస్యలపై అధికారులు సమగ్ర చర్యలు ప్లాన్ చేయాలని ఆదేశించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి దిశగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర నివేదికలు తయారు చేసి, ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో సి వి ఏ పి టీమ్ చైర్ పర్సన్ ఎమ్మెల్యే సత్య ప్రభ కన్వీనర్ ఎంపీడీఓ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## క్వాయర్ పాలసీ రూప కల్పన

- కలెక్టర్.ఆర్.మహేష్ కుమార్




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

జాతీయ క్వాయర్ పాలసీ, మరియు తమిళనాడు క్వా యర్ పాలసీ లపై క్షుణ?ంగా అధ్యయనం చేసి ఆంధ్ర ప్రదేశ్ కు అనువైన క్వాయర్ పాలసీ రూపకల్పన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం దానికి కలెక్టరేట్ నందు క్వాయర్ బోర్డు మరియు ఉద్యాన, పరిశ్రమల అధికారులు క్వాయర్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోకో పిట్ క్వాయర్ ఫైబర్ జియో టెక్స్టైల్స్ డోరు మ్యాట్లు తయారీ తదితర ఉత్ప త్తులపై సమగ్రమైన అధ్యయనం చేయనున్నట్లు ఆయన తెలిపారు క్వాయర్ పరిశ్రమల బ్యాగ్రౌండ్ చరిత్ర క్వాయర్ పరిశ్రమలలో కలిగే లాభార్జన, ఉద్దేశాలు గ్యాప్ లు విశ్లేషణ, నేషనల్ ఫైబర్ పాలసీ, మేజర్ పాలసీ ఇంటర్వెన్షన్స్, ఫైనాన్సింగ్ రిక్వైర్మెంట్ , ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు జీఎస్టీ రాయితీలు ఇత్యాది అంశాలపై ప్రధానంగా చర్చించా రు. కాయర్ పరిశ్రమల ఏర్పా టుకు గల సాధ్యసాధ్యా లను పరిగణనలో తీసుకొని వారం రోజుల్లో మరొక మా రు సమావేశానికి సమగ్ర ప్రతిపాదనలతో సిద్ధం కావా లని ఆయన సూచించారు. ఆధారిత పరిశ్రమల స్థాపన గ్రామీణ ఉపాధి, పర్యావ రణ సంరక్షణ, ఆర్థిక అభి వృద్ధికి దోహదపడు తుంద న్నారు ఆర్థిక ఉపాధి ప్రయోజనాలు కొబ్బరి ముడి సరుకు ద్వారా క్వాయర్ పిటి తయారీ పరిశ్రమలు స్థానిక ప్రజానీకానికి ఉపాధిని కల్పిస్తాయన్నారు, ముఖ్యంగా మహిళలకు, కోనసీమ జిల్లాల్లో క్లస్టర్ల ద్వారా స్వయం ఉపాధి పొందారన్నారు పర్యావరణ వ్యవసాయ ప్రయోజనాలు క్వాయర్ పిట్ మట్టి మార్పిడి నివారణకు, ఆర్గానిక్ ఎరువుగా (కోకోపీట్) ఉపయోగ పడుతుందనీ, కోకో పిట్ పర్యావరణ హితమైన ప్రత్యామ్నా యమన్నారు కొబ్బరి ఉత్పత్తులులో ఇంక్యుబే షన్ సెంటర్లతో సమన్వ యం చేస్తే ఎగుమతులు, మార్కెట్లు పెరగడంతోపా టు ఎం ఎస్ ఎం ఈ ఒక జిల్లా ఒక ఉత్పత్తి వంటి కీలక అంశాలలో క్వాయర్ పరిశ్రమలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి వి ర మణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ, పెదమల్లు నాగ బాబు పెద్దిరెడ్డి గంగాధర్ రాణి శ్రీనివాస్ వర్మ, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సూపరిపాలన అందించే విధంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి అర్జీదారులకు శత శాతం పరిష్కార మార్గాలు సంతృప్తికర స్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువగా సుపరిపాలన లక్ష్యంగా మండల డివిజన్ జిల్లా స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలు అధికారులతో కలసి నిర్వహించి కలిసి అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 265 అర్జీలు వచ్చాయి. వీటిని నిర్దేశ గడుపులోగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వివిధ స్థాయిలలో పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అర్జీలు సమర్పించి న వారికి సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చ రించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు హాజరైన అర్జీదారు లకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాపీజీఆర్ఎస్ అర్జీదారులతో సంబంధిత



అధికారులు నేరుగా మాట్లాడాలని చెప్పారు. సరైన విధంగా ఎండార్స్మెంట్లు ఇవ్వాలని, అర్జీదారులతో అధికారుల ప్రవర్తన విషయంలో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు అర్జీదారుల పట్ల సంయమనం ఓర్పుతో వ్యవహరించి సావధానంగా సమస్యలను వినాలన్నారు. ఫిర్యాదుల ఆడిటింగ్ నక్రమంగా పూర్తి చేయాలని, నమస్య పరిష్కార అధికారి (గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ) స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీ దారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్‌ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు ఇవ్వాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రసంగిస్తూ అర్జీదారులతో సంబంధిత అధికారి మర్యాదగా ప్రవర్తించాలని, ఎండా ర్స్మెంట్ తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. వ్యవహారశైలి, పరిష్కార విధానం సరిగ్గా లేవన్న అభిప్రాయం అర్జీదారుల నుంచి ఎట్టిపరిస్థితుల్లోనూ రాకూడదని స్పష్టం చేశారు. రీఓపెన్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా ద ృష్టిసారించి, త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. వివిధ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో సంతృప్త స్థాయిని పెంచాలన్నారు.

విజన్ ఆంధ్రప్రదేశ్కు సంబంధించి నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్ క్రియా శీలతకు సమిష్టిగా కృషిచేయాల న్నారు. స్వర్ణాంధ్ర విజన్తో పాటు కీలక ప్రగతి సూచి కలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. అర్జీల న్నింటిని క్షుణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె మాధవి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, సమగ్ర శిక్ష ఏ పి సి జి మమ్మీ, డి ఎల్ డి వో రాజేశ్వరరావు, జిల్లా అధి కారులు, వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాష్ రెడ్డి ఇలా మాట్లడటానికి సిగ్గుండాలి : ఎమ్మెల్యే పరిటాల సునీత ఫైర్

- 9మంది ఎంపీటీసీలు ఉన్నారు.. ఎంపీపీ ఎన్నికకు రాలేవు
- సొంత గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మించలేవు.. ఎందుకీ చేతకాని మాటలు
- మేము నీలా మాటలు చెప్పలేదు.. పని చేసి చూపిస్తున్నామన్న సునీత
- క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలతో సమావేశం



ప్రజా భూమి, ధర్మవరం



9మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపిపి ఎన్నికకు రాలేవు.. సొంత గ్రామంలో సబ్ స్టేషన్ పూర్తి చేయలేవు.. కానీ మాటలు మాత్రం కోటలు దాటుతాయంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల్ని కలిశారు. తమ వ్యక్తిగత, గ్రామాల్లోని సమస్యలను చెప్పుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కర్నీ పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ కూడా కలిశారు. చదువు, ఇల్లు, విద్యుత్, స్థల వివాదాలు, దేవాలయాలు, చర్చిల నిర్మాణాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిలో చాలా వాటికి అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. కక్కలపల్లి కాలనీలో యానిమేటర్ దాదాపుగా 29 లక్షలు కాజేశారని కొందరు ఫిర్యాదు చేశారు. సదరు యానిమేటర్ వైసీపీ ప్రభుత్వం నుంచి కొనసాగుతూ ఉన్నారని.. ఇలా డబ్బు కాజేశారని అడిగితే దురుసుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రీన్యూ కంపెనీ సిబ్బందితో సమావేశం నిర్వహించి.. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాలని కోరారు. ఇటీవల ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. సొంత మండలంలో రెండు సబ్ స్టేషన్లు పూర్తి చేసే అవకాశం ఉన్నా.. పని చేయకుండా పక్క మండలాల్లో నేనే సబ్ స్టేషన్లు నిర్మించానని చెప్పుకుంటున్నారని విమర్శలు చేశారు. సొంత గ్రామంలో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా..ఇప్పుడు మేము సబ్ స్టేషన్ పూర్తి చేస్తే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. వాస్తవంగా ఈవిషయంలో తోపుదుర్తి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. మరోవైపు రామగిరి ఎంపీపీ ఎన్నిక విషయంలో ప్రకాష్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు మీద ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. 9మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ ఎన్నిక కోసం ఎంపీడీఓ కార్యాలయానికి కూడా రాలేని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు ఎన్నిక వాయిదా పడిందన్నారు. పైగా తామేదో దౌర్జన్యం చేస్తున్నట్టు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎంపీపీ లేకపోవడం వలన మండలంలో చేపట్టాల్సిన పనులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తాము దౌర్జన్యం చేయాలనుకుంటే.. ప్రకాష్ రెడ్డికి ఆపే శక్తి లేదన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఏదైనా జరగాలని మేము భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా చేతకాని మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు...

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కొండూరు యువత ఆర్థిక సహకారం



ప్రజా భూమి, లేపాక్షి: మండల పరిధిలోని కొండూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి కొండూరు యువ నాయకులు అనిల్ కుమార్, జయ రాములు, శ్రీనివాసులు 15 వేల రూపాయలు అయ్యప్ప మాల ధారలకు అందజేశారు. కొండూరులో నూతనంగా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణపు పనులు శరవేగంగా సాగుతున్నాయి. పలువురు దాతలు స్వచ్ఛందంగా ఆలయ నిర్మాణానికి నిధులను సమకూరుస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం కొండూరు గ్రామ యువకులు అనిల్ కుమార్, జయరాములు, శ్రీరాములు అయ్యప్ప మాల ధారలకు 15వేల రూపాయలను అందజేశారు. ఆలయ నిర్మాణంలో మరింత సహకారం అందజేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాల ధారలు పాల్గొన్నారు.

## బాలకృష్ణ దంపతులు ఆరోగ్యంగా ఉండాలంటూ ప్రత్యేక పూజలు --అయ్యప్ప స్వాములకు అన్నదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్ స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వసుంధర దేవి పెళ్లిరోజు సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, అమర్నాథ్ ఆధ్వర్యంలో స్థానిక బెంగళూరు రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలోని మూల విరాట్ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేక అలంకరించారు. ఇందులో భాగంగా అన్నదాన భవన్ లో అయ్యప్ప స్వామి భక్తాదులందరికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, హిందూపురం ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, వసుంధర దేవి దంపతులు భగవంతుని కరుణా కృపా కటాక్ష వీక్షణాలతో ప్రజల ఆశీస్సులతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో హిందూపురం ప్రజానీకానికి మరిన్ని సేవలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీ, వెంకటేష్, రాము, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, యువత నాయకులు సురేష్ నాయక్,యుగంధర్, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

## నూతన రహదారుల నిర్మాణానికి భూమిపూజ

### -గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పట్టణంలోని ముక్కడిపేట, నింకంపల్లి లలో సోమవారం నూతన రహదారుల నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని 22వ వార్డు నింకంపల్లిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12 లక్షలతో, ముక్కడి పేటలో రూ.6.80 లక్షలతో నూతన రహదారులను నిర్మించడం జరుగుతుందన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలను పాటించి, సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నసీరా భాను, ముస్తాక్ మహమ్మద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ జె.వి. అనిల్ కుమార్, మైనార్టీ కమిషన్ సభ్యులు ఆర్ఎంఎస్ షఫీవుల్లా, టిడిపి నాయకులు అమరనాథ్, నెట్టప్ప, అంజాద్, షఫీ, దుర్గా నవీన్, అన్వర్, అజ్మతుల్లా, ఫాజిల్, జబీవుల్లా, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. జనార్ధన్, కాంట్రాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పుస్తకాలు అందజేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు సంబంధించిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను సోమవారం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డికి అందజేశారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టిన విషయం విదితమే. ప్రస్తుతం సంతకాలు పూర్తి కావడంతో వార్డు ఇన్చార్జిలు సాంబశివ, పృథ్వీరాజ్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొల్లకుంట శివశంకర్ రెడ్డి, పట్టణ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలూరి ఆంజనేయులు, అల్లాబకాష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం దైవ సేవతో సమానం : జి ఎం శేఖర్.




ప్రజాభూమి, ధర్మవరం

నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం దైవ సేవతో సమానమని బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ తెలిపారు. ధర్మవరం పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో మాల ధరించిన స్వాములకు బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వారు చూసి స్వయంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డోలా రాజారెడ్డి వివిధ సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతూ ప్రజల వద్ద మంచి గుర్తింపును పొందడం, వారు బిజెపి పార్టీలో ఉండడం మాకు కొండంత అండగా ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి సేవాభావాన్ని అలవర్చుకోవాలని, మానవతా విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, ఓబులేసు, గిర్రాజు నగేష్, మోర్చా జిల్లా అధ్యక్షులు గోట్లురు అనిల్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగరత్నమ్మ, బత్తలపల్లి మండలాధ్యక్షులు ఆకులేటి భాస్కర్, ఓంప్రకాష్, చెన్నా ఆదినారాయణ, నబిరసూల్,భూషణ, జింక ప్రవీణ్, మహేష్ ప్రజాపతి, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు - అటల్ బిహారీ వాజ్‌పేయి : బిజెపి నాయకులు

### అటల్ జీ జీవితం: సేవ, సమర్పణ, దేశభక్తి ప్రతిరూపం

### అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి: ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం

ప్రజా భూమి,ధర్మవరం



భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేయబోయే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంపై ఎన్డీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈ నెల 11వ తేదీన ధర్మవరం కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించేందుకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక అనుమతితో రాష్ట్రంలోని 25 జిల్లాల్లో వాజ్‌పేయి విగ్రహాల ఆవిష్కరణను నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ధర్మవరం కాలేజీ సర్కిల్ ( ధర్మవరం సిల్క్ సిటీ గార్డెన్) వద్ద విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ఒక పార్టీకి మాత్రమే చెందిన నాయకుడు కాదని, ఆయన భారతదేశం మొత్తం గౌరవించే మహోన్నత నాయకుడని నేతలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా ప్రతిపక్ష నాయకుడైన వాజ్‌పేయి నే ఐక్యరాజ్యసమితి సమావేశానికి భారత ప్రతినిధిగా పంపాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం, ఆయన వ్యక్తిత్వ మహత్వానికి నిదర్శనమని తెలిపారు. సిద్ధాంతపరమైన తేడాలున్నా, దేశ ప్రయోజనాల కోసం వాజ్‌పేయి గారు చూపిన దూరదృష్టి, దేశభక్తి యావత్ భారతీయులకు స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో ఐక్యరాజ్యసమితి వేదికపై హిందీ భాషలో ప్రసంగించిన మొదటి నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి గారేనని, భారతీయుల ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన చారిత్రాత్మక ఘట్టమిదేనని వారు వివరించారు. 1980 ఏప్రిల్‌లో లాల్‌కృష్ణ ఆడ్వాణి చేతుల మీదుగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీకి అటల్ బిహారీ వాజ్‌పేయి మొదటి వ్యవస్థాపకులలో ఒకరని గుర్తుచేశారు.. 1996లో కేవలం ఒకే ఓటు తేడాతో ప్రభుత్వం పడిపోవడం జరిగినప్పుడు, అధికార దుర్వినియోగం చేయకుండా, “నేను నీతిమాలిన రాజకీయాలు చేయను, నేను నైతికత కోసం ఉన్న నాయకుడిని” అంటూ రాజీనామా సమర్పించిన వాజ్‌పేయి ఉన్నతమైన రాజకీయ విలువలు భారత రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. 1999 నుండి 2004 వరకు దేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన కాలంలో, స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్, జాతీయ రహదారి నెట్‌వర్క్ విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి అపూర్వ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని వారు తెలిపారు. అదేవిధంగా ప్రపంచ దేశాలకు గర్వకారణంగా నిలిచే విధంగా అణు పరీక్షలు నిర్వహించి భారత సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత వాజ్‌పేయి గారేనని స్పష్టం చేశారు. అటువంటి మహానేత విగ్రహ ప్రతిష్ఠాపన ధర్మవరం పట్టణంలో జరగడం ప్రతి ధర్మవరవాసికి గర్వకారణమని, ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చురుగ్గా జరుగుతోందని నాయకులు తెలియజేశారు. ఈ ప్రతిష్ఠాపన వేడుకకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బీజేపీ విభాగాల ప్రతినిధులు కూడా 10వ తేదీ సాయంత్రం ధర్మవరం చేరుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం బీజేపీకి సంబంధించినదైనా, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమం కావున ఎన్డీఏ కూటమిలోని అన్ని నాయకులను కూడా సాదరంగా ఆహ్వానిస్తున్నామని నేతలు తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో ధర్మవరం అభివృద్ధి కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని, వాటిలో భాగంగా పదవ తరగతి చదువుతున్న 2087 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అదనంగా, ఇళ్ల స్థలాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా కార్యక్రమంలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ధర్మవరం ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

# ధర్మవరం 38వ వార్డు టిప్పు సుల్తాన్ మిత్రబృందం బీజేపీలో చేరిక

### బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం - 38వ వార్డు తాజా చేరికలతో స్పష్టం






ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం 38వ వార్డుకు చెందిన టిప్పు సుల్తాన్, వారి స్నేహితులు, సన్నిహితులు, మిత్రబృందం భారతీయ జనతా పార్టీ ధర్మవరం నేత జమీర్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్న సభలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హరీష్ బాబు మాట్లాడుతూ హరీష్ బాబు.. టిప్పు సుల్తాన్ మరియు వారి స్నేహితులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి దిశ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి నాయకత్వం, రాష్ట్రంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సేవా ధోరణితో ప్రేరణ పొంది పార్టీలోకి చేరడం ఆనందదాయకం. వీరి చేరికతో 38వ వార్డు బీజేపీ బలోపేతం అవుతుంది. ధర్మవరం అభివృద్ధి పథంలో మీ అందరి భాగస్వామ్యం ఎంతో కీలకం అని తెలిపారు. అలాగే, టిప్పు సుల్తాన్, వారి మిత్రబృందం పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్న నమ్మకం ఉంది. మన ప్రియతమ నాయకులు, ధర్మవరం సభ్యులు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి తరపున వీరందరికీ హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, మైనార్టీ నాయకులు జమీర్, నబీరసూల్, చిన్న లింగమయ్య, వడ్డే శినా, బోయ నరసింహులు, పోతుకుంట రాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్ఎస్ లో కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ యత్నానికి వ్యతిరేకంగా గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ లో సోమవారం గుత్తి మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిందె వరలక్ష్మి మాట్లాడుతూ పేద విద్యార్థులు వైద్య వృత్తి విద్యను అభ్యసించేందుకు వీలుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించారన్నారు. అందులో ఏడు కళాశాలలు భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని తరగతుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సమయంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ ఏడు కళాశాలలతో పాటు మిగిలిన 10 కళాశాల భవన నిర్మాణాలను పూర్తి చేసి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవలసి ఉండగా ఆ దిశగా ఏమాత్రం ప్రయత్నించడం లేదన్నారు. పైగా పిపిపి విధానం ద్వారా మెడికల్ కళాశాలలను కార్పొరేట్ కు ధారా దత్తం చేసేందుకు యత్నిస్తుండడం దుర్మార్గమైన చర్య అన్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ యత్నానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందన్నారు. ఇందులో భాగంగా సోమవారం గుత్తిఆర్ఎస్ లోని 3వ వార్డులో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వారి నుండి సంతకాలను సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు జిఎం బాష, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, కె. ఎం. రంగనాయకులు, కార్పెంటర్ కరీం, జబీర్, షబ్బీర్, యాసీన్, షేక్షావలి, సాదిక్, నజీర్, కిట్ట, చాకలి శివ, ఎల్ఐసి సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో..గోల్డ్ మెడల్ సాధించిన 'పాఠశాల' విద్యార్థిని హన్విత రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

గుంతకల్లు పట్టణంలోని పాఠశాల విద్యార్థి హన్విత రెడ్డి కర్నూలు పట్టణంలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే రైల్వే హైస్కూల్ కు చెందిన నవనీత్ కరాటే కథక్ పోటీల్లో ప్రథమ బహుమతి, కుమతి లో ద్వితీయ బహుమతి సాధించాడు. అలాగే కటస్ లో బ్రాంచ్ మెడల్ సాధించింది. గుంతకల్లు పట్టణం నుంచి 14 మంది చిన్నారులతో వెళ్లారు. ఈ సందర్భంగా కరాటే కు సంబంధించిన కుమతిలో గోల్డ్ మెడల్ సాధించిన హన్విత రెడ్డి ని అకాడమి మాస్టర్ దినేష్, అలాగే స్పోర్ట్స్ మాస్టర్ సాయి యాదవ్, అభినందించారు, ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన హన్విత రెడ్డి మాట్లాడుతూ నేషనల్ లెవెల్ లో కూడా ఆడి కచ్చితంగా గోల్డ్ మెడల్ సాధిస్తానన్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే తాను ఈ రోజు ఇంత స్థాయికి ఎదిగానని, అలాగే తనకు ఇంతటి విద్య నేర్పించిన గురువులకు మంచి పేరు తెస్తానని తెలియజేశారు. పాఠశాల స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులు సాటి విద్యార్థులు, ఇంతటి విజయాన్ని సాధించిన తమ స్కూలు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు జాతీయస్థాయిలో కూడా ఆడి మంచి ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు.

# జేఏసీ ఆధ్వర్యంలో తీవ్ర ఉధృతంగా మారిన రిలే నిరాహార దీక్ష

## ప్రాణ త్యాగానికైనా సిద్ధం. అంటూ ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధం : పట్టు వదలని జేఏసీ బృందం

### ముచ్చటగా మూడో రోజుకి చేరిన రిలే నిరాహార దీక్ష



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలం రాయచోటి వద్దు కడపముద్దు అంటూ ముచ్చటగా మూడవ రోజుకు సాగిన రిలే నిరాహార దీక్ష రిలే నిరాహార దీక్షఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను రాయచోటిలో చేర్చొద్దు ఉంచితే కడప లోనే ఉంచండి లేదంటే రాజంపేట జిల్లా కేంద్రంగా చేయండి అంటూ మూడవరోజు తీవ్ర ఉధృతంగా మారిన రిలే నిరాహార దీక్ష. భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ఒంటిమిట్ట ప్రసిద్ధికి పేరు రాష్ట్రాల ఇతర రాష్ట్రాల నుంచి కూడా మార్చిలో జరిగే రామయ్య బ్రహ్మోత్సవాలకు హాజరవుతారు అంతేకాకుండా సీఎం చంద్రబాబు నాయుడు కూడా కోదండ రామయ్యకు పట్టు వస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలు రామయ్యకు సమర్పిస్తారు చరిత్ర కలిగిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట మండలాన్ని కడపలోనే ఉంచుతారా రాయచోటికి చేర్చుతారా అన్న మండల ప్రజల గుండెల్లో గుబులు రేపుతుంది రాయచోటి ఒంటిమిట్ట నుంచి 90 కిలోమీటర్ల దూరం అయితే ఒంటిమిట్ట నుండి కడప కు వెళ్లాలంటే 25 కిలోమీటర్ల దూరం మాత్రమే వికలాంగులకు మరియు వృద్ధులకు అనుగుణంగా అడపం మాత్రమే ఉంటుంది రాయచోటికి వెళ్లాలంటే బస్సు సదుపాయాలు కూడా సక్రమంగా లేని పరిస్థితి దయవుంచి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు గారికి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రజలు విన్నవించుకుంటున్నారు. రాయలేలిన రత్నాల సిద్ధవటం కోట పెన్నా నది ఒడ్డున ఉన్న కోటను వేలాదిమంది యాత్రికులు దర్శించుకుంటారు ఇంత ప్రసిద్ధి కాంచిన ఒంటిమిట్టను మరియు సిద్ధవటం మండలాలను కడపలో కొనసాగించకుండా రాయచోటికి మార్చడంపై రెండు మండలాల ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఒంటిమిట్ట సిద్ధవటం ఒంటిమిట్ట సిద్ధవటంమండలాలను కడప లోనే లోనేఉంచాలని రాజంపేట జిల్లా చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి. క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య. మంటపంపల్లి ఎంపిటిసి సుంకేసుల భాష. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లాయర్ రాందాస్. ఒంటిమిట్ట చెరువు చైర్మన్ గంగిరెడ్డి. వైస్ చైర్మన్ కట్ట యానదయ్య.మాజీ కల్గీత డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య. బొబ్బిలి రాయుడు. గజ్జల శ్రీనివాసులు రెడ్డి.సా లా బాద్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బుజ్జి. ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు.మండల యూనిట్ ఇంచార్జ్ కదిరి చంద్రపాల్. మాజీ ఎంపిటిసి. ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహ. రవిశంకర్. గోవింద్. పెద్ద సుబ్బయ్య. మల్లేష్ యాదవ్. ఈశ్వరయ్య. మల్లయ్య. అక్కి బుజ్జి బాబు. చింతకుంట విశ్వనాథరెడ్డి. పెన్న పేరు బూత్ కన్వీనర్ రాజనాల రమేష్. మైనార్టీ నాయకుడు గఫూర్ రెహమాన్. రోశయ్య. వెంకటయ్య. మస్తాన్. నడింపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిఏసిఎస్ డైరెక్టర్ మౌలాలి. కత్తి చంద్ర. కత్తి ఐవరయ్య. మల్లయ్య. బిల్లా చిన్న పెంచలయ్య. లు పాల్గొన్నారు.రిలే నిరాహార దీక్షను ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి వారికి నిమ్మరసంతో దీక్షను విరమించారు.




# పాపానికి బహుమానం మరణమే..! దైవమార్గంలో నడవడి



ప్రజాభూమి పోరుమామిళ్ళ :

దైవమార్గాన్ని విడనాడిసైతానుసోద నలకు గురై పాపము చేస్తే అందుకు బహుమానం మరణమేనని కడప్ బిషప్ హౌస్ ఛాన్సలర్ లక్కినేని ఆరోగ్యరాజ్, పోరుమామిళ్ల డీన్ జాలా విజయ భాస్కర్,అమగంపల్లి విచారణ గురువులు సగిలి థామస్ పేర్కొన్నారు.కడపజిల్లాకాశినాయన మండలం అమగంపల్లి గ్రామంలో 7,8తేదీల్లో రెండు రోజుల పాటు అమలోద్భవిమాత గుడితిరుణాల అత్యంత వైభవంగాజరిగింది.ఈసం దర్భంగా దాదాపు 70 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయ పండుగ జరిగింది. ఈసందర్భంగా దాదాపు 15 మందిగురువులు,10 సిస్టర్స్ ప్రత్యేక పూజలు చేశారు. అమగం పల్లి పురవీధుల్లో అమలోద్భవి మాతస్వరూపంకందులరవికుమార్ ఆధ్వర్యంలో భజనతో ఊరేగింపు చేశారు.పాదర్ అరుణ్ కుమార్ చే స్వస్థతా ప్రార్థన కూటములు నిర్వ హించారు. ఈసంద ర్భంగాదాదాపు 2000వేలమందిభక్తులుపాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ సమాజంలో దైవమార్గంలో ప్రజలు పయనించకుండా ద్వేషం, పగ,ప్రతీకారాలతో జీవితం సాగి స్తున్నారన్నారు.ఇదే గొప్పదని బావి స్తున్నారని కేవలం ఇవన్ని సైతాను సోదనలే అన్నారు.ప్రతి ఒక్కరు క్షమగుణం,ప్రేమ ,కరుణ కలిగి జీవించాలని కోరారు. క్షమా గుణం లేనప్పుడు నీవెన్ని పూజలు చేసిన వ్యర్థన్నారు. విశ్వసనీయత కలిగి జీవించాలని కోరారు.అమలోద్భవి మాత దేవాలయం పండుగకొనియా దేముందు పాప జీవితానికి ఫుల్ స్టాప్ పెట్టాలని కోరారు.ప్రతి బిడ్డ దేవుని బిడ్డగా జీవించాలని,రాబో యే క్రీస్తు రాకడ కు సిద్ధం కావాల న్నారు. అన్నదానం అమలోద్భవి మాత తిరుణాలకు వచ్చిన భక్తుల కు వైస్సార్సీ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,వారి కుటుంబ సభ్యు లు, మల్లెపల్లెకు చెందిన జయచంద్ర కుటుంభం అన్నదానం నిర్వహించారు. అనంతరంఅమగంపల్లి,ఇటుగుళ్లపాడు,గ్రామాలకు చెందిన భజన బృందం తో భజన గురువులు రవికుమార్, శేఖర్,గురయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు.

# టిటిడి కళ్యాణ మండపాలను త్వరితగతిన పూర్తి చేస్తాం

- పరకామణి కేసు పరాకాష్టకు చేరుకుంది - జగన్మోహన్ రెడ్డి చిన్న దొంగతనం అనడం భాధాకరం
- శ్రీవారి భక్తులకు జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల


పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కళ్యాణ మండపాలను పరిశీలించేందుకు బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సోమవా రం పులివెందులకు చేరుకున్నారు. పులివెందులకు చేరుకున్న ఆయనను టీటీడీ కళ్యాణ మండపం వద్ద కూటమి నాయకులు రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి , పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, లు ఘన స్వాగతం పలికారు. అనంతరం కూటమినాయకులతో కలసి కళ్యాణ మండపాన్ని పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూటీటీడీ కళ్యాణ మండపా లను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 274 కళ్యాణ మండపాలు ఉన్నాయి అన్నారు. అందులో కొన్ని శిలావస్థకు చేరుకున్నా యి అన్నారు.పులివెందుల నియోజకవర్గం లో ఆరు టిటిడి కళ్యాణ మండపాలు ఉన్నాయన్నా రు.ఇప్పటికే టీటీడీ కళ్యాణ మండపాలు 80% పూర్తి అయ్యినాయి ఆయన అన్నారు. మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకొస్తామన్నారు .దీనివల్ల సామాన్య, మధ్యతరగతి వారు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకా ర్యాలు జరుపుకునే అవకాశం కల్పించడానికి , హిందూ ధర్మ ప్రచారానికి ఈ మండపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించి భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. పరకామణి కేసు పరాకాష్టకు చేరుకుందన్నారు. దొంగతనం చేసిన వారిని జగన్మోహన్ రెడ్డి వెనకేసుకొరావడం చాలా బాధాకరమన్నారు. చిన్న దొంగతనమే కదా అనడం దేనికి సంకేతం అన్నారు. శ్రీవారి భక్తుల మనోభా వాలు దెబ్బతినే విధంగా జగన్మోహన్ రెడ్డి మాట్లా డడం వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాల న్నారు. సిసి ఫుటేజ్ లు ఎక్కడ వెళ్లాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, నవీన్ ,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్లె బాటలో మండల తెదేపా ఇంచార్జ్

## పల్లెబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో



మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ముందుకెళ్తామని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ యనమల మదనమోహన్ పేర్కొన్నారుపల్లెబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మద్దిరేవుల గ్రామం ఎస్సీ కాలనీ కొత్త మాదిగ పల్లిలో పర్యటించారు ఎస్సీ కాలనీ వాసులు సమస్యలను మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు గత ప్రభుత్వం మాకు ఊరిలోకి సిమెంట్ రోడ్డు సౌకర్యం కల్పించలేదని రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కోరగామదన్ మోహన్ వెంటనే స్పందించి రెండు రోజుల్లో జెసిబి పెట్టి జంగిల్ క్లీనింగ్ చేపించి సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు గత ప్రభుత్వంలో ఓ వృద్ధునికి పెన్షన్ కూడా ఇవ్వలేదని మదన్మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి పెన్షన్ మంజూరుకు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు ,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ శంకరపు జయరాం,టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి గారు, కావలి ఆంజనేయులు, బత్తినదేవేంద్ర రెడ్డి, మండ్ల రామాంజనేయులు,యాగంటి సుధీర్ కుమార్, గన్ మ్యాన్ రాజు,సర్పంచులు కేశవయ్య,లక్ష్మీనారాయణ, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, తుమ్మల మల్లికార్జున, సంజీవరాజు, ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివశంకర్, పెండెం రామాంజనేయులు,మంద రంగయ్య,వట్టికాళ్ల నాగయ్య,వెంకటరమణ, మంద సోమశేఖర్ బాలకృష్ణ,గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పరమశివునికి పంచామృతాభిషేకం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపం లో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పుర స్క రించుకొని శ్రీ మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు రుద్ర స్వామి, శివ స్వాములు నిర్వహించా రు. తెల్లవారుజామున నుండి స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లింగాష్టకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తుల కు దర్శ నమిచ్చారు. ఈ సం దర్భంగా ఆలయ చైర్మన్ చింత కుంటసు ధీకర రెడ్డి, మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు,ఘనంగా నిర్వ హించడం జరు గుతోందని అన్నారు.సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వాహ కులు తదితరులు పాల్గొన్నారు.

# 1997 ఎస్.వి. మెడికల్ కాలేజీ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

తిరుపతి యస్.వి. మెడికల్ కాలేజ్ నందు 1997 వ సంవత్సర మెడికల్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వైసీపీ స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించడం జరిగింది. 25 మంది విద్యార్థులు హాజరైనారు. మెడికల్ కాలేజ్ నందు చదివిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. వారంతా ఎక్కడెక్కడ ఏ వైద్య రంగాలలో ఉన్నారన్న విషయాలు తెలుసుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం నందు పోరుమామిళ్ల ప్రాంత డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ 28 సంవత్సరాలు తర్వాత తోటి విద్యార్థులతో కలిసి ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందకరమని ఇలాంటి వేడుకలను తరచుగా జరుపుకుంటూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలను ఆర్గనైజర్స్ అయినటువంటి డాక్టర్ గోపాల్,డాక్టర్ మహీందర్, డాక్టర్ సులేమాన్, డాక్టర్ రవి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కలసపాడు నూతన ఎస్ఐ ఎం . సుభాన్ ను సన్మానించిన కొత్తపల్లి స్వామి రంగారెడ్డి.



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కలసపాడు మండలంలోని కలసపాడు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా ఎం సుభాన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం ఎస్ఐ సుభాన్ ని టిడిపి జనరల్ సెక్రటరి కొత్తపల్లి స్వామిరంగారెడ్డి స్వాగతం తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు చిన్న రంగారెడ్డి , యువ నాయకుడు గుడిమే వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంగలపూడి అనితకు ఘన స్వాగతం



ప్రజా భూమి, కడప సిటీ:

సోమవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వైఎస్ఆర్ కడప జిల్లా పర్యట న నిమిత్తం వచ్చారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికే త్ విశ్వనాధ్ కడప విమానాశ్ర యము నందు మర్యాదపూర్వ ర్వక కంగా కలిసి పుష్పగుచ్చం అందచేసిన స్వా గతం తెలిపా రు అని జిల్లా పోలీస్ కార్యాల యమువారు తెలియపరిచా రు.

# "పొట్లదుర్తిలో లోక్సభ సభ్యుడు సీఎం రమేష్‌ను పరామర్శించిన టిడిపి నేతలు"



ప్రజాభూమి ఒంటిమిట్ట:

అనకాపల్లి లోకసభ సభ్యుడు శ్రీ సీఎం రమేష్ తల్లి శ్రీమతి సీఎం రత్నమ్మ దినకర్మ పురస్కరిం చుకొని సోమవారం పొట్లదుర్తి గ్రామంలో కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమా లలు సమర్పించి నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, ఎంపీ సీఎం రమేష్‌ను సీనియర్ టిడిపి నాయకులు కలిసి ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య, డాక్టర్ సుధాకర్, జేఏసీ నాయకుడు టి. లక్ష్మీ నారాయణ, సంజీవరావు, మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, కుప్పల వెంకట సుబ్బయ్య, రాజాచారి తదితరులు పాల్గొని కుటుంబానికి తమ మద్దతు తెలిపారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయాలి



ప్రజాభూమి, పులివెందుల

భూగర్భ డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయా లని మున్సిపల్ కమిషనర్ రాముడు గుత్తేదారుల కు సూచించారు. సోమవారం ఆయన బాకరాపురం సమీపంలో అక్షయ డాబా వద్ద జరుగుతున్న భూగ ర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్త కుండా పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా పైప్ లైన్ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# గోవిందనామ స్మరణతో తిరుమల కు బయలుదేరిన పాదయాత్ర భక్తులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టానానికి చెందిన అమ్మ వారి శాల వీధి బంగారు వ్యాపారస్తులు పూజారి నవీన్ ఆధ్వ ర్యంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి తిరుమలకు మహా పాదయాత్రగా బయలుదేరారు. గోవింద నామస్మరణలతో పాదయాత్ర భక్తులు చేపట్టారు. దాదాపు 30 మంది పైగా ఈ యాత్రలో పాల్గొన్నారు.ఈ యాత్ర పులివెం దుల, వేంపల్లి, గండి మీదుగా రాయచోటి, పీలేరు, భాకరాపేట నుండి శ్రీనివాస మంగాపురానికి 5వ రోజు చేరుకొని శ్రీవారి మెట్లు దారిన తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు. దారి పొడవున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని సేవా కార్యక్ర మాలను నిర్వాహకుడు నవీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తిరుమల పాదయాత్ర ఒక సంకల్పం లాంటిదని,ప్రతి సంవత్స రం తిరుమల పాదయాత్రగా వెళ్లడం వెంకటేశ్వర స్వామి అనుగ్రహించిన వరముగా భావించి భక్తి శ్రద్ధలతో తిరుమల పాదయాత్ర చేయడం జరుగు తుందని, తెలిపారు.అందులో భాగంగా వేంపల్లి దగ్గర తిరుమలకు కాలి నడక మార్గంలో వెళుతు న్న భక్తుల్ని బంగారం వ్యాపారస్తులు మర్యాద పూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు.

# ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్ లో కలర్స్ డే వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణం లోని శ్రీ చైతన్య హైస్కూల్ నందు ప్రైమరి విద్యార్థులతో కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగుల వేషధా రణలో హాజరవ్వగా ఈ కార్యక్రమం కళకళలాడింది. ఈ వేడుకలలో ముఖ్యంగా చిన్నారుల ప్రసంగాల తో...నృత్యాలతో మరింత ఆహ్లాదకరంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై..చిన్నారుల సృజనాత్మకత ను ప్రోత్సహించారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల సృజనాత్మక కళతో పాటుగా.. విద్యను ఆసక్తి కరంగా నేర్చుకోవడంలో తోడ్పడుతుందని తెలియజేశారు. అలాగే పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి




## శ్రీసిటీ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ప్రియాంక



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం శ్రీసిటీ హైటెక్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ గా ప్రియాంక సోమవారం భాధ్యతలు చేపట్టారు. తిరుపతి ఎస్.బి నుంచి ఇక్కడకు ఉన్నతాధికారులు బదిలీ చేయడం జరిగింది. ఎస్ఐ ప్రియాంక గతంలో నాగలాపురం, నారాయనవనం మండలాల్లో విధులును నిర్వహించి ఉన్నారు. దీంతో శ్రీసిటీ హైటెక్ పోలీస్‌స్టేషన్ లో ముగ్గురు ఎస్ఐలు నూతనంగా విధులును నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రియాంక మాట్లాడుతూ..ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధి నిర్వహణలో రాజీ లేకుండా కృషిచేస్తామన్నారు. శ్రీసిటీ పారిశ్రామిక వాడ భద్రతా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక మైన రీతిలో భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. శ్రీసిటీ సెజ్ గ్రామీణ ప్రాంత ప్రజలుకు, మహిళా కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ ప్రాంతంలో ఏవైనా భద్రతా పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు...

## తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు తుమ్మగుంట భాస్కర్



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని సోమవారం చిట్టమూరు మండల తాహసిల్దార్ మల్లి నరేష్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు తుమ్మగుంట భాస్కర్.గత ప్రభుత్వం ప్రజా అభిప్రాయ సేకరణ లేకుండా నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి గూడూరు ను తిరుపతి జిల్లాలోకి మార్చడం జరిగింది.ఆ తరువాత ఎలక్షన్ రావడంతో ఇప్పటి ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు గూడూరు మీటింగ్లో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతానని వేల మంది సమక్షంలో హామీ ఇచ్చారని, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గూడూరు శాసనసభ్యులు కోరిక మేరకు గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలిపే బాధ్యత నేను తీసుకుంటానని ప్రజలందరూ సమక్షంలో హామీ ఇచ్చారు. కావున ఈరోజు పేద, బడుగు,బలహీన వర్గాలు ప్రజలు తిరుపతి పోవాలంటే కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లాలన్న ఇతర ఆఫీస్ లకు వెళ్ళాలి అన్న అనేక రకాలైన ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది, కావున దయవుంచి పేద ప్రజల బాధలను అర్థం చేసుకొని గూడూరును జిల్లా చేయడం కానీ, లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో గూడూరుని కలపడం గాని చేయుటకు తమ వంతు సిఫారసు చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగరాజా, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు

## 30న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 2.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 2.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు తిరిగి 5 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.అదేవిధంగా డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది.ఆంగ్ల నూతన సంవత్సరాది 2026 జనవరి 1న వేకువజామున 1 గంట నుండి 4 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 4 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు, తిరిగి సాయంత్రం 5 నుండి రాత్రి 8.30 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.ఈ రెండు పర్వదినాలను పురస్కరించుకుని టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం

### మనుషుల్లో మానవత్వం ఉందని నిరూపించిన మునికుమారి వినోద్ దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం విట్టయ్యపాలెం గ్రామనికి చెందిన మునికుమారి వినోద్ దంపతులు ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా.. సూళ్లూరుపేట మండల కేంద్రమైన భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో శ్రీ చిల్డ్రన్స్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగ పిల్లలకు గత మూడు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ మనుషుల్లో ఇంకా మానవత్వం ఉందని ఈ దంపతులు నిరూపించారు. ఈ సందర్భంగా మునికుమారి వినోద్ దంపతులు మాట్లాడుతూ..సూళ్లూరుపేట మండలంలోని పిల్లలకు శ్రీ చిల్డ్రన్స్ చారిట్రబుల్ ఆధ్వర్యంలో ఈ రోజు అన్నదాన కార్యక్రమం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లల అభ్యున్నతికి మరెన్నో కార్యక్రమలు చెపాడతామని అవిటి తనం అంటే శరీరానికే కానీ మనసుకి కాదుని అంగవైకాలయంతో ఉన్నవారిని హేళన చెయ్యడం మంచి పద్ధతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ భార్గవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా కైలాసం యాదవ్



ప్రజాభూమి ప్రతినిధి విజయపురం:

మండలం కోసల్ నగరం గ్రామానికి చెందిన కైలాసం యాదవ్ జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షు డిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడుగా, మండల ఎడ్యుకేషన్ అధికారిగా పనిచేసి రిటైర్ అయ్యాను. రిటైర్ అయిన తర్వాత మా మండలానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన చిలకం రామ చంద్రా రెడ్డి తనను పిలిచి పార్టీ లో చేరి ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఆయన కోరిక మేరకు బిజెపి లో చేరి పార్టీ బలోపే తానికి, ప్రజా సమస్యల పరిష్కా రానికి తన వంతు కృషి చేస్తు న్నానని, అందుకు ఫలితంగా ప్రస్తుతం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులయ్యాను. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన చిలకం ఈశ్వర ప్రసాద్, జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, జనరల్ సెక్రటరీ అట్లూరు శ్రీనివాసులు, నా శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలిపారు. నన్ను నమ్మి పార్టీ పెద్దలు కల్పించిన పదవికి అన్ని విధాల న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# అయ్యా వరదయ్యపాలెం బజారుకు రోడ్డు ఎటు పోవాలో అర్థం కావడం లేదు

## పల్లె ప్రజల అర్ధనాధలు • ఆ రోడ్డు మార్గంలో రావాలంటే వణుకుతున్న జనం



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

వాహనదారులకు తప్పని ఇక్కట్లు పల్లె రహదారికి మోక్షం కోసం ఎదురు చూపులు. తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం శ్రీకాళహస్తి ఆర్ అండ్ బీ సబ్ డివిజన్ పరిధిలో వరదయ్యపాళెం, పెద్ద పాండూరు రోడ్లు దుస్థితికి చేరడంతో గత ప్రభుత్వం రూ.80 లక్షలు కేటాయించింది. ఇందులో రూ.40 లక్షలతో వరదయ్యపాళెం పోలీస్ స్టేషన్ నుంచి త్రయంబ కేశ్వరాలయం వరకు సిమెంటు రోడ్డు, అదే మార్గంలోని పెద్ద పాండూరులో రూ.40 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది. ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. సత్యవేడు, నాగలాపురం మండలాల పరిధిలో నాగలాపురం, చిన్న పాండూరు ప్రధాన రోడ్డులో మూడు చోట్ల బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఒక్కో పనికి రూ.40 లక్షల చొప్పున రూ.1.20 కోట్లు రూపాయలు మంజూరు చేశారు. వీఆర్ కండ్రిగ, టీపీపాళెం రోడ్డులో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు. ఈ పనులు కూడా ఇప్పటికీ ప్రారంభించలేదు. రెండింటికి చెడ్డరేవడిగా ఆ రోడ్ల పరిస్థితి మైన్స్ అండ్ మినరల్స్ ద్వారా కేటాయించిన నిధులతో రోడ్డు పనులు చేయకపోవడంతో ప్రత్యామ్నాయ పనులు కూడా ప్రభుత్వం మంజూరు చేశారు. వరదయ్యపాళెం, పాండూరు మార్గంలో హైస్కూల్ వద్ద గుంతల మయంగా ఉన్న రోడ్డు అలాగే ఉన్నాయి. రోడ్లు అభివృద్ధికి రూ.2.85 కోట్లు కేటాయించిన గత ప్రభుత్వం రెండేళ్ల క్రితమే టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోని పనులు సంబంధిత రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బావులను తలపించే విధంగా గుంతలు పడ్డాయి. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మైన్స్ అండ్ మినరల్స్ ద్వారా నిధులు కేటాయించి టెండర్ల ప్రక్రియ పూర్తయిన కారణంగా సంబంధిత రోడ్లకు ప్యాచ్ వర్కులు కూడా ఆర్ అండ్ బీ శాఖ మంజూరు చేయలేదు. దీంతో ఈ రోడ్ల పరిస్థితి రెంటికీ చెడ్డరేవడిగా మారింది. అటు మంజూరైన నిధులతో పనులు చేపట్టకపోగా నూతనంగా నిధులు మంజూరు చేసేందుకు వీలు లేకుండా పోయింది. గడువు దాటినా రద్దు కాని టెండర్లు సాధారణంగా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ సంబంధిత శాఖ నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలి. లేని పక్షంలో పనులను రద్దు చేయొచ్చు. రెండేళ్ల క్రితం మైన్స్ అండ్ మినరల్స్ ద్వారా కేటాయించిన నిధులకు ఆర్ అండ్ బీ శాఖ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. సంబంధిత పనులను 3 నుంచి 6 నెలలలోపు పూర్తి చేయాల్సివుంది. గడువు ముగిసి ఏడాదిన్నర కావస్తున్నా సంబంధిత కాంట్రాక్టర్ కు కేటాయించిన పనులు రద్దు చేసేందుకు అధికారులు ఎందుకు వెనకాడుతున్నారు అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం నిధులు కేటాయిస్తే పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బిల్లుల మంజూరులో జాప్యమే కారణమా..? పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ నాగలాపురం, చిన్న పాండూరు రోడ్డులో రూ.40 లక్షలతో బీటీ రోడ్డు, పిచ్చాటూరు మండలంలోని రామగిరి ఆలయానికి వెళ్లే రోడ్డులో రూ.55 లక్షలతో మరో బీటీ రోడ్డు నిర్మాణం చేశారు. ఇప్పటి వరకు వాటికి బిల్లులు మంజూరు చేయలేదని కాంట్రాక్టర్ వాపోతున్నాడు. టెండర్లు పిలిచిన సమయంలో మైన్స్ అండ్ మినరల్స్ కి సంబంధించిన నిధులు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఉంటాయని నిధులు సమృద్ధిగా ఉన్న నేపథ్యంలో పనులు చేసిన వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని అధికారులు చెప్పారని పేర్కొన్నారు. పనులు పూర్తి చేసినా బిల్లులు మంజూరు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అందువల్లే రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అలాగే ఉన్నాయి. మిగిలిన ఆరు పనుల నిర్మాణంలో జాప్యం జరుగుతున్నట్లు కాంట్రాక్టర్లు చెబుతున్నారు...

# ప్రతి ఒక మహిళ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్ధికం గా అభివృద్ధి చెందాలి - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి డైరెక్టర్ చినబాబు



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

ప్రతి ఒక మహిళ డ్వాక్రా సంఘల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తూ వున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి డైరెక్టర్ నల్లపనేని మురళీ మోహన్ చిన్నబాబు సూచించారు. సోమవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా నగరిపట్టణంలోని కస్తూరి కళ్యాణమండపంలో 8,22,23,24,25 వార్డులలో, నత్తం కండ్రిలోని జి ఆర్ ఎన్ కళ్యాణమండపంలో జరిగిన మహిళా సమాఖ్యల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ నగరి శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ సారథ్యంలో నగరి పట్టణములో డ్వాక్రా సంఘాల మహిళామణులు డ్వాక్రా సంఘాలులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక మహిళ అర్థికముగా ఎదగాలని,స్వచ్ఛ సురక్ష, సాక్షర భారత్, బ్యాంక్ లోన్,ముద్రయోజన పథకం, జీరో వడ్డీ రుణాలు, పఎం ఎఫ్ ఎం ఈ పథకం పిఎం ఈజిపి లోన్స్,సోలార్ సిస్టం, ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే క్రొత్త యూనిట్స్, ఏర్పాటు చేసుకొని స్వయముగా మహిళలు అర్థికముగా ఎదగాలన్నారు. అలాగే ప్రతి ఇంటిలో సోలార్ ద్వారా సూర్యాగర్ పథకం ద్వారా సబ్సిడీతో సోలార్ ఎర్పాటు చేసుకొని కరెంటు ఆదా చేసుకొని తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకొని అందరు వినియోగించుకోవాలన్నారు. ఈ సైకిల్ సబ్సిడీతో కోనుగోలు చేసుకొని వినియోగించుకోవాలని తెలియజేశారు. విజయపురం మండలంలో కోసల నగరం. నగరి వికెఆర్ పురం. మాంగాడు. లో పరిశ్రమలు త్వరలోనే రానున్నాయని. ఈ పరిశ్రమలు రావడానికి కృషి చేసిన నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరి పట్టణ అధ్యక్షులు జి. గుణశేఖర్ పిఏసీఎస్ అధ్యక్షులు బాలాజీ. క్లస్టర్ ఎంబి సలీం.దేశమ్మ గుడి పాలకమండలి సభ్యులు సోమ సుందరం.మదన్ కుమార్. కాపు సంఘం నియోజవర్గ అధ్యక్షులు ఎంవి బాబు. ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ సైదలి. ఎస్సీ సెల్ దావీద్ రాజా.మెప్మా సిఎంఎం ఎస్ ప్రసాద్. కమ్యూనిటీ ఆర్గనైజర్ తిరుమలయ్య. సిఓ హిమబిందు. సిఓ సరూప. టిడిపి నాయకులు. సురేష్ నాయుడు.శ్రీనివాసులు. శ్రీధర్. గోపి .రజిని. మనీ.జోహార్ రెడ్డి. టీ వీరయ్య. అరుల్.వేలు. మహేష్. ఆకుల అశోక్. గౌరీ. టీ కోమల.టిడిపి యువ నాయకులు సుశీల్.మహేంద్ర బాబు. శివ. గోపి. జయచంద్ర. కుమారు. కన్నన్. చంద్ర రెడ్డి .సుబ్రహ్మణ్య రెడ్డి. కుప్పం. కన్నయ్య.మెప్మా మహిళా సంఘ సభ్యులు. ఆర్పీలు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీసిటీలో సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ పై అవగాహన సదస్సు





ప్రజాభూమి ప్రతినిధి - శ్రీసిటీ వరదయ్యపాలెం

ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 4.0 2025 - 2030 పై ఉన్నత స్థాయి సమావేశం సోమవారం శ్రీసిటీలో నిర్వహించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఏపీపీసీబీ చైర్మన్ డా.పి.కృష్ణయ్య మాజీ ఐఏఎస్ ఆధ్వర్యంలో జరిగినా ఈ సమావేశంలో ఆ శాఖ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు పాల్గొన్నారు. కాలుష్య నియంత్రణతో పాటు చెత్త నుండి సంపద సృష్టించాలన్న రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల పై ఇందులో విపులంగా చర్చించారు. డా.పి.కృష్ణయ్య మరియు ఇతర ప్రతినిధులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్, శ్రీసిటీ అమలు చేస్తున్నా 3 ఆర్ రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్ విధానాల ప్రాధాన్యతను నిబద్ధతను వివరించారు. ప్రత్యేకించి శ్రీసిటీ జీరో వ్యర్థ లక్ష్యాలను ప్రస్తావిస్తూ..స్కోర్ పోర్టల్ ను వినియోగించుకుని శ్రీసిటీ ప్రాంతంలో 3ఆర్ పద్దతులను మరింత బలోపేతం చేయాలంటూ పరిశ్రమ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. శ్రీసిటీ సుస్థిర పర్యావరణ హిత కార్యక్రమాలను ప్రశంసించిన డా.కృష్ణయ్య, ఈ తరహా ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడంలో ఇతర పారిశ్రామిక కేంద్రాలకు శ్రీసిటీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, పారిశ్రామిక ఉప ఉత్పత్తులను రీసైకిల్ చేయడం, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం అత్యుత్తమ పద్ధతులుగా పేర్కొన్న ఆయన, వ్యర్థ నిర్వహణ ఏజెన్సీలు నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. జీవ వైవిధ్య పరిరక్షణ, పచ్చదనం పెంపును శ్రీసిటీ పరిశ్రమలు భాద్యతగా స్వీకరించడం సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీసిటీ సుస్థిరత ప్రణాళికను ప్రస్తావిస్తూ.. భవిష్యత్తుకు 3 ఆర్ పద్ధతులు అనివార్యమని ఉద్ఘాటించారు. ఉపాధి సృష్టి మరియు కాలుష్య నియంత్రణ మధ్య సమతుల్యతను పరిశ్రమలు పాటించాలని ఇందుకోసం రెగ్యులర్ ఆడిట్లు, పర్యవేక్షణ అవసరమని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని వివరిస్తూ.. సర్క్యులర్ పార్కులు, 3ఆర్ సెంటర్లు, ప్లాస్టిక్ నిషేధం, చెత్త నిర్మూలన, ఎంఎస్ఎంఈ లకు అవకాశాలు వంటి పలు కార్యక్రమాలు ఇందులో భాగంగా పేర్కొన్నారు. ఈ విధానం 2025 ఆగస్టులో రాష్ట్ర కేబినెట్ ఆమోదం పొందిందన్నారు. అన్ని రంగాలలో 3ఆర్ సూత్రాల ప్రాతిపదికగా వ్యర్థాలను వనరులుగా మార్చి అమలు చేయడం ఈ విధానం లక్ష్యంగా వివరించారు. తన సందేశంలో ఏపీపీసీబీ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్ర సన్నారెడ్డి, సర్క్యులర్ ఎకానమీ మరియు వ్యర్థాల పునర్వినియోగం పై సమగ్ర విధానాన్ని రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టిని నాయకత్వాన్ని కొనియాడారు. సర్క్యులర్ ఎకానమీ సూత్రాల ఆచరణ, సుస్థిర పారిశ్రామిక ప్రగతి అంశాలలో శ్రీసిటీ కీలకపాత్ర పోషిస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీబీ సభ్యుడు నాగేశ్వర రాజు, సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ముని ప్రసాద్‌తో పాటు ఆ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీసిటీలోని వివిధ పరిశ్రమల నుండి 100 మందికి పైగా మానవ వనరులు, పర్యావరణం, ఆరోగ్య మరియు భద్రత మేనేజర్లు హాజరయ్యారు. సమావేశంలో వివిధ సమస్యలు, ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల శుద్ధి వంటి అంశాల పై చురుకైన చర్చలు సాగాయి...

# ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు

### -తిరుపతి నగరంలో డిసెంబర్ 12,13,14 తేదీలలో కచ్చపి ఆడిటోరియం మహాసభలు

### -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 25వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు తిరుపతి నగరం లో డిసెంబర్ 12,13,14 తేదీలలో కచ్చపి ఆడిటోరియంలో జరగనున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వేమన విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 సంవత్సరాల తర్వాత సాంస్కృతిక, విద్యా కేంద్రమైనటువంటి తిరుపతి నగరంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభల సందర్భంగా 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ నుంచి మున్సిపల్ గ్రౌండ్ వరకు వేలాది మంది విద్యార్థులతో విద్యార్థి ప్రదర్శన ఉంటుందని అనంతరం బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ ఆదర్శ ఎం.సాజి, శ్రీజన్ భటచర్య, ఎస్ఎఫ్ఐ పూర్వ మాజీ అఖిల భారత అధ్యక్షులు వై. వెంకటేశ్వర రావు, అఖిల భారత నాయకులు పాల్గొన్న ఉన్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు టెంకాయల దామోదరం మాట్లాడుతూ ఈ మహాసభల ప్రారంభ సభ 12వ తేది సాయంత్రం 4 గంటలకు ప్రారంభం అవుతుందని ఈ ప్రారంభసభకు మద్రాస్ హై కోర్ట్ రిటైర్ జడ్జి కే. చంద్రు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వారు తెలిపారు అదేవిధంగా ఈ మహాసభలలో రాబోయే సంవత్సరాలలో ఎస్ఎఫ్ఐ కార్యాచరణ రూపొందించబోతున్నామని అనేక విద్యావ్యతిరేక సమస్యలపై తీర్మానాలు చేస్తామని వారు తెలిపారు. ఈ విలేకరుల కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి రాష్ట్ర కమిటీ సభ్యురాలు పవిత్ర జిల్లా నాయకులు వినోద్, వీరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ స్టాంపుల కృత్రిమ కొరత ప్రజలపై దోపిడీ...

### • కొరత లేనప్పటికీ 'కొరత' నాటకం- ఈ స్టాంపుల దందా బహిర్గతం • ఈ స్టాంపుల రేట్లు మూడు రెట్లు- బాధలో ప్రజలు • తొట్టంబేడు లో ఈ స్టాంపుల మాఫియా- అధిక ధరలతో దోపిడీ


INDIA NON JUDICIAL

Government of Andhra Pradesh

e-Stamp

ప్రజా భూమి ప్రతినిధి - తొట్టంబేడు :

తొట్టంబేడు మండలం అంతటా ఈ స్టాంపుల కృత్రిమ కొరతను సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జనన మరణ సర్టిఫికెట్లు, పాన్‌బుక్ దిద్దుబాట్లు, నోటరీ అవసరాలకు వచ్చే ప్రజలు స్టాంప్ దుకాణాలకు వెళ్లితే ధరలు మూడు రెట్లు పెరిగి ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 ఈ-స్టాంప్‌ను 50కి, 50 స్టాంప్‌ను 100కి, 100 స్టాంప్‌ను నేరుగా 200కి అమ్ముతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలు కొరతే లేదని తెలిసినా, స్టాంపులు లేవు కొరత ఉంది" అనే ఒక్క మాటపై అందరూ కుమ్మక్కై దోపిడీకి తెగబడుతున్నట్లు స్థానికులు వెల్లడించారు. ఈ పరిస్థితిలో కొందరు తిరుపతికి వెళ్లి స్టాంపులు తెచ్చుకొని పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇబ్బందిపడుతుండగా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కృత్రిమ కొరతను తొలగించి, నియంత్రణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మత్తు చల్లి దాడి చేసి..దోపిడీ చేసిన దుండగులు

### 3 తులాల బంగారు చైన్ దోపిడి -అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి : సిఐ టి.చిన్న గోవిందు



ప్రజాభూమి ప్రతినిధి - తిరపతి నెరవిభాగం

తిరుపతి రూరల్ పెరుమాలపల్లి ప్రాంతంలో ఓ మహిళ పై మత్తు చల్లి దాడి చేసి బంగారు చైన్ దోచుకొని పరారైన దుండగులు. తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పోలీస్లు తెలిపిన వివరాలమేరకు, పెరుమాలపల్లి గ్రామానికి చెందిన పండింటి మల్లిక. అగ్రికల్చర్ కాలేజ్ లో అటెండర్ గా పని చేస్తున్నది, 7వ తరికన సాయంత్రం 4:10 గంటల ప్రాంతంలో అగ్రికల్చర్ కాలేజ్ గేట్ వద్ద నుండి ఇంటికి వెళ్ళుటకు ఒక షేర్ ఆటోలో ఎక్కినది. ఆటోలో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలు కూడా ప్రయాణిస్తుండగా.. ప్రయాణం మధ్యలో చెర్లపల్లి సర్కిల్ సమీపంలో ఆమెకు వక్కలు ఇచ్చినారు. ఆమె అవి కవర్‌లో వేసుకుంటున్న సమయంలో ఆ ఇద్దరు మహిళలలో ఒకరు ఆమె ముఖం మీద అజ్ఞాత పౌడర్ చల్లినారు. దాంతో బాధితురాలికి కళ్లలో మండుట మొదలయ్యింది. ఈ సమయాన్ని ఆసరాగా తీసుకొని ఆటో డ్రైవర్‌తో పాటు ఆ ఇద్దరు మహిళలు కలిసి బాధితురాలి పై దాడి చేసి ఆమె మెడలో ఉన్న సుమారు 3 తులాల బంగారు చైన్‌ను లాక్కొని బాధితురాలిని పెరుమాలపల్లి బాలాజీ అకాడమీ స్కూల్ సమీపంలో నడుస్తున్న ఆటో నుంచి బయటకు తోసివేసి పారిపోయినారు. స్థానిక ప్రజలు మహిళను గుర్తించి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆమెను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో అజ్ఞాత ఆటో డ్రైవర్, ఇద్దరు మహిళల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను త్వరలోనే గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని నియమించినట్లు సీఐ టి.చిన్న గోవిందు తెలిపారు. షేర్ ఆటోలు ఎక్కేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తుల ఫోటోలు, వాహన నంబర్లు గమనించి వెంటనే 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలని సూచించారు...

# క్రీడల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా అమలవుతోంది

- క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనిస్తోంది
- ఖేలో ఇండియా"పథకం ముఖ్య ఉద్దేశం, దాని వివరాలను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ - చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజా భూమి ప్రతినిధి - చిత్తూరు బ్యూరో



క్రీడల అభివృద్ధి కోసం ఇండియా పథకం భారతదేశంలో విజయవంతంగా అమలవుతోందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. ఇది క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడాకారులకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు.న్యూఢిల్లీలో శీతాకాల పార్లమెంటు సమావేశాలు విజయవంతంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆంధ్రప్రదేశ్ ప్రగతితో పాటు, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు అభివృద్ధికి సంబంధించి, అంశాలను లోక్ సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరారు. దీనికి భారత ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం మీడియాకు తెలిపారు.తాజాగా ఖేలో ఇండియా పథకం ముఖ్య ఉద్దేశాన్ని, దేశ వ్యాప్తంగా ఒక రాష్ట్రం ఒక ఆట చొరవ కింద రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సహాయాన్ని అందించిందా.., అలాగే కోచింగ్, క్రీడా పరికరాలు,సహాయక సిబ్బంది వంటి సాఫ్ట్ కాంపోనెంట్ల మంజూరు కోసం విడుదల చేసిన నిధులకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా కోరగా ఇందుకు తక్షణమే స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ,.. సంబంధిత డేటాను సవివరంగా తెలియపరుస్తూ.. తనకు అందించినట్లు తెలిపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. అంతేకాకుండా ఆ పథకం అమలు వల్ల ఆంధ్రప్రదేశ్ కు, చిత్తూరు పార్లమెంటుకు వనగూడిన ప్రయోజనాలను తెలియాలని కేంద్ర యువజనుల వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖను కోరానని, దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ,ఖేలో ఇండియా పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేయడమే కాకుండా తాను కోరిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్లు చెప్పారు. నైపుణ్యమున్న క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు ఖేలో ఇండియా బాటలు వేస్తోందని ఆయన తెలిపారు. ఖేలో ఇండియా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న భారత ప్రభుత్వానికి ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 308 అర్జీలు

### -పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి-జిల్లా కలెక్టర్ డా,ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ- 184, సెర్ప్ -15, ట్రెజరీ - 1, షుగర్ కెన్ - 2, సివిల్ సప్లైస్ - 2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ - 9, హౌసింగ్ - 2, జి.ఎస్.డబ్ల్యు ఎస్ - 1, పంచాయతీరాజ్ - 22, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 9, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ - 2, పోలీస్ - 15, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ - 5, విద్యుత్ శాఖ - 4, వాటర్ రిసోర్సెస్ - 5, దేవాదాయశాఖ - 1, ఐసిడిఎస్ - 1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ - 1, రుయా - 1, టిటిడి - 1, మత్స్యశాఖ - 2, ఫ్యామిలీ వెల్ఫేర్ - 5, డిసేబుల్ వెల్ఫేర్ - 1, ఫారెస్ట్ - 1, మోడల్ స్కూల్ - 2, సైనిక్ వెల్ఫేర్ - 1, సెకండరీ హెల్త్ - 1, టూరిజం - 1, స్కూల్ ఎడ్యుకేషన్ - 7, లేబర్ డిపార్ట్మెంట్ - 1, సోషల్ వెల్ఫేర్ - 1, రూరల్ వాటర్ సప్లై - 1, కాలేజ్ ఎడ్యుకేషన్ - 1. వెరసి మొత్తం 308 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# అరణియార్ పర్యాటక అభివృద్ధికి అధనపు నిధులు కేటాయించండి

- తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం
- పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్, ఎమ్మెల్యే
- 2 మండలాల్లో చైర్మన్ ఎమ్మెల్యే అభివృద్ధి పనులు పరిశీలన





ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

అరణియార్ పర్యాటక అభివృద్ధి పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకుందని, అయితే గతంలో కేటాయించిన నిధులు చాలడం లేదని, అధనపు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా చైర్మన్ తో కలిసి పిచ్చాటూరు అరణియార్ పర్యాటక అభివృద్ధికి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఇరిగేషన్ ఈ ఈ ను పర్యాటక అభివృద్ధి పనులకు తుడా సంస్థ గతంలో రూ.2.0 కోట్లు మంజూరు చేసిందని, ప్రస్తుతం నిర్మాణ పనులు తుది దశకు చేరుకుందన్నారు. అయితే జీఎస్టీ పెరుగుదల, రేట్లు పెరుగుదల కారణంగా గతంలో కేటాయించిన నిధులు చాలడం లేదని, అధనంగా రూ.60 లక్షలు నిధులు కేటాయించి పనులు పూర్తికి సహకరించాలని ఆయన తుడా చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పూర్వ వైభవాన్ని వివరించి, అదనపునిధులు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తూడ చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గానికి ఆరు నియర్ ప్రాజెక్టు ఒక గొప్ప వరమని ఈ ప్రాజెక్టులో తుడా కార్యాలయము భాగస్వామ్య లైట్ హౌస్, బోటింగ్ మొదలగు అభివృద్ధి పనులకు కాను ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసి తుది దశకు చేరుకున్నదని మిగిలిన పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధిని ఇరిగేషన్ అధికారులు ప్రణాళిక తయారుచేసి పంపించిన ఎడల మూడు నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు విహారయాత్ర లకు అందజేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి కోరిక మేరకు పిచ్చా టూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు డ్రైనేజీ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి డ్రైనేజీ నిర్మించుటకు నిధులు కూడా తూ డ కార్యాలయం అధికారులతో మాట్లాడి వెంటనే సిఫార్సు చేసి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం పరిశీలించిన పనులతో పాటు తమిళనాడు సరిహద్దులో ఉన్న ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గమైన సత్యవేడును తుడా సంస్థ దత్తత తీసుకొని సమగ్ర అభివృద్ధి చేపట్టాలని తుడా చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక సోమవారం పూజలు

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



మండలంలోని బుగ్గ అన్నపూర్ణాసమేత కాశీవి శ్వేశ్వరాలయంలో కార్తీక సోమవారం పూజలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం వద్ద వేదమంత్రోచ్ఛరణలు మిన్నం టాయి. మాజీ మంత్రి ఆర్కేరోజా, ఆమె సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద దొణల్లో వచ్చే జలాన్ని చల్లుకొని దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాశీవిశ్వేశ్వర స్వామికి, అన్నపూర్ణేశ్వర స్వామికి నిర్వహించిన అభిషేక పూజల్లో పాల్గొని కర్పూర హారతులు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకతను సంతరించుకునే ఉసిరి చెట్టు, జమ్మి చెట్లకు పసుపు కుంకుమ పెట్టి హారతులు ఇచ్చారు. ఆలయానికి విచ్చేసిన సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు.

## సమస్యల పరిష్కారం కోసం ప్యాక్స్ ఉద్యోగుల నిరసన

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగస్తులు యూనియన్ జేఏసీ పిలుపుమే రకు డీసీసీ బ్యాంక్ నగరి బ్రాంచ్ పరిధిలోని నగరి, కోసలనగరం, అగరం రామకృష్ణ, నింద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం (ప్యాక్స్) ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్లు పరిష్కరించాలని మేనేజర్‌ను కోరారు. ఉద్యోగస్తుల సమస్యల పరిస్కారనికి తమ వంతు సహాయ సహకారం అందిస్తునట్లు బ్యాంకు మేనేజర్ రోజా, అసిస్టెంట్ మేనేజర్ ఆనంద్, సూపర్వైజర్ శ్రీకాంత్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తులసి పిళ్ళై, రాష్ట్ర నాయకులు ఎ. సుబ్రమణ్యం, నింద్ర సీఈఓ ఎం. సురేష్ బాబు, ఉద్యోగస్తులు కృష్ణమూర్తి, రాధా, కార్తీక్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామపంచాయతీ కొరకు మత్స్యకారులు విన్నపం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీలో 7 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి. దుగరాజపట్నంలోని కొండూరు పాళెం,అంజిలాపురం పూర్తిగా వెయ్యి మందికి పైగా మత్స్యకార కుటుంబాలు చెపల వేట జీవనాధారం చేసుకుంటూ గడుపుతున్నారు.ఎన్నికల సమయాలలో పోలింగ్ బూతులు,రేషన్ షాపులుగ్రామాలలో లేకపోయినా ప్రజలు దూరప్రాంతమైనా అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతూ దుగరాజపట్నం గ్రామం నికివెళ్లి నానా ఇబ్బందులు పడుతూ వసతులు లేని జీవనాన్ని గడుపుతున్నారు.అంజలాపురం, కొండూరుపాళెం మత్స్యకార గ్రామస్తులు మొత్తం ఒకే తాటిపై మా గ్రామాలకు రెవెన్యూ పంచాయతీ కావాలని గ్రామ యువ టిడిపి నాయకులు, ఆవుల.రాము ఆధ్వర్యంలో, దుగ్గరాజపట్నం రాజకీయ నాయకుడు మహేంద్ర సతీమణి పంచాయతీ సర్పంచ్ శ్రావణి వారి సమక్షంలో సోమవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాయిప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.కొండూరుపాళెం కాపులు అయినటువంటి రామయ్య,ఆంజనేయులు అంజిలాపురం కాపులైనటువంటి పెంచలయ్య,పూడి.బాబు,చిరంజీవి గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఎంపీడీవో దగ్గరకు విచ్చేసి పూర్తి సహకారాన్ని అందించమని కోరారు వారి విన్నపాన్ని అర్జీ రూపంలో తీసుకుని పై అధికారులకు చేర్చి న్యాయం చేస్తాను అని ఎంపీడీఓ హామీ ఇచ్చి పంపించారు.

## ఓజీలి రాచపాలెం చెరువులో గుర్తు తెలియని శవం కలకలం

### - సిమెంట్ కలర్ టీ షర్ట్, నలుపు ప్యాంటుతో కనిపించిన మగ శవం

### - ప్రమాదమా..? హత్యా..? అనుమానాస్పదంగా కేసు నమోదు చేసిన ఓజిలి పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి - ఓజీలి :

మండలం లోని రాచపాలెం చెరువులో సోమవారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం వెలుగుచూసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. తేది 09.12.2025 మధ్యాహ్నం 1 గంట సమయంలో ఓజీలి గ్రామ వీఆర్వో కొండూరు వెంకటేశ్వర్లు చెరువు దగ్గర శవం కనిపించిందని సమాచారం వచ్చిన వెంటనే అక్కడికి చేరుకున్నారు. సుమారు 35-45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి సిమెంట్ రంగు టీ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే ఓజీలి పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై కుర్ర శ్రీకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. శవం గత మూడు నుంచి నాలుగు రోజుల క్రితమే చెరువులో పడి ఉండవచ్చని, నీటిలో ఎక్కువసేపు ఉండడంతో ఉబ్బి, కుళ్లిపోవడంతో గుర్తుపట్టేలా లేనని ఆయన తెలిపారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేక మరెవరైనా హత్య చేసి చెరువులో పడేశారా? అనే కోణాల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కుర్ర శ్రీకాంత్ ప్రకటించారు. పోలీసులు శవం వివరాలు సేకరించేందుకు చర్యలు చేపట్టగా, స్థానికులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తిరుపతి జిల్లాలో కలపాలి

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



నగరి, నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతూ అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఓం శక్తి గుడి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పట్టణ ప్రజలు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో అనుపమకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పోరాట సాదన సమితి నేతలు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పుత్తూరు, వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాలోను, నగరి, నింద్ర, విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలోను ఉన్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఈ మూడు మండలాలను కూడా తిరుపతి జిల్లాలో కలుపుతామని అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో వాగ్దానం చేశారన్నారు. ఆపైమంత్రుల సబ్ కమిటీ విద్యా వైద్య ఆరోగ్యపరంగాను, రవాణ సౌకర్యం పరంగాను మూడు మండలాలను తిరుపతిలో జిల్లాలో కలపాలని ప్రకటించడం జరిగిందన్నారు. ఆ మేరకు తిరుపతి జిల్లాలో మూడు మండలాలను కలపడంలో జాప్యమౌతోందని త్వరగా పూర్తిచేయాలని కోరారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాట సాధన సమితి నేతలు కోదండయ్య, బాబు, నిజాం, వేలన్, గోపి, రవి, రాజవేలు, రఫీ, మస్తాన్, కుమారస్వామి, నాగూర్, రాజేంద్ర, భూపతి, గోపాల్, రాజేష్, అల్లాపిచ్చై తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ అనుమతులు రద్దు చేయాలంటూ దళితుల ధర్నా

### - భవానీ శంకరాపురంలో ఉద్రిక్తత





ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బీఎన్ కండ్రిగ మండలంలోని భవానీశంకరాపురం గ్రామంలో క్వారీకి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళితులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను గ్రామ సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 28పిలో ఉన్న సుమారు 23 ఎకరాల భూముల్లో దళితులు చాలాకాలంగా వరి పంటతో పాటు ఇతర పంటలను సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే శ్రీకాళహస్తికి చెందిన లోకేష్ యాదవ్ కు కొందరు రెవెన్యూ అధికారులు లంచం తీసుకుని క్వారీ అనుమతులకు అవసరమైన అనుమతి పత్రం ఇచ్చారని ఆరోపించారు. సాగులో ఉన్న భూములకు ఎలా తవ్వకాల అనుమతులు ఇస్తారని ప్రశ్నిస్తూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్వారీ అనుమతులు పూర్తిగా రద్దు చేసే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని సర్పంచ్ హెచ్చరించారు. అనంతరం దళితులు తహసీల్దార్ శ్రీదేవికు వినతిపత్రం అందజేశారు. దళితులకు సంఘీభావం తెలియజేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా వద్దు...నెల్లూరు జిల్లా ముద్దు

- స్వచ్ఛందంగా తరలివచ్చిన గ్రామస్తులు
- అన్ని పంచాయతీల నుంచి వినతిపత్రాలు తహసిల్దార్‌కి అందుజేత
- నెల్లూరు మాకు అన్ని విధాలుగా అనుకోవడం

ప్రజా భూమి ప్రతినిధి- రాపూరు :
రాపూరు మండలం ను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా అన్ని పంచాయతీల నుండి గ్రామస్తులు తహసిల్దార్ కార్యాలయంకు చేరుకుని వినతి పత్రాలను ఎమ్మార్వో కు అందజేయడం జరిగింది.అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా మొద్దు అనే నినాదంతో కార్యాలయం ఆవరణ మారుమోగింది.ఈ సందర్భంగా శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ రాపూరు వాసులకు అనాదికాలం నుంచి నెల్లూరు జిల్లాతో అనుబంధం ఉన్నందున పెద్దలు ఈ



విషయమును గుర్తుంచుకొని రాపూరు మండలంను నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలన్నారు. అనంతరం మండల ఉపాధ్యక్షుడు మధు రెడ్డి మాట్లాడుతూ రాపూరు మండలం వాసులకు భాష,యాస, ప్రాస ప్రాంతీయతత్వం,బంధు వర్గం తో కూడిన బంధం నెల్లూరు జిల్లాతో ముడిపడి ఉన్నందున రాపూరు ను నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలన్నారు. అనంతరం క్లస్టర్-3 ఇన్చార్జి నల్లవడ్ల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వాసులకు రాపూరు పరిధిలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసిం హస్వామి, కండలేరు జలాశయం భౌగోళిక స్వరూపంతో ముడిపడిఉన్నందున ముందుఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా రాపూరు మండలంను నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలన్నారు.గ్రామస్తులు,టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాపూరు ను నెల్లూరులోనే కొనసాగించాలని కలెక్టర్ కి వినతి



ప్రజాభూమి ప్రతినిధి-రాపూరు:
రాపూరు మండలంను నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలని జిల్లా కలెక్టరేట్ నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో రాపూరు మండల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కార్యక్రమంలో రాపూరు మండల జేఏసీ నాయకులు,మండల కో అప్షన్ సభ్యులు,సయ్యద్ సయిాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు రంగయ్య,బొమ్మిరెడ్డి,రవీంద్ర రెడ్డి, మాలేపాటి,చరణ్ రెడ్డి,సయ్యద్. ముత్తహర్,గుండవోలు ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఉచిత కంటి వైద్య శిబిరం




నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి
నాగలాపురంలోని ఏపీ గ్రామీణ బ్యాంకులో సోమవారం బ్యాంకు మేనేజర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి డాక్టర్ అగర్వాల్ కంటి ఆస్పత్రి మేనేజర్ దొర వేలు, వైద్య నిపుణులు రోగులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. 65 మందికి పరీక్షలు చేయగా 20 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని సూచించారు. బ్యాంకు వారిద్వారా ఉచిత కంటి శిబిరం నిర్వహించడం శుభ పరిణామమని ఖాతాదారులు, కంటి వ్యాధిగ్రస్తులు తెలిపారు.

## సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం

### -చెన్ను తిరుపాల్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - రాపూరు:
పట్టణం పరిధిలో పేరుకుపోతున్న పలు సమస్యలను చెన్ను తిరుపాల్ రెడ్డి అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి గాని,తమ దృష్టికి గాని తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవాని,పంచాయతీ కార్యదర్శి,మధు రెడ్డి,నల్లవడ్ల వెంకటరమణారెడ్డి,అధికారులు,టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి పాదయశో నాయక్‌కు శంకర్ యాదవ్ ఘన సత్కారం





ప్రజాభూమిప్రతినిధి
- తిరుపతి పొలిటికల్
తిరుమల దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి పాదయశో నాయక్ కు అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ యాదవ్ కపిల తీర్థం సమీపంలోని తన ఛాంబర్ వద్ద అత్యంత భవ్యంగా సత్కరించారు. కేంద్రమంత్రి తన కార్యాలయానికి రావడం గర్వకారణమని పేర్కొంటూ, శంకర్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి, గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా యాదవుల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే కేంద్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదవ సమాజ శ్రేయస్సు కోసం కేంద్రం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కూడా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ, రమేష్ యాదవ్, కిరణ్ యాదవ్, చిట్టి యాదవ్, సోము యాదవ్, హరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి(కూరగాయలు) అలంకారణలో శ్రీ మల్లేశ్వర స్వామి.!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డు నందు గల శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో తమిళ కార్తిక సోమవారం సందర్భంగా ఉదయం స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో



పంచామృతాభిషేకం గావించి పుష్పాలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు.సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు డా"ఆర్. శివకుమార్ శర్మ సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించి, శాకాంబరి (కూరగాయలు) అలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అనంతరం ఆలయ ఆవరణంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా రెడ్డివారి పల్లికి చెందిన రూపేష్, అఖిల కుటుంబ సభ్యులు వ్యవహరించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ఉగ్రాణం ఉమాపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కె ఆర్ బి నాట్య మండలిచే రైతులకు అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి- సైదాపురం:
స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం వద్ద సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో కళాజాత నిర్వహణ కె ఆర్ బి రూరల్ మీడియా నాట్య మండలిచే రైతులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నాబార్డ్ వారి సౌజన్యంతో అక్షరాస్యత, కుటుంబ ఆర్థిక అభివృద్ధి,వడ్డీ రేట్లుతో పాటుగా వివిధ రకాల ఋణాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం సునీల్,శివకుమార్,వీరేంద్ర,కుమార్,బాలు మరియు బ్యాంకు,సొసైటీ కార్యాలయ సిబ్బంది,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి స్థానిక కోటా టికెట్లు ఇవ్వాలి!

### టీటీడీ బోర్డుకు, ఈఓకి బీజేపీ నేత నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి - స్థానికుల ఆశలు విన్నపంగా ప్రవేశపెట్టిన నవీన్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి :
వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో తిరుమల తిరుపతి స్థానికులు శ్రీవారిని దర్శించుకోవడం పూర్వం నుంచి ఉన్న అనవాయితీ అని బీజేపీ నేత నవీన్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో టీటీడీ చేసిన మార్పులు చేర్పులతో ప్రస్తుతం పది రోజులపాటు దర్శనం అవకాశం కల్పించినప్పటికీ, స్థానికులకు తగినంత సంఖ్యలో టికెట్లు దొరకడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి ప్రతిరోజూ 5000 స్థానిక కోటా టికెట్లు ఇవ్వాలి వైకుంఠ ఏకాదశి, ద్వాదశిఈ రెండు రోజులకు స్థానికులకు కనీసం 5000 టికెట్లు కేటాయించాలి ఈ టికెట్లు కరెంట్ బుకింగ్ ద్వారా లేదా వారం ముందు మహతి ఆడిటోరియం టీటీడీ పరిపాలన భవనం వద్ద ఇవ్వాలి. మిగిలిన ఎనిమిది రోజులకు రోజుకు 2500 చొప్పున టికెట్లు స్థానికులకు ఇవ్వాలి. టికెట్ల జారీ పూర్తిగా ఆధార్ కార్డు ఆధారంగా పారదర్శకంగా చేపట్టాలి ఈ అంశాలను టీటీడీ ధర్మకర్తల మండలి ఈ నెల 16న జరిగే బోర్డు సమావేశంలో సహృదయంతో పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఆయన ప్రజల తరఫున విజ్ఞప్తి చేశారు. టీటీడీ ప్రస్తుతం భక్తులకు అందుబాటులో ఉంచిన ఆన్‌లైన్ మరియు లక్కీడిప్ టికెట్ విధానం ఎంతో పారదర్శకంగా ఉందని నవీన్ అభిప్రాయపడ్డారు.అయితే కొద్ది నిమిషాల్లో దేశవ్యాప్తంగా లక్షలాది మంది టికెట్లు పొందినా, తిరుపతి స్థానికులకు మాత్రం చాలామందికి అవకాశమంతగా రాలేదని, వారు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ అంశాన్ని ధర్మకర్తల మండలి మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గత ఏడాది జరిగిన పరిస్థితులు పునరావృతం కాకూడదు. గత వైకుంఠ ఏకాదశి సందర్భంగా చోటుచేసుకున్న దుర్ఘటనలను గుర్తుచేస్తూ రద్దీకి అనుగుణంగా అన్నీ శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలి, తిరుమలతో పాటు తిరుపతిలో కూడా టీటీడీ ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు, మంచినీళ్లు, ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి, అని ఆయన సూచించారు వైకుంఠ పర్వదినాల పది రోజులలోనూ ప్రత్యేక స్థానిక కోటా టికెట్ల ద్వారా తిరుపతి వాసులకు శ్రీవారి దర్శన భాగ్యం తప్పకుండా కల్పించాలని నవీన్ కోరుకున్నారు.

## జీవో నెంబర్ 36 వెంటనే అమలుపరచాలి

### - సహకార సంఘాల నెల్లూరు జిల్లా ఉద్యోగుల యూనియన్ ఏ శ్రీనివాసులు

ప్రజాభూమిప్రతినిధి- వెంకటగిరి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ పిలుపుమేరకు తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ పరిధిలోని వెంకటగిరి, లాలాపేట, యాతలూరు, లింగసముద్రం, ఆల్తూరుపాడు, మోపూరు, గొల్లపల్లి, మాధవయ్య పాలెం, దగ్గోలు, దక్కిలి, యాచవారం, నిడిగల్లు, కుందాం, మోపూరు పి ఎస్ సి ఎస్ వారు యొక్క డిమాండ్స్ పై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ వెంకటగిరి బ్రాంచ్ ఏజీఎం/మేనేజర్ ఏ రమేష్ బాబు కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల నెల్లూరు జిల్లా ఉద్యోగుల యూనియన్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ జీ.ఓ.నెం.36 వెంటనే అమలు పరిచి, 2019, 2024 తాలుకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలి. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలి.సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి.ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులందరిని పర్మెనెంట్ చేసి, వారికి కూడ హెచ్.ఆర్ పాలసి అమలు చేయాలి.అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటు పద్దుల నందు ఉంచడం జరిగింది. ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చేయ్యాలి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి .వెంకటేశ్వర్లు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ, ఎన్ ప్రతాప్ జిల్లా ఆర్గనైజర్, బ్రాంచ్ ఆర్గనైజర్ సిద్దేశ్, ముని కృష్ణారెడ్డి , వసంత్ కుమార్, రాజాశేఖర్, ప్రసాదు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తిరుచానూరులో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

### -ప్రతి 15 రోజులకు ఒకసారి ఆరోగ్య సేవలు



ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు
తిరుచానూరులో ప్రభుత్వం చేపట్టిన 104 ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామ ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తూ కొనసాగుతోంది. ఈసారి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి హాజరై వైద్య సేవలను పొందారు. డాక్టర్ ఆర్. సుకన్య ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో గర్భిణీలకు అంటెనేటల్ చెకప్, బీపీ, షుగర్, హీమోగ్లోబిన్, బరువు పరీక్ష, పిల్లల ఆరోగ్య పరీక్షలు, సాధారణ వైద్య సలహాలు అందించారు. శిబిరాన్ని సూపర్వైజర్ కృష్ణప్రియ పర్యవేక్షించగా, సిహెచ్‌ఓ కరిష్మా, ఏఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు టీ. జ్యోతి, ఎస్. జ్యోతి సమన్వయంతో ప్రజలకు సేవలను అందించారు. ప్రతి 15 రోజులకొకసారి జరిగే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులు పర్యవేక్షించబడి, అవసరమైనప్పుడు వెంటనే చికిత్స అందుతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి ఎమ్మెల్యే ఘన స్వాగతం



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలంకు విచ్చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని నాగలాపురం టవర్ క్లాక్ కూడలి వద్ద సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం బాణసంచా వేడుకలు, గజ మాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను ఆప్యాయంగా పలకరిస్తూ తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగలాపురంలోని బజారు వీధి రోడ్డు సమస్యలను తుడా చేర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి, చౌటుపల్లి మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఎస్ఎం సురేష్, టిడిపి పట్టణ యువ నాయకుడు మహేష్, శేఖర్ మొదలి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ముందు చెత్త కుప్పతో చెత్త బండి దర్శనం

- గ్రామానికి డంపింగ్ యార్డ్ లేకపోవడంతో సచివాలయం ముంగిటే చెత్త బండి
- ఎవరు చేసిన పుణ్యమో, ఎవరు చేసిన పాపమో.. సచివాలయానికి చేరిన శాపం



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు
మండలం లోని కారూరు గ్రామ సచివాలయం పరిసరాల్లో డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణ బండినే సచివాలయం ముందు తీసుకొచ్చి పెట్టారు. దీంతో అక్కడికి వచ్చే ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కారూరు గ్రామంలో నెలలుగా చెత్త పారవేయడానికి సరైన స్థలం లేకపోవడంతో గ్రీన్ అంబాసిడర్లు ఇబ్బందులు పడుతున్నారు. చెత్త బండి ఎక్కడైనా ఆపితే గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. దీంతో బాధ్యతలను నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడటంతో సచివాలయం ముందు చెత్త బండినే నిలిపే పరిస్థితి వచ్చిందని తెలిపారు. సచివాలయం వద్ద చెత్త బండి నిలిచిపోవడంతో అక్కడికి వచ్చే పెద్దలు, మహిళలు, విద్యార్థులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామం మొత్తం చెత్త ఈ ముంగిటే చేరుతోంది. ఇది ఏ పరిస్థితి? అని ప్రజలు మండిపడ్డారు. గ్రామానికి తక్షణమే శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలంటూ గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## బాలాజీ రెడ్డి అంత్యక్రియల్లో ఆకర్ష రెడ్డి

### -సునీల్ కుటుంబానికి ధైర్యం చెప్పిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు జ్ఞానాంబ వారి సునీల్ రెడ్డి తండ్రి జ్ఞానాంబ వారి బాలాజీ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కాపున నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు బుజ్జీ మేస్త్రి పాల్గొన్నారు. అనంతరం వారు సునీల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి ధైర్యం చెప్పి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నవారిలో జ్ఞానాంబ వారి మధు రెడ్డి, జ్ఞానాంబ వారి సాయి, వెంకీ, మహీధర, మహమ్మద్, దినేష్, బాలాజీ, బుగ్గ హరి, చైతు, బడా, శేఖర్ తదితరులు ఉన్నారు.

# రుయా కార్మికుల సమస్యల పరిష్కారానికి కై సమ్మె నోటీసు

## సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మెబాట తప్పదు సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే.వేణుగోపాల్



**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి :** తిరుపతి జిల్లా తిరుపతి రుయా ఆసుపత్రిలో పని చేస్తున్నా.. నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని ఏళ్ల నుండి సమస్యలు తీవ్రంగా ఉన్న పదే పదే యాజమాన్యానికి తెలియ జేస్తున్నా పరిష్కరించని నేపథ్యంలో నేడు రుయా సూపరింటెండెంట్ కు కార్మిక శాఖ మంత్రికి, కమిషనర్ ఆఫ్ లేబర్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా కార్మిక శాఖకు సంబంధిత అధికారులకు శాఖలకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు కే.వేణుగోపాల్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.ముని చంద్ర ఏ.నరసింహులు కార్యదర్శి బి.గురవయ్య మాట్లాడుతూ పారిశ్రామిక వివాదాల చట్టం 1947 రూల్ నెంబర్ 71 ప్రకారం సమ్మె నోటీసులు 18 డిమాండ్లతో ప్రధానంగా ఈ సమ్మె నోటీసు తయారు చేసి ఇవ్వడం జరిగిందని యాజమాన్యం సమ్మె నోటీసు ఇచ్చిన 14 రోజుల లోపు కార్మికులను యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి శాంతియుతంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలలోని అతిపెద్ద ఆసుపత్రి దాదాపు 1500 బెడ్ల సామర్థ్యం కలిగి నటువంటి ఆసుపత్రిలో ఎంఎన్ఓ లు ఎఫ్.ఎన్.వో లు దోబీ లు, వాటర్ మెన్లు, బార్బర్లు, స్ట్రక్చర్ బేరర్లు, గార్డెన్లు ఇలా మొత్తం 750 మంది పైచిలుకు కార్మికులు పని చేయాల్సిన చోట కేవలం 83 మంది మాత్రమే పని చేస్తున్నారు. కార్మికుల శ్రమ ను దోచుకుం టున్నారు. విపరీతమైనటువంటి పని భారాన్ని మోపుతున్నారని ఒక్కో కార్మికుడు ఏడూ ఎనిమిది యూనిట్లు పనిచే యాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్మికుల పై పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లల వార్డు లో 250 పడక లు ఉంటే ఒకే ఒక్క ఎస్.ఎన్ వో పోస్ట్ ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లి ఉన్నారని ఇది చిన్న పిల్లలకు ప్రాణ హాని కలిగిస్తుందని అదనపు సిబ్బందిని పెంచాలని ప్రాణాలతో ఉన్న రోగికి అంబులెన్స్ సౌకర్యం ఉంది శవాన్ని ట్రాలీలో ఎఫ్.ఎన్.ఓ తీసుకు రాలేకపోతున్నారు. కాబట్టి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని స్ట్రక్చర్లు ట్రాలీలు రోగులకు సరిపడే విధంగా కేటాయించాలని వార్డులకు ఆపరేషన్ థియేటర్లకు మరియు ఎమర్జెన్సీ వార్డులకు తగినంత స్ట్రక్చర్ బ్యారర్స్ ను నియమించాలని డిమాండ్ చేశారు.పూర్తిగా క్షురకులు లేనందున ఎమ్.ఎన్.ఓ.ఎఫ్.ఎన్.ఓ లు క్షవరం చేస్తున్నారు. దీనిని నివారించి పురుష బార్బర్, స్త్రీల బార్బర్ లను నియమించాలని మార్చురీ నందు పనిచేయుటకు మరియు డెడ్ బాడీలు షిఫ్ట్ చేయుటకు తోటీలు నియమించాలని రేడియో గ్రాఫర్లకు రేడియేషన్ నుంచి సౌకర్యం కల్పించాలని పీడియాట్రిక్ వార్డులో రేడియో గ్రాఫర్లు పెంచాలని ఇలా 18 రకాల డిమాండ్లను సమ్మె నోటీసులో పొందుపరిచి ఇవ్వడం జరిగిందని ఈ సమస్యలను పరిష్కారం చేయని నేపథ్యంలో సమ్మె తప్ప మరో మార్గం లేదని తెలియజేశారు. రేపటి నుంచి కార్మికులందరూ 14 రోజుల పాటు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలుపుతూ విధులు నిర్వహిం చడం జరుగుతుందని 14 రోజుల తర్వాత యాజమాన్యం చర్చించి సమస్యలను పరిష్కరిం చకపోతే సమ్మె బాట పట్టాల్సి వస్తుందని ఆసుపత్రి అత్యవసరమైనటువంటి విభాగం కాబట్టి చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని యాజమా న్యంకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, శివకుమార్, హరికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి..? - జాక్ ఆధ్వర్యంలో ధర్నాలు చిన్నగొట్టిగల్లు



**ప్రజాభూమి ప్రతినిధి - చిన్నగొట్టిగల్లు:** సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘాల ఉద్యోగ యూనియన్ల ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ ఎంప్లాయిస్ యూనియన్ సహకార సంఘాల నాయకులు సీ.ఈ.ఓ లు శ్రీధర్, మహేష్ ల సంయుక్త ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు సహకారం బ్యాంకు నందు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ.వోలు శ్రీధర్ మహేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. సహకార సంఘంలో పని చేస్తున్నా ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమాను కల్పించి ఉద్యోగ సర్వీస్ లో ఉండి మరణిస్తే ఆ కుటుంబానికి ఆధారంగా 20 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీని చేయించాలని కోరారు. 2019 తర్వాత సంఘాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రైతుల చెల్లించిన షేర్ ధనం పై ఆరు శాతం వడ్డీతో చెల్లించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్యాక్ లో ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల నిబంధన కాకుండా నిరవధికంగా..కొనసాగించిన తర్వాత బదిలీలు చేయాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న అసిస్టెంట్ ఎక్సిక్యూటివ్ లేదా క్లర్క్ లను కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీ.ఈ.ఓ పదవులకు వీరిని భర్తీ చేయాలని కోరారు. అసిస్టెంట్ ఎక్స్యూటివ్స్ డి.ఎల్.ఈ సి ద్వారా రిక్రూట్మెంట్ జరగాలని వారు కోరారు. న్యాయ సమ్మతమైన తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీవరత్నం, సూర్య కుమార్, ఆయేషా, మస్తాన్, గిరీష్ కుమార్, ముని జగదీష్ లు పాల్గొన్నారు.

# సంస్కృత యూనివర్సిటీ ఘటనకు బాధ్యులను ఉద్యోగాల నుంచి తొలగించాలి


- విద్యార్థి సంఘాల డిమాండ్ • పోలీసులతో విద్యార్థి నేతల వాగ్వివాదం
- విద్యార్థి సంఘాల ఆందోళన అడ్డుకున్నపోలీసులు





**ప్రజా భూమి ప్రతినిధి , తిరుపతి రూరల్ :** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో జరిగిన ఒక తీవ్రమైన ఘటనపై విద్యార్థి సంఘాలు విశ్వవిద్యాలయాన్ని ముట్టడిం చాయి. విశ్వవిద్యాలయంలోని ఎడ్యుకేషన్ విభాగా నికి చెందిన ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ తమ విభాగంలోని డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినిపై లైంగిక వేధింపులు/దాడి జరిపినట్టుగా ఆరోపణలు వ్యక్తమయ్యాయి. బాధితురాలు గర్భం దాల్చిన తర్వాత టీసీ తీసుకొని తన స్వగ్రామ రాష్ట్రానికి వెళ్లిపోయినట్లు సమాచారం.ఈ సంఘటన వెలుగు లోకి రావడంతో విద్యార్థి సంఘాలు సోమవారం విశ్వవిద్యాలయం గేటు వద్ద భారీగా నిరసనకు దిగాయి. ఆరోపణలపై సమగ్ర, స్వతంత్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.నిరసన సమయంలో విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విద్యార్థి నాయ కులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు అదనపు బలగాలను వినియోగించారు. విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ విద్యార్థినులపై లైంగిక దాడి జరిగితే అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్, శేఖర్ రెడ్డి లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరిని ఉద్యోగాల నుంచి తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై తమకు పని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగే దాకా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. "విద్యార్థుల భద్రత, గౌరవం విశ్వవిద్యాలయాల మొదటి బాధ్యత. లైంగిక దాడిలాంటి తీవ్రమైన ఆరోపణలపై పారదర్శక విచారణ జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలి. ఘటనను దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తే మేము మరింత ఆందోళనలు చేపడతాం' అని హెచ్చరించాయి. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులపై దురుసుగా ప్రవర్తించిన హెడ్ కానిస్టేబుల్ బాలమురళి పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇక విశ్వవిద్యాలయ యాజమాన్యం ఈ ఆరోపణలను గంభీరంగా పరిగణిస్తున్నామని, ప్రాథమిక నివేదిక ఆధారంగా విచారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తదుపరి చర్యలు విచారణపరమైన విషయాలపై ఆధారపడి ఉంటాయని పేర్కొంది.ఈ సంఘటనతో విద్యార్థి సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది. క్యాంపస్‌లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నేతలు డాక్టర్ ఓబుల్ రెడ్డి ,బి చెంగల్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ ,ప్రేమ్ కుమార్, సుందర్ రాజు, శివకుమార్ ,స్వరూప్ కుమార్ ,యశ్వంత్ రెడ్డి ,వినోద్ కుమార్ ,, రఫీ ,ప్రదీప్ కుమార్ ,భాస్కర్ యాదవ్, ఉత్తరాది విజయ్, వినోద్ కుమార్ ,నాగేశ్వరరావు , హరి నాయక్ ,తిరువర్ధన్ రెడ్డి, ఓబులేసు ,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 30న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు.డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 2.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 2.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు తిరిగి 5 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమ తిస్తారు. అదేవిధంగా డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది.ఆంగ్ల నూతన సంవత్సరాది 2026 జనవరి 1న వేకువజామున 1 గంట నుండి 4 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 4 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు, తిరిగి సాయంత్రం 5 నుండి రాత్రి 8.30 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.ఈ రెండు పర్వదినాలను పురస్కరించుకుని టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీతకార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# టీచ్ టూల్ శిక్షణకు శుభారంభం - తొలి రోజు కార్యక్రమంలో ఉన్నతాధికారుల సందర్శన

ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడుకండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు జరుగుతున్న రిఫ్రెష్మెంట్ 'టీచ్ టూల్' శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని గ్రామీణాభివృద్ధి అధికారి, ఓ పుష్పలత అలాగే సమాచార సాంకేతిక విభాగం అధికారి డి శిల్ప సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీచ్ టూల్ సహాయంతో ఉపాధ్యాయులు తమ వృత్తినైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలి అని సూచించారు. బోధన విధానంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ కోర్సు సంచాలకులు ముని సుబ్రహ్మణ్యం అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య పర్యవేక్షణలో సమర్థవంతంగా కొనసాగింది. ఈ శిక్షణలో బి ఎన్ కండ్రిగ, తొట్టంబేడు, వరదయ్యపాలెం మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులులు క్లస్టర్ వనరుల సమన్వయకర్తలు సహా మొత్తం 54 మంది పాల్గొన్నారు.





# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం:** దివ్యాం గులను చిన్న చూపు చూడకూడదని రామచంద్రపురం మండలం ఎంఈఓ జయ వేలు అన్నారు. సోమవారం అంతర్జాతీ య దివ్యాంగుల దినోత్స వంను ది వ్యాంగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం మిట్టూరు ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ జయ వేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ జరుపుకోవాలని ఈ కార్యక్రమం భారీ వర్షాల కారణంగా సోమవారం జరుపుకుంటున్నామన్నారు. పిల్లలు తల్లిదండ్రులకు దేవుడిచ్చిన వరమన్నారు. దివ్యాంగులకు చదువులో 10 మార్కులు వచ్చిన పాస్ అవతారన్నారు. ప్రభుత్వం కూడా దివ్యాంగులకు అనేక ప్రోత్సాహాలు అందిస్తున్నారన్నారు . ఎక్కడ వారిని చిన్నచూపు చూడకుండా బడికి పంపాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివ్యాంగుల తల్లిదండ్రు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :** మండలం లోని నీరువాయి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం మండల అభివృద్ధి అధికారి మహమ్మద్ రఫీ తనిఖీ చేశారు. చిన్నపిల్లలకు కనీస సౌకర్యాలు లేని అద్దె గదుల్లో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుతు న్నామని,దీంతో చిన్నారులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడి టీచర్లు ఎంపీడీఓ కు తెలియజేశారు.అయన స్పందిస్తూ ప్రస్తుతానికి అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్న పిల్లలకు కూర్చోవడానికి ఇబ్బంది లేకుండా టార్పాలిన్, లైట్లు అందిస్తామని తెలిపి, స్థల పరిశీలన చేసి, కొత్త భవనాలను నిర్మించడానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 యుగంధర్ రాజు, నీరువాయి గ్రామ సర్పంచ్ సుగప్రియ వెంకటేశులు,పంచాయతీ కార్యదర్శి బాలాజి, అంగన్వాడీ టీచర్ పరమేశ్వరి పాల్గొన్నారు.

# పిచ్చాటూరు ఎస్ఐగా బి. రాఘవేంద్ర



**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :** పిచ్చాటూరు పోలీస్టేషన్ నూతన ఎస్ఐగా బి. రాఘవేంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ%ైా% ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధి నిర్వహణలో రాజీ లేకుండా ప్రజల భద్రత కోసం కృషి చేస్తానన్నారు. పిచ్చాటూరు మండల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక భద్రతా చర్యలను అమలు చేయనున్నట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైనా భద్రతా సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పిచ్చాటూరులో పనిచేసిన ప్రస్తుత ఎస్ఐ వెంకటేష్ శ్రీకాళహస్తి రూరల్‌కు బదిలీ అయ్యారు.

# కళాత్తురు రైతులకు శ్రీకాళస్తేశ్వరా ఫార్మా ఆగ్రో ప్రొడ్యూస్ వేరు శెనగ పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి, కేవీబీపురం:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం కేవీబీపురం మండలం కళాత్తురు గ్రామంలో సచివాలయం జనసేన టీడీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గోపినాద్ రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ జగదీష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందిలు కూటమి నాయకులు శ్రీకాళస్థిస్వారా ఫార్మా ఆగ్రో ప్రొడ్యూస్ యాజమాన్యం వారి సహకారం తో రైతులు కు వేరుశెనగ విత్తనాలు ఎకరాకి 2 బస్తాలు ఉచితంగా అందించడం జరిగింది.

# కళాత్తురు గ్రామ ప్రజలకు జనసేన థామస్ విజ్ఞప్తి



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం : 09-12-2026 తేదిన ఉదయం 10 గంటలకు గౌరవ శ్రీ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కళాత్తురు గ్రామం వరద బాధితులకు ప్రతి రేషన్ కార్డుకు 10000/- చొప్పున చెక్కు పంపిణీ చేయుట కొరకు మన గ్రామం సచివాలయం దగ్గరికి విచ్చేయున్నారు కాబట్టి ముంపు బాధితులు అందరూ కూడా గ్రామ సచివాలయం ప్రాంతా నికి రేపు 10 గంటలకు చేరుకోవా ల్సిందిగా కోరుతున్న జనసేన పార్టీ కేవీబీపురం మండల అధ్యక్షులు వి థామస్ .

# ఓజీలి రాచపాలెం చెరువులో గుర్తు తెలియని శవం కలకలం

## సిమెంట్ కలర్ టీ షర్ట్, నలుపు ప్యాంటుతో కనిపించిన మగ శవం



ప్రజాభూమి ప్రతినిధి - ఓజీలి : మండలంలోని రాచపాలెం చెరువులో సోమ వారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం వెలుగుచూసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. తేది 09.12.2025 మధ్యాహ్నం 1 గంట సమయంలో ఓజీలి గ్రామ వీఆర్వో కొండూరు వెంకటేశ్వర్లు చెరువు దగ్గర శవం కనిపించిందని సమాచారం వచ్చిన వెంటనే అక్కడికి చేరుకున్నారు. సుమారు 35-45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి సిమెంట్ రంగు టీ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే ఓజీలి పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై కుర్ర శ్రీకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కోణాల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కుర్ర శ్రీకాంత్ ప్రకటించారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, డిసెంబరు 09, 2025






## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- వైసీపీ నుండి పలు కుటుంబాలు టిడిపి లోకి చేరిక
- నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బీటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీ లోకి వలసలు రావడం చూస్తుంటే టిడిపి కి పూర్వ వైభవం వస్తోందని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. సోమవారం స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసీపీ నుండి కలిక నాగార్జున, మల్లె సంటెన్న ల ఆధ్వర్యంలో పలు కుటుంబాలు టిడిపి చేరాయి. వీరికి బీటెక్ రవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం లో ఆగిపోయిన పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన చూసి మరి కొంత మంది చేరుతున్నారన్నారు. స్థానిక సంస్థల్లో విజయమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, తెలుగు యువత మండల అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, రెడ్డి కిషోర్, బాబు, దక్కా రమేష్, శ్రీనివాసులు, మారుతి, జబిబుల్లా పీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

### గడువు దగ్గర... భీమా దూరం

#### – వెబ్‌సైట్ సమస్యలతో ఇరుక్కున్న రైతులు

ప్రజాభూమి తొండూరు:

డిసెంబర్ 15తో ముగియనున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన నమోదు ప్రక్రియ ఇప్పటి వరకు ప్రారంభం కానందుకు రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. పంటలకు భీమా పొందడం ద్వారా ఆర్థిక భద్రతను ఆశించిన రైతులు, నమోదు వెబ్‌సైట్ పనిచేయకపోవడంతో పెద్ద అనిశ్చితి పరిస్థితిలో నిలిచిపోయారు.ప్రతిరోజూ సి ఎస్ సి కేంద్రాలకు వెళ్లినా,"సైట్ ఓపెన్ కావటం లేదు... ఇంకా ప్రక్రియ స్టార్ట్ కాలేదు"అనే సమాధానమే రైతులకు అందుతోంది. దీంతో భీమా గడువు దరిదాపుల్లోకి వస్తున్నప్పటికీ, నమోదు ఒక అడుగు ముందుకు వేయకపోవడం రైతుల ఆగ్రహానికి కారణమైంది.రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ—"పంటల వేసుకున్నాం... కానీ భీమా పొందే పరిస్థితి లేదు. డిసెంబర్ 15 తర్వాత ఏమవుతుందో తెలియదు"అంటున్నారు.ఇక ప్రభుత్వం అధికారులు మాత్రం "నమోదు త్వరలో ప్రారంభమవుతుంది, ఆందోళన అవసరం లేదు" అని హామీలు ఇస్తున్నా, నేలమీద పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. సాంకేతిక లోపాలు ఇంకా సరిచేయకపోవడం వల్ల రైతులు నిరుపాయులను అయ్యారు.రైతు సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తూ—"సాంకేతిక లోపాలు, చివరి నిమిషం ఆత్రుత — ఇవన్నీ రైతుల ఆర్థిక భద్రతను ప్రమాదంలో పడేస్తాయి. భీమా అవకాశం లేకపోతే పంట నష్టాలు రైతులకు భారంగా మారతాయి"అని పేర్కొంటున్నాయి.పంట భీమా నమోదు ఇంకా ప్రారంభం కాకపోవడం, గడువు సమీపిస్తుండడంతో, ఈ సమస్య తక్షణ పరిష్కారానికి ప్రభుత్వాన్ని రైతులు కోరుకుంటున్నారు. గడువు ముగిసేలోగా వెబ్‌సైట్ సమస్యలను సరిచేసి, అందరికీ నమోదు అవకాశం కల్పించాలని రైతులు విజ్ఞప్తి.రైతుల ఆశల— ప్రభుత్వ హామీలు—సాంకేతిక లోపాల మధ్య ఫసల్ భీమా ఈ ఏడాది ప్రమాదంలో పడింది.

## ఓటర్ల మ్యాపింగ్ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

బి ఎల్ ఓ లు బాధ్యతాయుతంగా పనిచేయాలి:ఆర్డీవో చిన్నయ్య

ప్రజాభూమి,పులివెందుల



బిఎల్ వో లు ఓటర్ల మ్యాపింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ చిన్నయ్య హెచ్చరించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 129 పులివెందుల నియోజకవర్గం సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో చిన్నయ్య, తహసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రాముడు లు బూత్ స్థాయి అధికారు లు సూపర్వైజర్లు కు ఎస్.ఐ.ఆర్-2002 మ్యాపింగ్ కు సంబంధించి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఓ లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. 2002 ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా తో తాజా ఓటరు జాబి తాను కంపేర్ చేసుకుని ఓటర్ల జాబితాపై కామన్ గా ఉన్న పేర్లు పక్కన పెట్టాలని అన్నారు. తదుపరి రోజులలో 2002 తర్వాత కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఓటరు వివరాలు క్షేత్ర స్థాయిలో వెరిఫై చేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధి, ప్రస్తుత పోలింగ్



కేంద్రాల పరిధి మ్యాచ్ చేసుకుంటూ ఓటరు జాబితా వెరిఫై చేయాలని, ఈ ప్రక్రియను కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ అంటామని అన్నారు. 2002 లో జరిగిన ఎస్.ఐ.ఆర్ తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నిక ల కమిషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ల మ్యాపింగ్ లో నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓ లపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాపింగ్ 25 శాతం లోపు ఉన్న వాళ్లకు షార్ట్ మెమో లు ఇవ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఫర్ఫెక్ట్ పనిచేయని బిఎల్ఓ లపై చర్యలు తప్ప వన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకట్ రెడ్డి,ఆర్ఐ పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ

### వైసిపి కమిటీల సమావేశాలు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారి పల్లె లో సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందు ల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, వెలమవారిపల్లె నాయకులు రమేష్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, ల ఆధ్వర్యంలో సోమవారం పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచ రణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై వారితో చర్చించా రు.పార్టీని బలోపేతం చేయడం మన ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వం లో అందించిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి విజయం సాధించే విధంగా కృషి చేయాలని వార్డు ప్రజలకు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నూరు భాష సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, దేరంగుల చంద్రమౌళి, గ్రామ పెద్ద శేఖర్ నాయుడు ఫోటో స్టూడియో నాగేంద్ర మోహన్ వైసిపి మహిళా కార్యకర్తలు ,వైసిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

రాయచోటిపిజిఆర్ఎస్ అర్జీలకు సకా లంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదు లను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దాని ని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొ న్నారు. అనంతరం వివిధ సమస్య లతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం



చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులుఓబులవారిపల్లి మండలానికి చెందిన పెంచలయ్య తన కుటుంబానికి వచ్చే దీపం పథకం తన తల్లి పేరు మీద ఉందని దీనిని తన భార్య పేరు మీదకి మార్చవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకు న్నారు. చిట్వేలు మండలానికి చెందిన ఫణీంద్ర రెడ్డి తాను తన భూమిలో పండిన మామిడికాయలను ఒక ప్రైవేటు కంపెనీకి తోలడం జరిగిందని ప్రభు త్వం వారు మామిడి పంటకు ఇచ్చే సబ్సిడీ తనకు అందలేదని సబ్సిడీ నగదును అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకు న్నారు.కొత్తకోట మండలానికి చెందిన అమ్మ జాన్ తన భర్త ఆగస్టు 2024 లో చనిపోయాడని తనకు వితంతు పింఛను రావడంలేదని తన సమస్య పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తాళం వేసిన రైతు భరోసా కేంద్రం

ప్రజాభూమి తొండూరు:

రైతుల చిన్నా–పెద్దా అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు కొన్ని ఊళ్లలో నిజంగా రైతులకు భరోసాగా నిలుస్తున్నా... సంతకొవ్వూరు పంచాయతీ పరిధిలోని కేంద్రం మాత్రం రైతులను ఇబ్బందుల్లో పడేస్తోంది. ఈ కేంద్రం తలుపులు ఎప్పుడు తెరుస్తారో... సిబ్బంది ఎప్పుడు వస్తారో... వస్తే ఎంతసేపు పనిచేస్తారో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది.సంవత్సరంలో అరుదుగా మాత్రమే తెరుచుకునే ఈ కేంద్రం వద్ద రైతులు ప్రతిరోజూ చక్రాలు కొడుతున్నారు.ఫోన్ చేస్తే ఎత్తరు...కేంద్రానికి వెళ్తే తాళం వేయబడి ఉంటుంది...పనులు ఒక్క అడుగు ముందుకుపోకుండా రైతులు తిరుగుతూనే ఉన్నారు.ఫసల్ భీమా నమోదు నుంచి పంట నష్టపరిహారం, సర్టిఫికెట్లు, ధృవీకరణలు—ప్రతి చిన్న పనికీ ఈ కేంద్రంపైనే రైతులు ఆధారపడాల్సి వస్తుంది. కానీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పని చేసుకోవాలంటే పగలు మొత్తం తిరగాల్సిన దుస్థితి."రోజూ సంతకం కోసం వెళ్తున్నాం... కానీ సిబ్బంది ఎప్పుడూ కనిపించరు. ఫోన్ చేసినా స్పందన లేదు. రైతుల పనులు ఎవరి




బాధ్యత? ఇది రైతు భరోసా కేంద్రమా... లేక రైతులను బాధ పెట్టే కేంద్రమా?" అని రైతు కొప్పల అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోని మరికొందరు రైతులు కూడా ఇదే అరుపును వినిపిస్తున్నారు. సిబ్బంది సెలవులో ఉన్నా, కనీసం ప్రత్యామ్నాయ సిబ్బంది నియామకంపై అధికారులు స్పందించకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఉండాల్సిన కేంద్రం... ఇప్పుడేమో రైతులకు మరో తంటాగా మారింది.సంతకొవ్వూరులో రైతుల ఒక్క మాట—"రైతు భరోసా కేంద్రం నిజంగా భరోసా ఇవ్వాలి... కానీ ఇక్కడ తలుపులు కూడా తెరబడడం లేదు!"

## ఆర్మీ జవాన్ సన్మానించిన పుట్లూరు బిజెపి మండల నాయకులు

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోనీ కంది కాపుల గ్రామంలో ఆర్మీకి సెలెక్ట్ కావడంతో వంశీ యాదవ్ ను సన్మానించిన పుట్లూరు బిజెపి నాయకులు, పేద వ్యవసాయ కుటుంబానికి చెందిన గోపాల్ యాదవ్ కుమారుడు వంశీ యాదవ్ అగ్ని వీర్ లో ఆర్మీ జవాన్ గా సెలెక్ట్ కావడం జరిగినది, ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ రక్షణలో జవాన్ పాత్ర చాలా కీలకమైనది అని పదే పదే చెపుతూ ఉంటాడు, అందులో భాగంగానే ఆర్మీ జవాన్లను గౌరవించడం సన్మానించడం బిజెపి పార్టీ విధానము, పేద కుటుంబములో పుట్టి జవాన్ గా సెలెక్ట్ కావడం పుట్లూరు మండలానికి గర్వకారణం అని తెలిపారు ,ఈకార్యక్రమంలో పుట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు గుజ్జూరి సుబ్బరాయుడు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్,పుట్లూరు బిజెపి మండల ఉపాధ్యక్షుడు సత్తారు వెంకట రమణయ్య ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సాంబశివుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కడప హజ్ హౌస్ పెండింగ్ పనులను వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలి


2026 యాత్రకు వెళ్లే హాజీల కోసం మరింత సౌకర్యమైన ఏర్పాట్లు చేయాలి: డైరెక్టర్ మహబూబ్ బాషా

ప్రజాభూమి,పులివెందుల

కడప హౌస్ పెండింగ్ పనులను వేగవంతం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని, 2026 సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్ళబోయే హాజీల కోసం మరింత సౌకర్యంతమైన ఏర్పాట్లు చేయాలని హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ విజయవాడ కార్యాలయంలో, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ షేక్ హసన్ బాషా , సలహా సూచనల మేరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 5వ కమిటీ మీటింగ్ అత్యంత విజయవంతంగా నిర్వహించారు.ఈ సమావేశంలో హజ్ కమిటీ డైరెక్టర్లు జనాబ్ మహబూబ్ బాషా , జనాబ్ మీరా సాహెబ్ , జనాబ్ మీర్జా అబీద్ హుస్సేన్ ,జనాబ్ యన్. బాబా ఫక్రుద్దీన్ , జనాబ్ పఠాన్ ఖాదర్ ఖాన్ , సాహేబా ఎస్. రేష్మా పర్వీన్ , జనాబ్ షేక్ అబ్దుల్ హుస్సేన్ , జనాబా సూరి మన్సూర్ అలీ , జనాబ్ సయ్యద్ షాజి సుల్తాన్ ముసవి , సాహేబా షేక్ జబీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2026 హజ్ యాత్రకు వెళ్లబోయే హాజీల కోసం మరింత సౌకర్యవంతమైన ఏర్పాట్లు ఎలా చేయాలి అన్న అంశంపై చర్చించా రు. 2025 హజ్ సందర్భంగా హాజీలకు ఎదురైన అసౌకర్యాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు ఎలా తీసుకోవాలి, విజయవాడ ఎంబర్కే షన్ పాయింట్‌ను మరింత అభివృద్ధి చేయడం, ప్రతి హాజీకి ప్రభుత్వ సహకారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం వంటి ముఖ్య అంశాలపై వారు చర్చించారు. విజయ వాడ హజ్ హౌస్ స్థలం, భవన నిర్మాణం విషయంలో కూటమి ప్రభుత్వ సహకారాన్ని సాకారం చేసుకోవడంపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే జనాబ్ నసీర్ అహ్మద్ , తమ విలువైన సమయాన్ని కేటాయించి, హజ్ సంబంధిత సమస్యలకు తగిన సూచనలు సలహాలు అందించారు.

## రోడ్డు ప్రమాదం లో సీనియర్ అసిస్టెంట్ కుమారి మృతి





ప్రజాభూమి తొండూరు: తొండూరు మండలపరిదిలోని మదూరు గ్రామస మీప ంలో లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తొండూరు తహసీల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ జి కుమారి అక్కడికి అక్కడే మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎస్ ఐ హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతి చెందడం పట్ల కార్యాలయ సిబ్బంది కన్నీటి పర్యంత మయ్యారు.

## మన టిడిపి యాప్ టాపర్లు మండ్ల రామాంజనేయులు బలే పెద్ద రెడ్డయ్యయాదవ్ ను ఘనంగా సన్మానించిన మండల తెదేపా అధ్యక్షుడు మదన్మోహన్

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

లక్కిరెడ్డిపల్లి న్యూస్ తెలుగుదేశం పార్టీ ఆప్ మన టీడీపీ లో వినియోగంలో పార్టీ నుంచి వచ్చే సందేశాలను ను ఎప్పటికప్పుడు సోషల్ మాధ్యమాల్లో ఫేస్బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ సామాజిక మాధ్యమాల్లో మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ ప్రజలకు చేరవేస్తూ రాష్ట్రస్థాయిలో మన టిడిపి యాప్ లో టాపర్ లుగా నిలిచిన అంతేకాకుండా మై టిడిపి ఆప్ లో డోర్ టు డోర్ ప్రోగ్రాం లో100%చేసి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మండ్ల రామాంజనేయులు మరియు బాలే పెద్ద రెడ్డి యాదవ్ లు టీడీపీ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు యనమల మదన్మోహన్ దృశ్యాలవతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు పెద్దారెడ్డయ్య యాదవ్ లు ను ఉద్దేశించి మదన్ మోహన్ మాట్లాడుతూ ఇద్దరు టిడిపి కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, పార్టీలో సీనియర్ నాయకులు గా ఎదిగారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో వారి తమ్ముడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తో అదేవిధంగా మరియు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో క్రమశిక్షణ గల విలువలతో




మెలుగుతున్నారని అన్నారుసన్మాన కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్, క్లస్టర్ ఇంచార్జ్ శంఖారాపు జయరాం ,సర్పంచ్ లక్ష్మీనారాయణ, కేశవయ్య, బత్తిన దేవేంద్ర రెడ్డి, యాగంటి సుధీర్ కుమార్, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత పకీరయ్య, శివ మోహన్ నాయుడు, అబ్దుల్ రజాక్ , ఆవులు కుంట రమణ, తుమ్మల శ్రీధర్,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు,.

## వైసిపి పార్టీ సంస్థాగత బలోపేత లక్ష్యంగా ముందుకెళ్లాలి

గ్రామ అనుబంధ విభాగ కమిటీల సమావేశం

ప్రజాభూమి,పులివెందుల



వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి గ్రామ అనుబంధ విభా గాల కమిటీ పర్యవేక్షణ సోమవారం పులివెందుల మండలం కణం పల్లె గ్రామంలో వైకాపా కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి , దశరథ నాయక్, నాయకుల, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపే తం చేయడం, రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవ డం, వివిధ కార్యక్రమాలపై చర్చించడం వంటి అంశాలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీలను కూడా వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**కోలంకలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సుభాష్ శ్రీకారం.**





**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం/కాజులూరు**

దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం కోలంక గ్రామంలో సోమవారం పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం కోసం ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన 5 ట్రాక్టర్లు, ట్రక్కులు మంత్రి స్వయంగా ప్రారంభించి ఆయా పంచాయతీలకు అందజేశారు. మండలంలోని కోలంక, శీల, మంజేరు, కుయ్యేరు, దుగ్గుదూరు గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు అందజేశారు. రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు త్వరలో మంజూరు కానున్నాయని పేర్కొన్నారు.

**రూ. 85 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

కోలంక గ్రామంలో ఆర్ అండ్ బి పరిధిలో ద్రాక్షారామం -యానాం రోడ్డు రూ. 85 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించిన త్రాగునీరు పైపులైను, పంపు హౌస్, అలాగే రూ.2.80 లక్షలుతో ఏర్పాటుచేసిన త్రీఫేస్ ట్రాన్సాఫార్మర్ ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో లు చక్రపాణి, ఎం సత్యనారాయణ మూర్తి, కాజులూరు జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి, సర్పంచ్ గుబ్బల మౌనిక నాగరాజు, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, వినకోటి కిరణ్, జనా వరప్రసాద్, కొల్లు రాంబాబు, పాలిక సూరి బాబు, మేడిశెట్టి శంకర కృష్ణ, దూడల రామ గంగాధరరావు,బొండా ఫణీశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పద్మ రూప, ఆర్ అండ్ బి ఏ ఈ ప్రసన్న, ఎలక్ట్రికల్ ఏఈ వీర్రెడ్డి, డీసీలు విజయ గోపాల్ బాబు, లాకాని కృష చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## చలిమంట వలన గాయపడిన బాలికకు కూటమినేతల ఆర్థిక సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**



చలిమంట వలన గాయపడిన బాలికకు కూటమినేతలు ఆర్థిక సహాయం అందించే ఆదుకున్నారు.మండలంలోని అంతర్వేది గూడెంకు చెందిన కొమరం పుల్లారావు కుమార్తె కొమరం తన్వి(7) ఆదివారం చలిమంట కాగుతూ, ప్రమాదవశాత్తు శరీరానికి మంటలు అంటుకొని గాయాల పాలయ్యింది. సమాచారం తెలుసుకున్న నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిఎస్ఎన్.నాయుడు, ఉపాధ్యక్షుడు తీగల గోపాలకృష్ణ (గోపి), కైకాల సూరిబాబు, తదితర కూటమి నేతలు సోమవారం బాధితురాలికి తక్షణ వైద్య సహాయంగా రూ. 5000 నగదు అందించారు. సంఘటనపై స్పందించిన పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు బాధిత బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలికకు మెరుగైన వైద్యం అందించవలసిందిగా జంగారెడ్డిగూడెం సాయిస్ఫూర్తి హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**6నెలల పాటు కృష్ణా కెనాల్ మూసివేయడం**

## ప్రజలు పడే ఇబ్బందులు గమనించండి

-ఏలూరు జాయింట్ కలెక్టర్ ను కోరిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

పెదపాడు, ఏలూరు రూరల్ మండల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడతారు...కావున వారికి పోలవరం రైట్ మెన్ కెనాల్ నుంచి నీరు అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి: జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఏలూరులోని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ్కి వినతిపత్రం అందజేశారు. కృష్ణ ఏలూరు కాలువ 12 కిలోమీటర్ల వద్ద యుటీ నిర్మాణం నిమిత్తం, జూన్ నెల వరకు దాదాపు ఆరు నెలల పాటు కృష్ణ కాలువను కటివేయడం జరుగుతుందని జరిగిన నీటిపారుదల శాఖ అధికారులు సమావేశంలో తెలిసిందని, ఈ విధంగా జరగడం ద్వారా పెదపాడు, ఏలూరు రూరల్ మండల ప్రజల నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని, కావున అందుకు ప్రత్యామ్నాయంగా పోలవరం రైట్ మెన్ కెనాల్ నుంచి నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరుతూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వినతిపత్రం అందజేశారు.

## కేరళ తరహా టూరిజంలా కోనసీమ అభివృద్ధి చెందాలి

- పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి.
- నభూతో నభవిష్యత్ అన్నట్లుగా సంక్రాంతి సంబరాలు.
- సంక్రాంతికి జరగనున్న డ్రాగన్ పడవ పోటీల బ్రోచర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.








**ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం - కేరళ తరహాలో కోనసీమ కూడా టూరిజం పరంగా అభివృద్ధి చెందాలని, అందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. లొల్ల లాకుల వద్ద సోమవారం సంక్రాంతికి నిర్వహించనున్న డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలకు సంబంధించిన బ్రోచర్, పోస్టర్, లోగోల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఆర్డివో పి శ్రీకర్, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి తదితరులతో కల్సి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లొల్ల లాకుల వద్ద ఆత్రేయపురం తాడిపూడి వంతెన వద్ద గత సంవత్సరం కంటే మిన్నగా డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు, రంగవల్లుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ డ్రాగన్ పడవల పోటీలు నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా జరగనున్నాయని తెలిపారు. ఇందుకోసం కంపెనీని సైతం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం జరిగిన డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు అందరినీ ఆకర్షించాయని, పర్యాటకులను ఆకట్టుకున్నాయన్నారు. వాటిని మించేలా ఈ ఏడాది జాతీయస్థాయిలో డ్రాగన్ పడవల పోటీలు జరపాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్న రీతిలో, ఈ ప్రాంతం అంతా టూరిజం పరంగా అభివృద్ధి చెందే విధంగా వాడపల్లి వెంకన్న కొలువుదీరిన ఈ ప్రాంతంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట పెద్ద ఎత్తున నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు అందించడానికి ఆలోచన చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ కూడా ప్రత్యేకంగా శ్రద్ధ పెడుతున్నారన్నారు. ప్రభుత్వం, స్పాన్సర్స్ సహకారంతో స్థానికంగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం పూతరేకులు, మామిడి తాండ్ర, బొబ్బట్లు కండ్రిగ కోవా, నార్కెడ్ మిల్లి పచ్చళ్ళు మొదలైన వాటితో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. వాటన్నిటికీ విస్తృతమైన మార్కెటింగ్ లభించడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రాంతం టూరిజం పరంగా కేరళ తరహాలో అభివృద్ధి చెందడానికి ఈ డ్రాగన్ పడవల పోటీలు దోహదం చేస్తాయని తెలియజేశారు. అనంతరం బ్రోచర్, లోగోలను ఆవిష్కరించి, పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి డి ఈ రాజేంద్రప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ వై వి వి వి ఆన్ కుమార్, హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగుమళ్ళ శ్రీనివాస్, కెనాల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వెంకటేశ్వరరావు, సిఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎమ్మార్వో టీఆర్ రాజేశ్వరరావు, ఎస్సై రాము, ఎఫ్డిఓ దేవిద్రాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం, కుసంపూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్‌గా ముత్యాల రామారావు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**




పాలకొల్లుకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ముత్యాల రామారావు లయన్స్ 316డి (కృష్ణా) జిల్లాలో 2024-25 సంవత్సరానికి 'లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్'గా ఎంపికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో 2024-25 లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ గద్దె శేషగిరి ఈ అవార్డ్ ని రామారావుకి అందజేసారు. ఈ అవార్డ్ తో పాటు రామారావుకి 'ఇంటర్నేషనల్ ప్రెసిడెన్షియల్ మెడల్' కూడా లభించింది. ఈ మెడల్ ని జిల్లా గవర్నర్ లయన్ వి.వి.పి.ఎస్. ఆంజనేయులు సమక్షంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డి. సుభాష్ బాబు రామారావుకి అందజేసారు. 'రత్న ప్రింటింగ్ వర్క్స్' అధినేతగా పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు చిరపరిచితులైన రామారావు గత 28 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ లో వివిధ హెూదాలలో సేవలందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక అవార్డులు అందుకొన్నారు. పాత్రికేయ జీవితం నేపథ్యంగా ఉన్న రామారావు లయన్స్ క్లబ్స్ 'జిల్లా గవర్నర్స్ న్యూస్ లెటర్' ఎడిటర్‌గా రెండుసార్లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఎడిటర్ అవార్డ్ పొందారు. 'మోస్ట్ కమిటెడ్ లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్' వంటి ప్రతిష్టాత్మక అవార్డులు పొందారు. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ 'జిల్లా శెక్రటరీ'గా ఎంపికయ్యారు. ముత్యాల రామారావు లయన్స్ క్లబ్ లోనే కాక 'మానవత' స్వచ్ఛంద సేవాసంస్థ కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొంటూ, పాలకొల్లు మండల శాఖ కన్వీనర్ వ్యవహరిస్తున్నారు

## పేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ సాయం

**38మందికి 15.50 లక్షలు చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు.**

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పేద,మధ్యతరగతి వర్గాలకు వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర జలవనుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన 38 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 15.50 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఏ ఒక్కరికి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. జగన్ పాలనలో అవృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**




కోనసీమ జిల్లాలోని సాంఘి క సంక్షేమ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ తీరుపట్ల ఏ ఒక్క ఫిర్యాదు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు సాంఘిక సంక్షేమ బీసీ సంక్షేమ వసతి గృహ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల నిర్వహణ తీరుపట్ల ఆ పిల్లల ఆరోగ్య భద్రత సురక్షిత త్రాగునీరు మౌలిక వసతులు కల్పన పారిశుధ్యం, హెల్త్ ఇన్సూ రెన్స్ వంట పాత్రల సరఫరా కిచెన్ గార్డెన్స్ నిర్వహణ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వసతి సంక్షేమ హాస్టళ్ల పరిధిలోని పంచాయతీ రాజ్ లేదా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఒక పారిశుద్ధ్య కార్మికుడ్ని పొరుగు సేవలు విధానంలో ఒక్కొక్క హాస్టళ్లకు నియమించడం జరుగుతుందన్నారు. హాస్టల్లో నిర్వహిస్తున్న 18 రిజిస్టర్లు ప్రాపర్ గా నిర్వహించాలని స్టాక్ రిజిస్టర్ అనేది అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని ఎక్కడా వ్యత్యాసాలు లేకుండా నిర్వహించాలన్నారు. వసతి గృహాలను ఐజినిక్ కండిషన్స్ లో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు సిబ్బందికి ముఖ ఆధారిత హాజరు వేయించాలన్నారు. నాలుగో తరగతి ఉద్యోగులు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా జాగ్రత్తలు వహించాలన్నారు.విద్యార్థినీ విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పన ఆరోగ్య పరిరక్షణ హెల్త్ ఇన్సూరెన్స్ అమలు ఫిర్యాదులు రాకుండా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు వసతి గృహాలలో విద్యార్థినీ-విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, హెల్త్ ఇన్సూరెన్స్ అమలు, ఫిర్యాదుల నివారణపై సమగ్ర సమీక్షా సమావేశం జరగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

**సమావేశం ప్రధాన అంశాలు**

పాఠశాలలు, వసతిగృహాలలో భవనాల దురుస్థితి, తాగునీరు, మరుగుదొడ్లు, లైటింగ్, బెడ్స్, ఫ్యాన్స్, స్టడీ టేబుల్‌లు, చదువుకోడానికి గది వంటి మౌలిక సదుపాయాల స్థితిని సమీక్షించి, లోపాలుంటే వెంటనే అంచనా వేసి టెండర్లు పిలిచి మరమ్మతులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థుల భోజన నాణ్యత, మెను అమలు, కిచెన్ హైజీన్, నిల్వ గదుల శుభ్రత, తినే నీటి సురక్షిత పరీక్షలపై రెగ్యులర్ ఇన్స్పెక్షన్లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

**ఆరోగ్య పరిరక్షణ, హెల్త్ ఇన్సూరెన్స్**

ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, వసతిగృహానికి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో లింకేజ్ ఏర్పాటు చేసి, నెలకు ఒక్కసారి హెల్త్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య తనిఖీలు, అనీమియా స్క్రీనింగ్, డెంటల్, ఐ చెకప్‌లను నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న ఆరోగ్య బీమా పథకాల కింద అన్ని విద్యార్థులను తప్పనిసరిగా నమోదు చేసి, హెల్త్ కార్డులు పంపిణీ పూర్తి చేసి, అత్యవసర చికిత్స అవసరమైన సందర్భల్లో వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులు తెలిపారని ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు.

**ఫిర్యాదుల నివారణ, పర్యవేక్షణ**

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బందికి పారదర్శక ఫిర్యాదు వ్యవస్థ (కాంప్లైంట్ రిజిస్టర్, హెల్ప్‌లైన్ నంబర్, సూచన పెట్టె) ఏర్పాటు చేసి, వచ్చిన ప్రతి ఫిర్యాదును వారానికి ఒకసారి సమీక్షించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో అకడమిక్, వసతి, ఆహారం, భద్రత, లింగసంబంధ వివక్ష, వేధింపుల వంటి అంశాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం కనబడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం మరింత బలపడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కోటిసంతకాల ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

పోలవరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

రాష్ట్రంలో వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతమైనట్లు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు తెలిపారు. బుట్టాయగూడెంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం కోటిసంతకాల ముగింపు కార్యక్రమాన్ని విజవంతం చెయ్యాలని పిలుపునిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెల్లం బాలరాజు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటిసంతకాల కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలో 7మండల నాయకులూ, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి విజవంతం చేసారు అని అన్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు కొయ్యలగూడెంలో భారీ ర్యాలీ, ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ కనీ విని ఎరుగని రీతిలో విజయవంతం కావాలని, ఏడు మండలాల నాయకుల, కార్యకర్తలు, ప్రజా,ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకుల ప్రతి ఒకరు పాల్గోని, కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని బాలరాజు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు కుంభాకార దర్పణం ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి



రోడ్డు ప్రమాదాల నివారణకు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆదేశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.పెదవేగి ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదవేగి పరిధి లోని ప్రమాదకర ప్రాంతమైన రాట్నాలకుంట మలుపు వద్ద కుంభాకార అద్దాలను ఏర్పాటు చేశారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ యొక్క ఆదేశాలపై మేరకు, పెదవేగి పోలీసులు రోడ్డు భద్రత మెరుగుదల దిశగా కీలక చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణ కొరకు కుంభాకార అద్దాల ఏర్పాటు ప్రమాదాలు ఎక్కు వగా జరిగే అవకాశం ఉన్న రాట్నాలకుంట మలుపు వద్ద వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలను సులభంగా చూసేందుకు వీలుగా ఈ కుంభాకార అద్దాలను అమర్చినట్టు తెలిపారు.ఈ సందర్భంగా పెదవేగి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ అద్దాలు, మలుపు లలో డ్రైవర్ల దృష్టి పరిధిని పెంచి, వేగంగా వస్తున్న వాహనాలను అంచనా వేయడానికి సహాయ పడతాయి. తద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు.జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాలపై ప్రజల భద్రతకు, రోడ్డు ప్రమాదాల నివారణకు నిరంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాహనదారులు కూడా తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు.

## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం నాడు స్థానిక పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల డిసెంబర్ 12, 13, 14 తేదీలలో తిరుపతిలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభల్లో విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు మరియు శ్రీకాంత్ కోరారు. అలాగే ఈ సందర్భంగా సిద్దు శ్రీకాంత్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక విద్యా సమస్యలు ఉన్నాయని ఈ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్ ఈ పి నూతన విద్యా విధానం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయారని అన్నారు. అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెయ్యాలని, మెడికల్ విద్యార్థులకు గవర్నమెంట్ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని, హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని నిరుద్యోగ యువతలకు ఉద్యోగాలు కల్పించాలని ఇంకా మరెన్నో సమస్యలు మీద రేపు జరగబోయే రాష్ట్ర మహాసభల్లో జిల్లాల వారీగా చర్చలు జరిపి విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అలాగే విద్యా సమస్యలపైన ఒక నివేదిక తీసుకువచ్చి ఈ కేంద్ర ప్రభుత్వంపై అలాగే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యా సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలను విద్యార్థులందరూ ఐక్యంగా కలిసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పిఠాపురం మండల నాయకులు జాన్, రాము, సాయి లక్ష్మి, సిరి మరియు జిల్లా ఎస్ ఎఫ్ ఐ మెంబర్ వడ్డీ కాసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగులకు మేలైన సేవలు అందించండి

### నూతన సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్యకి శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



పెద శంకర్ల పూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాని ప్రత్తిపాడు సి హెచ్ సి నూతన సూపరింటెండెంట్ ఏ.సౌమ్య సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఓర్పుల సత్యప్రభ మాట్లాడుతూ డాక్టర్ సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపి,రోగులకు మేలైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో డాక్టర్లు మందులు ఉండేటట్లుగా చర్యలు చేపట్టాల న్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి హెచ్ సి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని డాక్టర్ సౌమ్య తో మాట్లాడు తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్. ఏ సౌమ్య కి శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ( జేఏసీ) పిలుపు మేరకు సోమవారం జిల్లా సహకార బ్యాంకు బ్రాంచ్ వద్ద ధర్నా చెయ్యడం జరిగిందని సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రామ చంద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దీర్ఘ కాలంగా ఉన్న ఉద్యోగుల సమస్యపై సుదీర్ఘ పోరాటం చేస్తున్నాం. అయినా ప్రభుత్వాలు మారినా కూడా మా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉంది. విధి నిర్వహ కోసం రాత్రి, పగలు కష్టపడ్డా ఆరోగ్యాలు దిబ్బ తిన్నా, రైతు కి అందుబాటులో ఉంటున్నాము. అయినా మా మొర ఎవ్వరూ అలకించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక సమస్యలైన 1) జీ ఓ నెంబర్ 36 ప్రకారం వేతన సవరణ, 2 ) గ్రాట్యుటీ చట్టప్రకారం అమలు చేయాలని కోరడం, 3) ఉద్యోగుల వయోపరిమితి 62 సం కి పెంపు చేయాలని కోరడం,4) 2019 తరువాత నియమించిన సిబ్బందిను పర్మినెంట్ చేయాలని కోరడం తదితర అంశాలపై ఆందోళన చేస్తున్నాం, కావున ప్రభుత్వం రాష్ట్ర సహకార బ్యాంక్ ( అప్కాబ్) వారు కరుణించాలి కోరుచు న్నామని అయన కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రామచంద్రరావు, పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించిన స్కూల్ యాజమాన్యం

-శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిగత భద్రత అవసరమని , బాలికల భద్రతకు కనీస రక్షణ కరువైందని, అందుకే ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నట్టు శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కడియాల వెంకట్ తెలిపారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి విజయం సాదించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందన సభ సోమవారం నిర్వహించారు. తెలంగాణ పరిధిలోని ఖమ్మం జిల్లా కేంద్రంలో సుమన్ చోట కాన్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో విజయం సాధించిన ఎనిమిదో తరగతి విద్యార్థిని సాయి అనన్య బ్లాక్ బెల్ట్ సాధించి రికార్డ్ నెలకొల్పిందన్నారు. అల్లూరిసీతారామరాజు జిల్లాలో మొదట బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థిగా నిలిచిందన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని దీప్తి బ్రౌన్ బెల్టు, మూడో తరగతి విద్యార్థి రోహిత్ గ్రీన్ బెల్ట్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మల్లిక , శ్రీనివాసరావు , జయంతి, వాసవి , శివాని, శ్రీనివాస్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించిన ప్రేమ దయా కరుణావంటి శాంతి సందేశాలు మానవాళికి ఎంతో మార్గదర్శకం...

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల ఐక్య క్రిస్మస్ వేడుక కి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు ప్రపంచానికి అందించిన ప్రేమ, దయ, కరుణ వంటి శాశ్వత సందేశాలు మానవాళికి మార్గదర్శకాలాన్నారు. యేసు క్రీస్తు బోధనలను ఆచరిస్తూ సమాజంలో శాంతి సౌభ్రావతత్వం ఐక్యమత్యం ప్రజలల్లో చిగురించాలని పిలుపు నిచ్చారు.

తన భర్త రాజా జీసస్ భక్తుడిగా సమాజానికి ఎంతో సేవ చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసారు.ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరికీ జీసస్ ఆశీర్వాదాలు కలగాలని అనుదిన ప్రార్ధన లో దైవజనులు ప్రార్ధన చేయమని ఆమె అభ్యర్థించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లోని క్రైస్తవ సోదరులకు ఎల్లప్పుడూ తాను తన వెనుక ఉన్నా నాయకులు ఎప్పుడు అండగా ఉంటామనే హామీఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ భరోసా ఇచ్చారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులకు అందని పెన్షన్



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన అర్హులైన కొంత మంది పెన్షన్ లకు దరఖాస్తులు చెసుకున్నప్పటికి వారికి పింఛన్ మంజూరు కాలేదని పెద్దేవం సర్పంచ్ తీగిరి పల్లి వెంకట్రావు, ఉపసర్పంచ్, వైకా నాయకులు తోట రామకృష్ణ లు జిల్లా కలెక్టర్ కు పి.జి.ఆర్.ఎస్ లో పిర్యాదు చేసారు. గత 20 నెలల నుంచి పెన్షన్లు ఆన్లైన్ ఐ ఉన్నప్పటికీ తమ గ్రామానికి చెందిన 19 మంది పెన్షన్ ల కోసం నేటికి ఎదురు చూస్తూనే ఉన్నారని నాయకులు తోట రామకృష్ణ పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ ద్వారా రాజమండ్రిలో కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేసి, వివరించారు.

# మత్స్యశాఖ అధికారులపై విచారణ చేయాలి

- నదిలో వదిలి పెట్టాల్సిన చేప పిల్లలు ఏమయ్యాయి..?
- తూతూ మంత్రంగా 28 వేలు చేప పిల్లలు వదిలిపెట్టి 52 లక్షల చేప పిల్లలకు బిల్లు పెట్టుకున్న మత్స్యశాఖ అధికారులు..
- ఇదేంటని అడిగిన మత్స్యకారులపై అధికారులు బెదిరింపులు
- ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలోనే మత్స్యశాఖ అధికారులు కుంభకోణం
- కుంభకోణం పై జిల్లా కలెక్టర్ కు, శాఖ కమిషనర్ కు ధవలేశ్వరం మత్స్యకారులు ఫిర్యాదు



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

ప్రతి సంవత్సరం గోదావరి నదిలో చేపల వేట నిషేధం కాలంలో జిల్లా మత్స్య శాఖ అధికారులు చేప పిల్లలను( సీడ్) ను వదిలిన వ్యవహారంలో జిల్లా మత్స్య శాఖ అధికారుల కుంభకోణం ఆలస్యంగా బయటపడింది. గోదావరి నదిలో చేపల వేట జీవనాధారంగా సుమారు 600 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈ మేరకు ధవలేశ్వరం ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ మత్స్యకారులు గత వారం రోజులుగా ఆందోళన బాట పట్టారు. సోమవారం మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షుడు కె.ఇమాన్యుల్ మీడియా సమావేశం లో మాట్లాడుతూ, ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా గత నెల 26వ తేదీన గోదావరి నదిలో ధవలేశ్వరం బ్యారేజీ వద్ద జిల్లా మత్స్యశాఖ అధికారులు లక్ష్యం మేరకు 52 లక్షల చేప పిల్లల (సీడు)ను గోదావరి నదిలో వదలాల్సి ఉందన్నారు. అయితే ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో నామమాత్రంగా కేవలం 28 వేల నుండి 30 వేలు మాత్రమే నదిలో వదిలారని ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారులు సుమారు రూ. 30 లక్షల వరకు ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని, పైగా తమ సంతకాలను ఫోర్జరీ చేసి శాఖ ఉన్నతాధికారులకు పైలు పంపించారని ఆయన ఆరోపించారు. ఇదేంటని అడిగిన మత్స్య కారులైన తమపై శాఖ అధికారులు, ముఖ్యంగా ఎఫ్ డి ఓ గణేష్ బెదిరింపులకు దాడులకు దిగుతున్నారని వాపోయారు. చేప పిల్లల కుంభకోణం పైన, అధికారుల దౌర్జన్యం పై జిల్లా కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ లోను, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి, రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని ప్రభుత్వ ఉన్నత అధికారులు విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేప పిల్లల సీడును కడియం మత్స్య శాఖ నర్సరీ నుంచి తీసుకువచ్చని ఆ కేంద్రం దాదాపు శిథిలావస్థకు వచ్చిందని, ఆ కేంద్రానికి 52 లక్షల సీడ్ ను ఉత్పత్తి సామర్థ్యం లేదన్నారు.ఈ సమావేశంలో సభ్యులు మెరుగు సత్తిబాబు మెరుగు సత్తిబాబు, సికోటి కామేశ్వరరావు , కే. హరిప్రసాద్, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామగ్గిరి రామాలయాన్ని సందర్శించిన

## ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

శబరి గోదావరి సంఘమ తీరాన శ్రీరామగిరి గ్రామం వద్ద వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద ఈనెల 30వ తారీఖున జరగనున్న ఏర్పాట్లు, తెప్పోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సోమవారం రామాలయాన్ని, తెప్పోత్సవం జరిగే గోదావరి రేవును సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ పెందుర్తి సుదర్శన్ రావు మాట్లాడుతూ ఈ ఏడాది ముక్కోటి ఏకాదశీ మహోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజల సహకారంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. తెప్పోత్సవం కోసం గోదావరి వద్ద భద్రతా చర్యలు, దీపాలంకరణ, భక్తుల రాకపోకలకు అవసరమైన సదుపాయాలను పరిశీలించి తక్షణమే చర్యలు చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పురుషోత్తమాచార్యులు, గ్రామ పెద్దలు కమ్మ చిచ్చు సత్యనారాయణ, గుండేపూడి లక్ష్మణరావు, దేవాలయ పర్యవేక్షకులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎస్.టి.యు నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఎస్.టి.యు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎస్.టి.యు పూర్వపు అధ్యక్షురాలు జే.డి సునీత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో అధ్యక్షుని గా యూ.రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బి.బుచ్చిబాబు, ఆర్థిక కార్యదర్శిగా ఈ.సత్య నారాయణ, అసోసియేటెడ్ అధ్యక్షునిగా ఎం.రఘురామ్, మహిళ కార్యదర్శులు గా కాత్యాయని, రేవతి, నాగ జ్యోతి, జిల్లా కౌన్సిలర్లుగా జె.డి.సునీత, చెల్లాజి రావ్, జి.రామ కృష్ణ, నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు జె.డేనియల్ బాబు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసారు.

## కిమ్స్ హాస్పిటల్‌లో రాంబాబుని పరామర్శించిన మాజీ మంత్రి విశ్వరూప్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఆక్సిడెంట్ అయ్యి కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కాట్రూ రాంబాబు ని పరామర్శించి డాక్టర్స్ తో కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ,అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మరియు రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు ,నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కాట్రు చంద్రమోహన్ , తదితరులున్నారు.

## పాస్టర్ బి.శామ్యూల్ బాలిపిల్లి రాంబాబు ఆధ్వర్యంలో పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు నందు క్రైస్ట్ ఎవాంజెలికల్ లూథర్న్ మినిస్ట్రీస్ లూథర్న్ బైబిల్ శిక్షణ కళాశాల గుంటూరు పాస్టర్ బి.శామ్యూల్ బి. కుమార్ బాలిపిల్లి రాంబాబు ఆధ్వర్యంలో పేదలకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం.ఈ సందర్భంగా జనసేన నాయకులు బాలపల్లి రాంబాబు మాట్లాడుతూ జగ్గయ్య చెరువులో క్రైస్ట్ ఎవాంజెలికల్ లూథర్న్ మినిస్ట్రీస్ లూథర్న్ బైబిల్ శిక్షణ కళాశాలలో సుమారు 100 మంది పేదవాళ్లకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు కేజీ పామాయిల్ అందించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్ట్ ఎవాంజెలికల్ లూథర్న్ మినిస్ట్రీస్,లూథర్న్ బైబిల్ శిక్షణ కళాశాల,పిఠాపురం మహారాజు వారసులు రామ రత్న కుమార్,వార్డు కౌన్సెలర్ రవి,బాలపల్లి రాంబాబు, సంఘ కాపరులు సంఘ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ ఆకుమడులకు నీటి లభ్యతపై రైతులను కలిసిన డెల్టా చైర్మన్ మురాలశెట్టి



**ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ , ఎండపల్లి గ్రామాలలో రబీ పంటకు ఆకుమడులు సిద్ధం చేసుకుంటున్న రైతులను కలిసి నీటి లభ్యత తెలుసుకుని, వంతులవారి నీటి వినియోగంలో పలు సూచనలు అందిచారు. నీటి సరఫరా పెంచాలని మదపురం , కొత్తపల్లి , కొమరగిరి గ్రామల రైతులు తెలియచేయగా సంభందిత నీటి సంగం అధ్యక్షులతో చర్చించి, నీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చిత్రాడ నీటిసంగం అధ్యక్షులు బసవ సత్తిబాబు , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చిత్రాడ జనసేన నాయకులు దేసినీడి సతీష్, ఎండపల్లి నీటిసంగం మెంబర్లు జనసేన నాయకులు గుండ్ర జగ్గారావు, మత్సా శ్రీనివాసరావు గుండ్ర కిశోర్ గుండ్ర బాబ్జి రైతులు పాల్గున్నారు. రైతులు నీటి అవసరాలకు పిఠాపురం ఈస్టర్న్ డెల్టా చైర్మన్ కార్యాలయం ఏ సమయంలో అయినా సంప్రదించవచ్చు అని తెలియజేసారు.

## మీకోసంలో మూడు అర్జీలు : ఆర్డీవో అఖిల

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**



రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలీయజేసారు. ఈసందర్భంగా అంగర గ్రామంలో చెరువు ఆక్రమణ తొలగించుట గురించుట గురించి ఒకటి,రామచంద్రపురం నందు మ్యుటేషన్ కొరకు మరోకటి ,ద్రాక్షారామం గ్రామములో భూమి ఆక్రమణ తొలగించుట గురించి ఇంకో ఒకటి దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్లో ఘనంగా హ్యాపీ క్లబ్ ప్రోగ్రాం



**ప్రజా భూమి ప్రతినిధి – కొత్తపేట**

రావులపాలెం – శ్రీచైతన్య స్కూల్ లో ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు న్యూ అడాప్షన్ ప్రోగ్రాంలో భాగంగా హ్యాపీ క్లబ్ అనే కార్యక్రమం జరిగింది. ఈ ప్రోగ్రాంకు ప్రధానోపాధ్యాయులు జి. జగదీష్ అధ్యక్షత వహించి ఆయన ఉపన్యాసంలో విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని, పెద్దలపట్ల ఎలా గౌరవంగా ఉండాలి, ఇంటి వద్ద తల్లిదండ్రులకు వారి పనులలో కూడా సహాయం చేస్తూ, వారి పను లు వారే చేసుకుంటూ, క్రమశిక్షణగా ఉంటూ, చదువుల పట్ల శ్రద్ధ వహించా లని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా రీజనల్ ఇన్చార్జ్ ఎం వి ఎల్ నరేష్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల తల్లిదండ్రులు వారి అనుభవాలను పంచుకున్నారు. ప్రైమరీ ఇన్చార్జ్ జి బేబీ కుమారి, డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి మూర్తి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి, ఎం.రాజు ఉపాధ్యాయ బృందం పాల్గొని హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## త్వరలోనే విమానయాన సంక్షోబానికి పరిష్కారం

### లోకేష్, రామ్మోహన్ నాయుడు ఎదుగుదలను ఓర్వలేకనే వైసీపీ రాద్ధాంతం – టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం



**ప్రజా భూమిప్రతినిధి – కొత్తపేట**

కొత్తపేట – విమానయాన వ్యవస్థలో ఇటీవల ఏర్పడిన సంక్షోభం క్రమంగా చక్కబడుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం 1,650 విమానాలు నడవగా, రద్దయిన విమానాల సంఖ్య 800 నుంచి 650కి తగ్గిందని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అన్నారు. విమానయాన సంక్షోభంపై నారా లోకేష్ సూచనలు చేయడాన్ని వైసీపీ విమర్శించడం దురుద్దేశపూరితమని సుబ్రహ్మణ్యం మండిపడ్డారు. లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎదుగుదలను వైసీపీ ఓర్చుకోలేక రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. జాతీయ సమస్యలపై లోకేష్ చేసిన సూచనలు సరైనవేనని ఆయన సమర్థించారు. ఎలాంటి సమస్య అయినా రాజకీయ కోణంలో కాకుండా పరిష్కారం దిశగా సూచనలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో లోకేష్, రామ్మోహన్ నాయుడు ఎదుగుదలను సానుకూలంగా చూడాలని సుబ్రహ్మణ్యం కోరారు.

# చేవచచ్చి బ్రతుకుతున్న ప్రజా ప్రతినిధులు

- ఆంధ్రుల త్యాగాలను గుర్తు చేద్దాం
- పాలనను సంస్కరించుకుందాం..
- పూర్తి రాజకీయ మార్పును సాధిద్దాం..
- ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు

**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తిని రగిలిద్దాం . ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను సాధిద్దాం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆంధ్రులను పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ , ఎమ్మెల్యే సభ్యుల్లో అనేకమంది వందల కోట్లకు అధిపతుల మంటు ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నప్పటికి చేవ లేని జీవితాలతో చేవ చచ్చి చట్ట సభల్లో ప్రజల కష్టాన్ని జీతాలుగా తీసుకుంటు సుఖ భోగాలు అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. పార్లమెంట్ లో ఏ ఒక్క ఎంపి అయినా ప్రత్యేక హెూదా, విభజన హామీలు కోసం గళమెత్తిన సందర్భాలు ఉన్నాయా ... అని ప్రశ్నించారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ సాధన కోసం, డివిజన్ తో కూడిన రైల్వే జోన్ , రామాయపట్నం మేజర్ పోర్ట్ , పూర్తిస్తాయి ప్రభుత్వ సంస్థగా కడప ఉక్కు ఫ్యాక్టరి , క్యేప్టివ్ మైన్స్ తో గల పూర్తి స్థాయి ప్రభుత్వ సంస్థగానే విశాఖ ఉక్కు నిర్వహణ , హైదరాబాద్ లోగల సుమారు లక్ష కోట్లు పైబడిన 52% , 48% నిష్పత్తి వాటా గల విభజన ఆర్థిక వాటా , 38 వేల కోట్ల కాకినాడ పెట్రో కెమికల్ కంపెక్స్ , ఇంకా అనేక విభజన హామీల కోసం ఆంధ్రప్రదేశ్ నుండి పార్లమెంట్ లో గళమెత్తిన ఏ ఒక్క ఎంపి అయినా ఉన్నారా ! అదే స్థాయిలో ఆంధ్ర రాష్ట్ర ఎమ్మెల్యే లు సైతం మన ఎంపి లతో సమానంగా పోటి పడుతూ ప్రజల కష్టాన్ని జీతాలుగా తీసుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్ర ఘన చరిత్రను , ఆంధ్రుల త్యాగాలను, ఆంధ్రుల పౌరుషాన్ని , వారి ఆగ్రహాన్ని గుర్తు చేయాల్సిన సమయం ఆశన్నమైనదన్నారు. మన ఎంపి లు, ఎమ్మెల్యే ల కన్నా సర్పంచ్ లు, కౌన్సిలర్స్ కొంతమేరకు ఆత్మభిమానంతో ప్రజలకు అందుబాటులో వుంటు వారి భాద్యతలను నిర్వహిస్తున్నారని , ఎమ్మెల్యే, ఎంపి ల్లో మార్పు రాకపోతే మరో నేపాల్, శ్రీలంక ఉద్యమ



తిరుగుబాట్లు తప్పవని, ఇకనైనా ప్రత్యేక హెూదా , విభజన హామీల కోసం పార్లమెంట్, అసెంబ్లీలో గల మెత్తాలో.. లేదో..నేతలే నిర్ణయించుకోవాలని ఆయన హెచ్చిరించారు ఆంధ్రుల మోనం , సహనం ఆంధ్ర రాష్ట్ర సంపదను, మన బిడ్డల భవిష్యత్ ను దోచుకోవటానికి మనమే మార్గం చేస్తున్నట్టుగా వుంది . ప్రస్తుత పాలకుల్లో ప్రధాన నేతలకు ఆంధ్రప్రదేశ్ మట్టి వాసన తెలవదు. రాజకీయాలను మాత్రమే ఆంధ్ర రాష్ట్రంలో సాశిస్తుంటారు. వీరి నివాసాలు , ఆస్తులు, వ్యాపారాలు మొత్తం ప్రక్క రాష్ట్రం లోనే . వీరికి అవసరం అయినప్పుడు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతు సొంత ప్రయోజనాలు పొడుతున్నారు . కేసీఆర్ వంటి వారి విష వారసులను అవసరం మేరకు రెచ్చ గోడుతూ ఇరు రాష్ట్రాల మధ్య అగ్గి రాజేస్తు వారి సొంత రాజకీయ ప్రయోజనాలను సాధించుకుంటున్నారు . ప్రస్తుత పాలకులకు ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ , ఆత్మగౌరవం కన్నా వారి కుటుంబాలకు తర తరాలు తరగని ఆస్తులు , రాజకీయ అధికారమే ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ ను సర్వనాశనం చేస్తున్నారు. హైదరాబాద్ నడిబొడ్డున రవీంద్ర భారతి స్టేడియం వద్ద ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహం విషయంలో ఒక ప్రాంతీయ మీడియా ముసుగు ఉన్మాది జరిపిన దాడి ని తెలంగాణా , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో ఏ ఒక్కరు ఖండించకపోవటం వారి విష రాజకీయాలకు నిదర్శనం . ఆంధ్ర రాష్ట్రంలో గల అపార సంపదను ఇతర రాష్ట్రాల రాజకీయ అవసరాలకు దోచిపెట్టడానికి , మన ఆంధ్రుల శ్రమను సొంత మార్గాలకు దారి మళ్ళించుకోవటానికి మాత్రమే ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు . ఆంధ్ర రాష్ట్రం నుండి ప్రాతినిత్యం వహిస్తున్న ఎంపి లు, ఎమ్మెల్యే లు సొంత నియోజకవర్గాల అభివృద్ధికి ఏ మాత్రం ఉపయోగం లేదు . కనీసం ఇంటి పనిమనిషి కి వున్న విశ్వాసం కూడా మన రాష్ట్రం నుండి చట్ట సభల్లో ప్రాతినిత్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులకు లేక పోతుందని ఆయన తీవ్ర ఆవేదన చెందారు . పూర్తి స్థాయి రాజకీయ మార్పుతో ఆంధ్రప్రదేశ్ లో సంపదను సృష్టిద్దాం , సంపదను సాధిద్దాం . భూమి హక్కును సామాన్యుల సొంతం చేద్దాం . గతించిన ఆంధ్ర రాష్ట్ర పౌరుషాన్ని ఢిల్లీ పాలకులకు రుచి చూపిద్దాం. బానిసలుగాను , నిరు పేదలగాను, అంటరాని వారిగాను బ్రతకటం కన్నా బిడ్డల అభ్యున్నతి కోసం , ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం పేదరికం లేని సమాజాన్ని సాధించుకుందాం . ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రగతికి పదంలో నడిపిద్దాం . చేవ లేని, పౌరుషం లేని , సత్తా లేని నర్తనశాల నేతలకు జై జేలు కొట్టటం మానేసి సమర్థులైన నేతలకు పట్టం కట్టి ఇన్నాళ్ళు చట్ట సభలకు పట్టిన కళంకాన్ని తుడిచిద్దాం . కదలి వలే ఉప్పొంగిన ఆంధ్రుల పౌరుషాన్ని కదలి కెరటాలకు చూపిద్దాం . ఆంధ్ర రాష్ట్ర నేతలు మాత్రమే పౌరుషం చచ్చి బ్రతుకుతున్నారు . ఆంధ్రులు కారు అని యావత్ ప్రపంచానికి చాటిచెప్పుదాం . మన రాష్ట్ర సంపద మనది కావాలి . ఇతరుల దోపిడీకి కాదు అని నిరూపిద్దాం . ఆంధ్రుల మంచితనాన్ని అగౌరవ పరిస్తే ఆధ్రుల తిరుగుబాటు దేశ వ్యాప్తంగా ఆదర్శం కాగలదని ఆయన సూటిగా హెచ్చిరించారు.పూర్తి స్థాయి రాజకీయ మార్పు ఆంధ్రప్రదేశ్ లో మొదలవుతుందని , దొరల పాలనకు చమరగీతం తప్పదని , పాలనను ములాల్లో నుండి సంస్కరించుకుంటామని , ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ కట్టప్పలకు కాలం చెల్లే రోజులు దగ్గరపడ్డాయని గుర్తు చేసారు . ఆంధ్రప్రదేశ్ లో గల 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లోను జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తిని తీసుకొస్తామని , ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ ను సంపన్న రాష్ట్రంగా నిరూపించటం తధ్యమని, జై ఆంధ్ర నినాదం స్వాతంత్ర్య పోరాటానికి నాందిగా నిలిచిన వందేమాతరం అనే వజ్ర సంకల్పంగా ఆంధ్రులు బావించే రోజులు ముందు ముందు వున్నాయని , 2029 నాటి చట్ట సభల్లో సమర్థులైన యోధులు ప్రాతినిత్యం వహించటం ఖాయమని , ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కేరఫ్ హైదరాబాద్ వ్యాపార రాజకీయ పార్టిలు కనుమరుగవ్వటం తప్పదని , జై ఆంధ్రప్రదేశ్ , సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదం ప్రతి ఆంధ్రుడి గురుతర బాధ్యతగా చేతబూనే విధంగా ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ దిశగా ఇప్పటికే ఎంతో మంది స్వచ్ఛమైన ఆంధ్రుల తోను , యువత తోను సంప్రదింపులు విస్తృతంగా జరుగుతున్నాయని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ధీమా వ్యక్త పరిచారు. సభకు ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు ..ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి, ఎమ్ డి హుస్సేన్, దుడ్డే సురేష్, బర్ల సతీష్ , దోషి నిషాంత్ , వాడపల్లి జ్యోతిష్, గుడ్ల సాయి దుర్గాప్రసాద్ , దుడ్డే త్రినాద్, బసా సోనియా , వల్లి శ్రీనివాసరావు, యర్రా బాలమురళి కృష్ణ , అల్లాడ రమేష్ , మాసా అప్పాయమ్మ, సుంకర వెంకట భాస్కర రంగారావు, కాకర ప్రసాద్, కూరాకుల నాగమణి, కందివలస రమణ, కందివలస హైమావతి, మేకల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొనియున్నారు.

## డిసెంబర్ 11 మాదిగల ఆత్మీయ కలయిక



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

డిసెంబర్ 11వ తేది అమలాపురం కొంకాపల్లి సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరగబోవు "మాదిగల ఆత్మీయ కలయిక" కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు అమలాపురం పట్టణంలోని ప్రీతి లాడ్జిలో సోమవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాదిగ సోదరులు సోదరీ మణులు అక్క చెల్లెలు ఆడపడుచులు అందరూ డిసెంబర్ 11వ తేదీ ఉదయం 10 గంటలకు అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణం లో నిర్వహించే "మాదిగల ఆత్మీయ కలయిక"కు పార్టీలకు అతీతంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి మాదిగ సోదరులు భారీ ఎత్తున తరలివచ్చికార్యక్రమాన్ని విజయవంతం చేసి మాదిగల ఐక్యతకు నిరూపించుకొని తద్వారా రాజకీయంగా, సామాజికంగా ఎదుగు దలకు అందరూ కృషి చేయాలని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవీందర్, మడికి శ్రీరాములు, బడుగు శ్రీను, పలివెల మోహన్ రావు, పలివెల నాగేంద్రప్రసాద్, ఆకుమర్తి దుర్గారావు, ఆనంద్ శేఖర్, మల్లవరపు శ్రీను, ఉందుర్తి ప్రసాద్, ఆకుమర్తి సత్యనారాయణ, రాయి ధనరాజు, ఉండ్రాజవరపు చిన్న,ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దంసూరి,%శ్రీ% ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్ సవరపు భైరవమూర్తి, ఎంఎస్పి డిస్టిక్ రిప్రజెంటేటివ్ ఎన్. సత్యనారాయణ,ఎం పి ఎస్ డిస్ట్రిక్ట్ రిప్రజెంటేటివ్ ఆకుమర్తి మోహన్, మంద రామకృష్ణ, ఉండవల్లి ఎలియా, గంపల ప్రసాద్, చుట్టుగుల్ల కిషోర్, పెదపూడి శ్రీను, నేదునూరి నేతనీల్, ముసూడి నరసింహ మూర్తి, సిహెచ్ రాధాకృష్ణ, ముసూడి బాలాజీ, ప్రేమ్ కుమార్, ఎల్ ప్రసాద్,సిహెచ్ సురేష్, కె రాఘవులు, కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## బిజెపి నేత సతీష్‌రావుకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు పరామర్శ

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు తల్లి ద్రాక్షారామ నాటక కళా పరిషత్ పూర్వపు అధ్యక్షుడు దివంగత నాగిరెడ్డి సత్యనారాయణ బార్య నాగమణి పరమపదించిన సందర్భంగా బిజెపి నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు హసన్ బాద గ్రామంలో సర్పంచ్ సతీష్ రావును వారి స్వగృహంలో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరితో పాటు రామచంద్రపురం వైస్ ఏం.పి.పి నరాల రాజ్యలక్ష్మి,ద్రాక్షారామ సర్పంచ్ అరుణ, అన్నాయిపేట సర్పంచ్ పెద్దిరెడ్డి రామకృష్ణ,ఉప సర్పంచ్ చల్లా బుజ్జి, ద్రాక్షారామ పి.ఏ.సి.ఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ ముప్పనపల్లి గణేష్,సభ్యులు,పెమ్మిరెడ్డి మురళీ, రిపోర్టర్ గణేష్,రామచంద్రపురం మండలం బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ,రామచంద్రపురం బిజెపి పట్టణ అధ్యక్షుడు దునే శ్రీను,యువ మోర్చ నాయకులు కళ్యాణ్,తోలేటి సూర్య, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు,రామచంద్రపురంమండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి,బిజెపి తూర్పుగోదావరి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్,ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు,వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పరామర్శించారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు, శారీరక దారుఢ్యం

### విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేసిన మంత్రి సుభాష్

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**



క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు , ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాల , ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసనశెట్టి సుభాష్ చేతుల మీదుగా రూ. 66 వేల విలువైన క్రీడా పరికరాలు అందజేశారు. కాకినాడ రోటరీ క్లబ్ చైర్మన్ తడాల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి), మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఈ క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం చదువుతో పాటు, క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి, ఎంఈఓ వీర్రెడ్డి , రోటరీ క్లబ్ సభ్యులు బ్లూ స్టార్ రాజా, ముమ్మిడి సత్యనారాయణ, అంకూరి సురానా, డాక్టర్ రేణుక, ఉడుముడి సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, శివాలయం టెంపుల్ చైర్మన్ గణేష్ శర్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, టేకుమూడి సత్యనారాయణ , అన్నయ్య పేట గ్రామ టిడిపి అధ్యక్షుడు మంగా కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుతదితరులు.

## బాధితునికి రూ.10 వేలు సాయం అందించిన కుంచే రమణారావు



**ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంకి చెందిన దోని పాటి చిన నాగేశ్వరరావు కుమారుడు సత్యనారాయణ కిడ్నీ పాడై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కిడ్నీ బాధితుడు సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గ సీనియర్ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సోమవారం సత్య నారాయణకు వైద్యం నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహా యాన్ని అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ సభ్యులు గుంట్రు చిట్టి బాబు, కాశి శ్రీరామ్, గొల్లపల్లి వెంకటే శ్వరరావు, పెయ్యల పల్లయ్య, గొల్లపల్లి ఏడుకొండలు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పందిరి సుబ్బరాజు,నేలపూడి సుగంధ కుమార్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు, పరమట రాజేష్, పోలినాటి భీమేష్, పరమట మురళి, బుదితి మణికంఠ,విప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల ఆందోళన



**ప్రజాభూమి ప్రతినిధి – మామిడికుదురు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా సోమవారం మామిడికుదురు డిసిసిబి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిసిసిబి మేనేజర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. వీరి యొక్క ప్రధాన డిమాండ్లుగా జి. ఓ. 36 వెంటనే అమలు చేయాలని, 2019, 2024 వేతన సవరణ వెంటనే చేయాలని,2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని, సొసైటీ లాభ, నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని డిసిసిబి మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పలు సొసైటీలకు చెందిన సెక్రటరీలు అడబాల పెద్దిరాజు, సిహెచ్. రమేష్, జి. శ్రీరాములు, సొసైటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మదన గోపాల స్వామి ఆలయ భూములు రీ సర్వే

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

మండలంలోని తాళ్లపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మదన గోపాలస్వామి వారి దేవస్థానమునకు చెందిన భూములు రి సర్వే నిర్వహించారు. ఈ ఆలయానికి చెందిన భూములు 6.42 సెంట్లు పోచవరం గ్రామంలో ఉండగా, సర్వే నిమిత్తం తూర్పు గోదావరి జిల్లా దేవాదాయ శాఖ అధికారి ద్వారా కాకినాడ ల్యాండ్ ప్రొడక్షన్స్ సెల్ అధికార్లు మరియు తాళ్లపూడి మండల రెవెన్యూ సర్వే అధికారులు మరియు దేవాదాయ శాఖ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో సర్వే నిర్వహించారు. య 6.42 సెంట్లు కు సర్వే నిర్వహించగా య 4.00 సెంట్లు ఆలయానికి సంబంధించినది గాను, మిగిలిన భూమి య 2.42 సెంట్లు అర్చక సర్వీస్ ఇనాం భూమిగా గుర్తించారు. య 6.42 సెంట్లు గాను దేవస్థానము వారి లీజు నిమిత్తం య 1.63 సెంట్లు ఉంది. మిగిలిన మొత్తం భూమి పొజిషన్ లోకి తీసుకున్నట్లు ఎండోమెంట్ ఈ.ఓ నామా సూర్య ప్రకాష్ తెలిపారు.



# కిమ్స్‌లో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

### కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

కిమ్స్ లో 3 వ ప్రపంచ తెలుగు మహాసభలు వచ్చే ఫిబ్రవరి 28, మార్చి 1వ తేదీలు ,కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు ,చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో అమలాపురం కిమ్స్ ప్రాంగణం లో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు ఫిబ్రవరి 28 (శనివారం), మార్చి 1 (ఆదివారం) తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు చైతన్య, కిమ్స్ విద్యా సంస్థల స్థాపకులు, చైర్మన్ కె.వి.వి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కిమ్స్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయులసమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రపంచ తెలుగు మహా సభలు మన తెలుగు ప్రజలందరి పండుగగా భావించి ప్రతి ఒక్కరు ఈ మహా సభలు ఘనంగా జరిపేందుకు తమ వంతు తోడ్పడాలని కోరారు. ఈ సభల గోడ పత్రికను నవంబరు 30 వ తేదీన అనేక మంది ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తెలుగు పండితులు, పాత్రికేయులు , తెలుగు భాషాభిమానుల సమక్షంలో ఆవిష్కరించా మని తెలిపారు. గత రెండు ప్రపంచ తెలుగు మహా సభలను రాజ మహేంద్రవరం లో ఘనంగా నిర్వహించా మని, వాటికి తెలుగు ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన, ఆదరణలతో చాలా సంతోషం కలిగిందని, ఈ 3 వ ప్రపంచ తెలుగు మహా సభలను కూడా మరింత ఘనంగా అమలా పురం కిమ్స్ ప్రాంగణంలో నిర్వహిస్తామని చైతన్య రాజు తెలిపారు. అనేక మంది కవు లు, సాహితీవేత్తలు, కళాకారులు,రాజకీయ ప్రముఖులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నామని, విద్యా సాహితీ సమావేశాలు జరుగుతాయని, తెలుగు భాష వికాసానికి



పాటుపడిన అనేక మంది ప్రముఖ పండితులను, కళాకారులను సన్మానిం చడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు నాలుగు వేదికలపై జరిగే ఈ మహా! సభలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని, తెలుగు సాంప్రదాయ కళలు, సాంప్రదాయ పిండి వంటలు గురించి తెలిపే ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, షుమారు లక్ష మందికి పైగా ప్రతి రోజు ఈ కార్యక్రమాలలో పాల్గొంటారని అంచనా అని ఆయన తెలిపారు. పాత్రికేయులను కూడా ఈ మహా సభల నిర్వహణ విషయంలో సూచనలు సలహాలు అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ మహా సభలలో విద్యార్థులకు తెలుగు భాష ప్రావీణ్యం లో అనేక అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద జేయడం ద్వారా చిన్నారులలో తెలుగు భాషాభిమానాన్ని పెంపొందించి భావితరాలకు తెలుగు భాష తియ్యదనాన్ని అందించి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రపంచ తెలుగు మహా సభలు అత్యంత వైభవంగా, ఎప్పటికీ చరిత్రలో నిలిచి పోయేలా నిర్వహించాలని తమ ఆకాంక్ష అని, ఈ మహా యజ్ఞానికి తెలుగు వారందరు తెలుగు వారి పండుగగా భావించి, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రావులపాలెంలో వైఎస్ఆర్సిపి జిల్లా సమన్వయ సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సి, రీజనల్ కో- ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం రావుల పాలెం మండలం, రావులపాలెం గ్రామంలో సోమవారం సి ఆర్ సి ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి ప్రతిపక్ష నేత, ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. రివ్యూ మీటింగ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేఖపల్లి గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పోలవరం ముంపులో చేర్చాలి



ప్రజాభూమి, ప్రతినిధి - వి.ఆర్.పురం

రేఖపల్లి గ్రామం ను ఒక యూనిట్ గా తీసుకొని పోలవరం ముంపులో చేర్చాలి అని స్తానిక సర్పంచ్ పూణెం సరోజినీ, అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రేఖపల్లి గ్రామ పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రజలు ధవళేశ్వరం పోలవరం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వి. అభిషేక్ నీ కలిసి నిర్వాసిత ప్రజల సమస్యలను ఆయనకు వివరించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. దీనికి పోలవరం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేల చూస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి సత్తిబాబు, మాచర్ల గంగులు, ఎంపిటిసి పూణెం ప్రదీప్ కుమార్, చిక్కాల బాలు, చీమలకాంతారావు, పంకు సత్తిబాబు, త్రినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## రామా ఆప్టికల్స్ సీజ్ కోర్టు ఉత్తర్వులతో సీళ్ళు తొలగింపు...



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

స్థానిక మెయిన్ రోడ్డులో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న విడోస్ హెూమ్ భవనంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో 4 షాపులను అద్దెకు తీసుకుని వ్యాపారం చేస్తున్న పాతదారుడు అద్దె బకాయిలు పెరగడంతో అనేక సార్లు నోటీసులు పంపించినా స్పందించక పోవడంతో ఇటీవల దేవాదాయ శాఖ అధికారులు షాపులను సీజ్ చేశారు. ఈ మేరకు చర్యలు దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలపై చేపట్టినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్ సోమవారం తెలిపారు. నోటీసులు అందజేసిన తర్వాత కూడా బకాయి చెల్లింపులపై స్పష్టత రాకపోవడంతో చట్టపరమైన విధానంలో తాము షాపులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అయితే పాతదారుడు న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా కోర్టు మొత్తం వివరాలను పరిశీలించి విడుదల ఆర్డర్ జారీ చేసింది. న్యాయ స్థానం ఉత్తర్వుల మేరకు సోమవారం వారం పంచానామా పూర్తి చేసి, అధికారుల సమక్షంలో షాపుల సీళ్ళను తొలగించి తిరిగి పాతదారుడికి అప్పగించారు.దీనితో పాతదారుడికి ఊరట లభించడమే కాక, న్యాయం పట్ల నమ్మకం మరోసారి నిలదొక్కుకున్న ఉదాహరణగా ఈ ఘటన నిలిచింది. పరస్పర వివాదాలు ఉన్నప్పటికీ చట్టం ముందు అందరూ సమానమని, న్యాయం ఎప్పుడూ నిరూపితమైన వాస్తవాల ఆధారంగానే పని చేస్తుందని ఇది స్పష్టం చేస్తోంది. దేవాదాయ శాఖ చేపట్టిన చట్టపరమైన చర్యలు పాతదారుడు కోర్టు మార్గంలో సాధించిన న్యాయం రెండూ కలిసి వ్యవస్థ పారదర్శకతను సూచిస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.

### గొల్లప్రోలులో క్రైస్తవ ప్రార్థన మందిరాలు మూసివేత వివాదంప్రార్థన మందిరాలపై

# క్రైస్తవ సంఘాల ఆందోళన తీవ్రరం



ప్రజాభూమిప్రతినిధి - కాకినాడ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతినిత్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం లోని గొల్లప్రోలు గ్రామం లోని కొత్తపేటలో గత నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్న క్రైస్తవ ప్రార్థనా మందిరాల చుట్టూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం ప్రార్థన జరుగుతున్న సమయంలోనే కొందరు స్థానికులు, వారిలో విశ్వహిందు పరిషత్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు కూడా ఉన్నారని క్రైస్తవ సంఘాలకు చెందిన ప్రతినిధులు ఆరోపించారు. వారు అకస్మాత్తుగా ప్రార్థనా మందిరంలోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసే విధంగా దౌర్జన్యానికి పాల్పడ్డారని సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన అనంతరం పరిస్థితిని సర్దుబాటు చేసే ప్రయత్నం జరగకముందే, పోలీసులు, రెవిన్యూ అధికారులు ముందస్తు నోటీసులు లేకుండానే చర్చ్‌కు తాళాలు వేసి మూసివేసినట్లు ఆరోపణలు రావడం స్థానిక క్రైస్తవ సమాజం తీవ్ర ఆవేదనకు గురయ్యేలా చేసింది. చర్చ్ గుమ్మానికి ప్రభుత్వ నోటీసులు అతికించి అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారని సంఘం స్థానిక మీడియా కి తెలిపింది. ఈ ఘటన మూలంగా గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొనగా, దశాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్న రెండు వర్గాల మధ్య అనుమానాలు, విభేదాలు పెరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ సంఘాలు తమ దేవుడ్ని ఆరాధనా చేసుకొనే హక్కును ప్రభుత్వ అధికారులు రక్షించండి అంటూ సోమవారం జిల్లాలోని అన్ని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు కలసి జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ వ్యథను వివరించారు. ముందస్తు సూచనలు లేకుండా ప్రార్థనా మందిరాన్ని మూసివేయడం చట్టపరంగా తప్పు అయినా దాదాపు 40 ఏళ్లుగా సాగుతున్న ప్రార్థనలను నిలిపివేయడం మతపరమైన స్వేచ్ఛకు భంగం కలిగిందని వారు జిల్లా కలెక్టర్ కు వివరించారు కలెక్టర్ వారి సమస్యను శ్రద్ధగా విని, విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి రెండు వర్గాలూ హాజరయ్యే శాంతి కమిటీ నిర్వహించి సమస్యను శాంతియుతంగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ ముసలే, స్థానిక సంఘం సేవకులు ఇశ్రాయేలు, రాజుబాబు, ప్రభు కుమార్, మాదేపల్లి చిన్నా తదితరులు ఉన్నారు.

## కాకినాడ జిల్లాలో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాల పురోగతిపై ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ

విజన్ యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి నిర్దేశించినకీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపీఐ) వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మానీషా ఇతర శాఖల జిల్లాస్థాయి అధికారులతో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులలో జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, తమ శాఖలకు సంబంధించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కెపీఐ)



కింద నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సక్రమంగా వివరాలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, సీపీవో పీ. త్రినాథ్ ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాచారం కేసులో నిందితులను రోడ్డు మీద నడిపించుకుంటూ న్యాయస్థానంలో హాజరు పరిచిన పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఏలూరు 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన అత్యాచార కేసులో నిందితులను ఏలూరు 2వ పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. చట్టం పట్ల భయాన్ని పెంచేందుకు, నిందితులను బహిరంగంగా నడిపించుకుంటూ న్యాయస్థానం ఎదుట పోలీసుల రక్షణ మధ్య కోర్టులో హాజరు పరిచారు. నిందితులు 1) పులిగడ్డ జగదీష్‌బాబు, 2) లావేటి భవానీ కుమార్ ఏలూరు 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న యువతి పై దాడి చేసి, అత్యాచారానికి పాల్పడిన కేసులో వీరిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఏలూరు 2వ పట్టణ పోలీస్ అధికారులు కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు బాధితులకు న్యాయంపై విశ్వాసాన్ని పెంచడానికి, అలాగే సమాజంలో చట్టం పట్ల భయాన్ని కలిగించడానికి, ఏలూరు 2 వ పట్టణ పోలీస్ సిబ్బంది నిందితులను పోలీస్ స్టేషన్ నుంచి బహిరంగంగా



నడిపించుకుంటూ గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. రౌడీ షీటర్లు, రౌడీయిజానికి, లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని ఏలూరు 2వ పట్టణ పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు.

## కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలంటు రోడ్డు ఎక్కిన బాధితులు

-జగ్గయ్యపేట కోదాడ రోడ్డులో నిరసన



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నగరాన్ని,, చుట్టుపక్కల ప్రాంతాలను కాలుష్యంతో ముంచేత్తు తున్నటువంటి కెమికల్ ఫ్యాక్టరీల మీద చర్యలు తీసుకోవాలంటూ జగ్గయ్యపేట కోదాడ రోడ్డు లో ఎన్‌ఎస్పి కాలనీ వ ద్ద ఆ ప్రాంత వాసులు రోడ్డు పైకి వచ్చి నిరసన తెలియజేశారు. సోమవారం పట్టణ సరిహద్దు ప్రాంతాలైన శాంతినగర్,.విష్ణు ప్రియా నగర్.. ఆటోనగర్... డివిఆర్ నగర్ ప్రాంత వాసులు ఈ నిరసన తెలియజేశారు. ఈ నిరసనలోముఖ్యంగా అధికార పార్టీకి చెందిన ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఆ ప్రాంతంలో నివసించే వైద్యులు సైతం, రోడ్ల మీదకు వచ్చి నిరసన లో పాల్గొనడం విశేషం. రాత్రిపూట విషవాయువులతోటి ఊపిరందుక, వెళదామంటే హాస్పిటల్స్ తలుపులు తెరవక, ఏమి చేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని తమ నిరసన తెలియజేయడానికిఉదయాన్నే రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని వారు వివరించారు. 15 సంవత్సరాలుగా ఈ కాలుష్యం నరకాన్ని అనుభవిస్తూ, కిడ్నీలు పోయి, ఊపిరితిత్తుల పోయి, మానసికంగా నలిగిపోయి, కీళ్ల నొప్పుల తోటి, శ్వాసకోశ సమస్యల తోటి,క్యాన్సర్లతోటి డబ్బుకు డబ్బులు పోగొట్టుకుంటూ, ప్రాణాలు పోగొట్టుకుంటున్నటువంటి జగ్గయ్యపేట ప్రజలు, అధికారుల నాయకుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా కర్మాగారాల కాలుష్యాన్ని నియంత్రించలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు అధికారులు అందరూ ఈ ఊర్లో నివసించే వారే.. అందరికీ తెలిసి కూడా నీరు భూమి పూర్తిగా కలుషితమైపోయి, గాలి పీల్చలేక ఊపిరి అందని పరిస్థితులు చూస్తూ కూడా..భూమిలోని యాసిడ్ వల్ల అత్యంత అధిక ఒత్తిడి తోటి జగ్గయ్యపేట నగరాన్ని ఆనుకుని వెళుతున్నటువంటి గ్యాస్ పైపులైను పాడైపోతుంది అని తెలిసి కూడా, అది తుప్పు పట్టి యాసిడ్ వల్ల, బ్లాస్ట్ అయితే ఎన్ని ప్రాణాలు బూడిద ముక్కలుగా మారతాయో ఆలోచించకుండా, ఈ కాలుష్యాన్ని అరికట్టని అధికారులు నాయకులు అలసత్వాన్ని ఇంకా ఎన్నాళ్లు భరించాలంటూ పలువురు ప్రశ్నించారు. భూమి నీరు ప్రకృతిని పాడు చేస్తున్న, దుర్మార్గులను వెంటనే శిక్షించాలని..వారిని పట్టుకోకుండా ప్రజలను బలి చేస్తున్నా అధికారులను కూడా శిక్షించాలని...ఆటోనగర్లో అన్యాయం అయిపోయి షట్టర్లు తాళాలు వేసుకొని పోయిన వందలాది కార్మికులను కాపాడాలని కోరుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. పెద్ద సంఖ్యలో జనాలు కోదాడ రోడ్డులో నిరసనకు దిగటంతో రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు సిబ్బందితో అక్కడికి వచ్చి నిరసన తెలియజేస్తున్న వారికి సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు. ఆ ప్రాంత వాసులు తమ ఇబ్బందులను వివరిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### నిరసనకు మద్దతు తెలిపిన సిపిఎం నేతలు

నిరసన సందర్భంగా సిపిఎం నేతలు ఎస్ నాగమణి ఆధ్వర్యంలో నేతలు నిరసనకు మద్దతు తెలిపి కాలుష్యకారక కర్మ గారాలపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ నిరసనలో ధరణికోట వెంకటరమణ, కళ్యాణం కోటేశ్వరరావు గట్టిది దుర్గా ప్రసాద్, కె ఎస్ ఎన్ ప్రసాద్ మాలంపాటి సురేష్ ,గుత్తా సురేష్, డాక్టర్ బొజ్జ రాజేష్ ,కనపర్తి వెంకటేశ్వరరావు, నర్రా సీతారాములు, వాసిరెడ్డి మహేష్ ,చెరుకూరి రమేష్ ,గద్దె నాని మందడపు శ్రీనివాసరావు, కనపర్తి పద్మజ , డాక్టర్ బొజ్జ సౌమ్య ,సూరపనేని శైలజ చే చెరుకూరి జయశ్రీ, వీరమాచినేని రజని ,గట్టిడి శ్రీదేవి ,మందడపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లను విధిగా ధరించండి మీ కుటుంబాన్ని కాపాడుకోండి

### సిఐ ప్రశాంత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్.పి రాహుల్ మీనా ఆదేశాల మేరకు అమలాపురం రూరల్ సి.ఐ,ప్రశాంత్ కుమార్, ఉప్పలగుప్తం ఎస్.ఐ రాజేష్ వాహనదారులకు అవగాహన కల్పించారు, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహన చోదకులు హెల్మెట్‌లను విధిగా ధరించాలని అమలాపురం రూరల్ సి.ఐ,డి.ప్రశాంత్ కుమార్ సూచించారు. సిరిపల్లి-మునిపల్లి ప్రధాన ఆర్ అండ్ బి రహదారిలో సోమవారం సన్నవిల్లి సెంటర్ వద్ద ద్విచక్ర వాహన చోదకులను ఆపి వారికి హెల్మెట్ వినియో గం ప్రయోజనాలపై అవగాహన కల్పించి వారిచే హెల్మెట్ లను కొనిపించారు. తప్పనిసరిగా హెల్మెట్ లను ధరించాలని తద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ లు మాట్లాడవద్దని వాహన రికార్డులు సక్రమంగా ఉండాలని అలాగే మితిమీరిన వేగంతో వాహనాల నడిపి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని సూచించారు. ట్రాఫిక్



నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ప్రయాణించి క్షేమంగా గమ్యం చేరు కోవాలని నిబంధనలు పాటించని వాహన చోదకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ ప్రశాంత్ కుమార్ హెచ్చరించారు. దీనిలో ఉప్పలగుప్తం ఎస్.ఐ సి.హెచ్.రాజేష్, మరియు ఉప్పలగుప్తం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోవి శారదమ్మ కు నివాళులర్పించిన ఉన్నం వాసుదేవ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు : తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామంలో కోవి శారదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, మృతురాలు పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన బోధన అందించడమే టీచ్ టూల్ లక్ష్యం

### - మండల విద్యాశాఖ అధికారి బాలయ్య



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) నందు రెండు రోజుల టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి బాలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోర్సు డైరెక్టర్ బాలయ్య మాట్లాడుతూ ఈ టీచ్ టూల్ శిక్షణ ద్వారా విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతులు,పిల్లల్లో సృజనాత్మకత పెంపు లాంటి అంశాలు ఎంతో ఉపయోగకరమని,శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధ్యాయులు పాఠశాలల్లో విధిగా టీచ్ టూల్ అబ్జర్వేషన్ చేయాలని ఈ రెండు రోజుల శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని బోధనను మెరుగుపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, సురేష్,గోపి రిసోర్స్ పర్సన్లు సూపర్ పవన్,ఉపాధ్యాయులు సి. ఆర్. ఎం. టి లు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టిన రైలు



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో ఉండే రైల్వే గేట్ దాటుతున్న సమయంలో ఫోన్లో మాట్లాడుతుండగా రైలు ఢీకొట్టి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్తున్న బిలాస్పూర్ ఎక్స్ప్రెస్(12852) ఢీకొట్టడంతో రాఘవయ్యపేటకు చెందిన వంజువాకం బాబు(60) తీవ్రగాయాలకు గురయ్యారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది వచ్చి ఆయనను సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేతి, కాలి గాయాలు తీవ్రంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

## ద్విచక్రవాహనదారుల భద్రతే లక్ష్యం

### హెల్మెట్ అవగాహనతో ప్రాణాలు కాపాడే సేవ

### నాయుడుపేట సీఐ బాబి కృషి ప్రశంసనీయం




ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్ ద్విచక్ర వాహనదారుల ప్రాణ భద్రత కోసం నాయుడుపేట టౌన్ సీఐ బాబి తీసుకున్న ముందడుగు స్థానికంగా చర్చనీయాంశమైంది. హెల్మెట్ ఒక్కటే ప్రాణ రక్షణకు కవచం అన్న సందేశాన్ని ప్రజల్లో పెనవేసే లక్ష్యంతో సీఐ బాబి స్వయంగా రోడ్డు మీదకు వచ్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం విశేషం. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు సోమవారం మేనకూరు సెజ్ ప్రాంతంలో సీఐ బాబి ఆధ్వర్యంలో సుమారు 200 మంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అంశంపై అవగాహన కల్పించారు ప్రత్యేకంగా హెల్మెట్ విక్రేతను పిలిపించి 70 మంది వాహనదారులతో అక్కడికక్కడే హెల్మెట్లు కొనిపించి ధరింపజేయడం ద్వారా సీఐ బాబి ప్రజా భద్రత పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ప్రాణాలు ముందే జరిమానాలు తర్వాత. ప్రమాదాలను అరికట్టాలన్నా, కుటుంబాల్ని కాపాడాలన్నా హెల్మెట్ తప్పనిసరి అని సీఐ బాబి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట టౌన్ ఎస్ఐ ఆదిలక్ష్మి, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా గాన గంధర్వ ఘంటశాల జయంతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పట్టణంలోని కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కళాకారుల ఐక్య వేదిక భవనంలో గాన గంధర్వ ఘంటశాల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందూపురం కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు పూలతోట శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘంటశాల అభిమానులు, స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు, తెలుగు రాష్ట్రాల కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నరేష్ అభిమానులు తదితరులు పాల్గొని ఘంటసాల పాటలను పాడి వినిపించారు. అనంతరం ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, ఘంటసాల తన గానామృతంతో సమాజ హితం కోసం కృషి చేశారన్నారు. ఘంటశాల రచించిన ఎన్నో పాటలు మేధావులను సమాజాభివృద్ధి కి ఆలోచంప చేసే విధంగా ఉన్నాయన్నారు. అనంతరం పలువురు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చలపతి, గాయకులు మల్లేష్, నారాయణ, రామలక్ష్మి, విజయలక్ష్మి, సంపూర్ణ, శోభ, మిమిక్రీ కళాకారులు నారాయణస్వామి, ఉదయ్ కుమార్, రామమూర్తి, నాగభూషణ, మిలిటరీ చలపతి, ఆర్ వి 58 మెలోడీస్ రాజు, మండల విద్యాధికారి గంగప్ప, ఆర్ఐ శివన్న, ప్రదీప్, చరణ్ నందకుకుమార్, దేవాంగం శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నీటి గుంటలో పడి వ్యక్తి మృతి





ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని వాకాడు గొల్లపాలెం ముఖద్వారం మహాలక్ష్మి అమ్మవారి గుడి ఎదురు గా వద్దనున్న నిటిగుంటలో ప్రమాదవశాత్తు పడిన విన్నమాల ఈశ్వరయ్య మృతి చెందాడు. గుంటలో గజ ఈతగాళ్లు గాలింపు చర్యలుచేపట్టగా గుంట అడుగు భాగములో ఈశ్వరయ్య మృతదేహం లభించింది ఈశ్వరయ్య మృతి పట్ల కుటుంబసభ్యులు సోకశముద్రంలో మునిగిపోయారు

## సూళ్లూరుపేట ఏఎంసి కమిటీ మొట్టమొదటి సమావేశం

### -పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజి ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్(తడ)





తిరుపతి జిల్లా తడ మండలం పులివెంద్ర గ్రామంలోని సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోటి రమేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజి ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని నూతన కమిటీ డైరెక్టర్లకు, కార్యాలయ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ మార్కెట్ చుట్ట ప్రక్కల గ్రామాలలోని రైతులకు మార్కెట్ కమిటీ యార్డు ద్వారా అన్ని సహాయ సహకారాలు అందించాలని, అలాగే అభివృద్ధి కూడ జరగాలని తెలిపారు. మన ప్రభుత్వం రైతులకు అందించాల్సిన సబ్సిడీ విత్తనాలు,ఎరువులు సకాలంలో అందిస్తుందని దేశానికి రైతే వెన్నుముక అని ఎమ్మెల్యే తెలిపారు. పై కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓడూరు రవీంద్రారెడ్డి, సర్పంచ్ లక్ష్మి, తెదేపా తడ ప్రెసిడెంట్ పళని, సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబర్లు వెలూరు చంద్రశేఖర్, కొండూరు తెదేపా నాయకులు సుధాకర్ రెడ్డి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సిఐటీయు అఖిలభారత మహాసభలకు విరాళాలతో తోడ్పాటు అందించండి

### ● విశాఖలో డిసెంబర్ 31 జనవరి 4 వరకు మహాసభలు

### ● ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే పోరాటంలో ప్రతి కార్మికుడూ భాగస్వామి కావాలి : దాసరి జనార్ధన్

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :



విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటీయు అఖిలభారత మహాసభలను విరాళాలతో జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ కోరారు సోమవారం పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో సిఐటీయు వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటీయు ఆధ్వర్యంలోని అంగన్వాడీ యూనియన్ నేతలు ఇంద్రాణి, రాజేశ్వరి నాయకత్వంలో షాపుల వద్ద విరాళాల సేకరణ క్యాంపెయిన్ నిర్వహించారు. జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించకుండా కాపాడడంలో సిఐటీయు పోరాటం చారిత్రకమైంది. స్వాతంత్ర్యం పూర్వం నుంచి కార్మికులు సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మికుల కడుపు కోస్తోంది. కార్పొరేట్లకు లాబీగా నిలుస్తోంది అని విమర్శించారు. దేశవ్యాప్తంగా కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా డిమాండ్లుగా కార్మిక చట్టాల పరిరక్షణ ప్రభుత్వ రంగ సంస్థల సాగతీత రైతు పంటలకు మద్దతు ధర వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 పని దినాలు, రోజుకు ?600 వేతనం వంటివి అమలు కావాల్సిందేనని తెలిపారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటీయు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు, మండల నాయకులు మురుగేష్, ముని శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శంకరయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు కృష్ణవేణి, కళ్యాణి, ప్రమీల, శ్రీదేవి, హంస, జయమ్మ, మల్లిక, జ్ఞానమ్మ, జయలక్ష్మి, శివ శంకరి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా నుండి యానాదుల భూములు కాపాడండి

### - చిన్నగొట్టిగల్లు,తహసీల్దార్ కి వినతిపత్రం



ప్రజాభూమిప్రతినిధి – చిన్నగొట్టిగల్లు

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం తహసీల్దార్ భాగ్యలక్ష్మి కి యానాదుల భూమిని కాపాడండి అని సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు జి.చెంగళరాయులు మాట్లాడుతూ చిట్టేచర్ల రెవెన్యూ గ్రామ లెక్క దాకలలో సర్వే నం 940/4 ఒక ఎకరా 6 సెంట్లు మా భూమి కలదు, యాభై సంవత్సరాలుగా మా అనుభవంలో ఉన్నది. ఈ భూమి సి.జె.ఫ్.ఎస్ ఈ భూమి నా పైన 1బి అడంగళ్ పాస్ బుక్ మరియు రైతు భరోసా కూడా వస్తున్నది. ఐదు సంవత్సరాల నుండి చిట్టెచర్ల నగరి గ్రామానికి చెందిన కె.వేణుగోపాల్, టి.ఎన్.సీతాపతి మా భూములను కబ్జా చేసి ఉన్నారు అని ఆరోపించారు. మా భూముల దగ్గరకి పోతే బెదిరించేవారు అని తెలిపారు. నేను నా భార్య పావని భూమి దగ్గరకు పోతే దౌర్జన్యం చేసి,కులం పేరుతో దూషించి,ఈ భూమి నాది అని అంటే నీ అంతు చూస్తాం అని భయాందోళన చేసినారు అని అన్నారు. తరువాత భాకర పేట ఎస్.ఐ.కి పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. తహసీల్దార్ భాగ్యలక్ష్మి కలిసి వినతిపత్రం ఇచ్చారు. మా సమస్యను చెప్పగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే విచారణ జరిపించి మాకు న్యాయం చేస్తాను అని చెప్పడం జరిగింది అని బాధితులు తెలిపారు. రెండు మూడు రోజుల్లో సర్వే చేసి మీ భూమి రికార్డు ప్రకారంగా సర్వే చేసి ఆ భూమి అప్పగిస్తాం అని,యానాదులపై దూషించినా వారిపై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడమైనది అని బాధితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులకు అండగా రాష్ట్ర రైతు కూలీ సంఘం కమిటీ సభ్యులు యం.వెంకటరత్నం,రైతు కూలీ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటరామ రెడ్డి,దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మరియు యానాదులు జి.పావని, పి.లక్ష్మీ దేవి,పి.పాపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతమవుతున్న హిందూపురం జిల్లా ఉద్యమం -త్వరలో ప్రత్యేక కార్యాచరణ

### -అంబేద్కర్ విగ్రహానికి వినతి -ఎమ్మెల్యే స్పందించాలని విజ్ఞప్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలన్న ఉద్యమం ఉధృతమవుతోంది. గతంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇచ్చిన హామీ మేరకు హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు స్థానిక ఇందిరాపార్కు లో సమావేశమై ప్రత్యేకంగా చర్చించారు. న్యాయవాది ఇందాద్ అధ్వర్యంలో బహుజన సమాజ్ నాయకులు శ్రీరాములు అధ్యక్షతన సామాజిక సేవకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ నేతృత్వంలో దాదాపు 25 ప్రజా సంఘాలు సమావేశమై చర్చించారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ కు వెళ్లి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు పూల మాలవేసి వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ స్వయంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో హిందూపురం జిల్లా కోసం ఉద్యమించారని, రాష్ట్రంలో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే హిందూపురం జిల్లా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హామీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల కోసం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ, హిందూపురాన్ని ఒక్కసారి కూడా పరిశీలించకుండానే, ప్రజల అభిప్రాయాలు, వినతులు సేకరించకుండానే విజయవాడలో కూర్చుని మూడు జిల్లాలను ప్రకటించడం పూర్తిగా అన్యాయంగా ఉందన్నారు. హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు అవసరమైన అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కలిగి ఉన్న నగరమని తెలిపారు. 3 లక్షలకు పైగా జనాభా, జిల్లాగా ఏర్పడడానికి అర్హతలను పూర్తిగా సాధించిన ప్రాంతమని చెప్పారు. అయినప్పటికీ మంత్రుల సబ్ కమిటీ వీటిని పరిగణలోకి తీసుకోకుండా కొత్త జిల్లాలను ప్రకటించడం హిందూపురం ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేసినట్లేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సబ్ కమిటీ హిందూపురానికి వచ్చి ప్రజల అభిప్రాయాలు తీసుకొని, వాస్తవ పరిస్థితులను చూసి, హిందూపురం జిల్లాను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హిందూపురం జిల్లా చేయాలని పదేపదే డిమాండ్ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ మాటను ఈ పట్టణ ప్రజలు అసలు మరచిపోలేదని, ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వమే అధికారంలో ఉందని, బాలయ్య ఇచ్చిన మాట నిలబెట్టుకునే సమయం ఆసన్నమైందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి హిందూపురం జిల్లాను ప్రకటించేలా కృషి చేయాలని ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. హిందూపురం జిల్లా కేంద్రం సాధన సమితిగా ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాల సమక్షంలో హిందూపురం జిల్లా కేంద్రం సాధనకు త్యాగాలకు సిద్దమని, కార్యాచరణ కు హిందూపురం జిల్లా కేంద్రం సాధన సమితి కమిటీ ఏర్పాటు చేసి హిందూపురం జిల్లా కేంద్రం సాధనకు ఉద్యమం కొనసాగిస్తామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు నాగరాజు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రవికుమార్, కుల వివక్ష పోరాట సమితి, ఎంఐఎం పార్టీ నాయకులు, ఎస్డీపీఐ పార్టీ నాయకులు, ఎరుకుల హక్కుల సంఘం ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జమీల్, వైస్సార్సీపీ నాయకులు అమానుల్లా, న్యాయవాదులు రామచంద్ర రెడ్డి, వన్నేరువప్ప , విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, చంద్ర శేఖర్ రెడ్డి, కదరిష్, వంశీ ఉదయ్ కుమార్, శ్రీరాములు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కోర్సులు చేస్తే తక్షణ ఉపాధి

### -శాంతా విద్యాసంస్థల ప్రొఫెసర్ పవన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఇంటర్మీడియట్ లో బైపిసి పూర్తి చేసుకున్న అభ్యర్థులు డిగ్రీలో మెడికల్ సంబంధించిన కోర్సులు పూర్తి చేసుకుంటే తక్షణ ఉపాధి లభిస్తుందని శాంతా విద్యాసంస్థల కార్డియా కేర్ ప్రొఫెసర్ పవన్ విద్యార్థులకు సూచించారు. సోమవారం శాంతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలతో పాటు ఐకాన్ జూనియర్ కళాశాల, శ్రీ విద్యానిధి, ఎల్ ఆర్ జి జూనియర్ కళాశాలల్లో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డిగ్రీలో మెడికల్ కోర్సులు ఎన్ని ఉన్నాయి, అవి చేయడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పవన్ విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థులు డాక్టర్ కావాలని బైపిసి లో చేరి ఎంతో కష్టపడి నీట్ పరీక్షకు సిద్ధం అవుతారని, అయితే దురదృష్టవశాత్తు నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ అనుకున్న ర్యాంకులు రాకపోవడంతో మెడికల్ సీట్ రావడం కష్టంగా మారుతుందని తెలిపారు. డిగ్రీలో బీఎస్సీ నర్సింగ్ తో పాటు కార్డియాకేర్, బి ఫార్మసీ, అనీస్థిషియా, రేడియాలజీ, ఆప్తమాలజీ, ఎక్సరే టెక్నాలజీ, ఎం.ఎల్.టి, ఫిజియోథెరపీ ఇలా ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కోర్సులు పూర్తి చేస్తే తక్షణ ఉపాధి లభించడంతోపాటు డాక్టర్ అయ్యామన్న సంతృప్తి కూడా లభిస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కలలను సాకారం చేయడం కోసం డాక్టర్ సుధాకర్ సారథ్యంలో రాజీవ్ గాంధీ విశ్వవిద్యాలయం అన్ని అనుమతులతో శాంతా విద్యాసంస్థలను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విద్యా సంస్థ హిందూపురం నియోజకవర్గానికి సమీపంలో పెరేసంద్ర వద్ద ఉందన్నారు. శాంతా విద్యాసంస్థల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న వారితో పాటు ఇంటర్ బైపీసీ పూర్తి చేసుకున్న వారికి అవసరమైన అన్ని మెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో పాటు బడుగు, బలహీన వర్గాల వారు ఈ కోర్సుల్లో చేరి వారి డాక్టర్ కావాలన్న సంకల్పాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. ఆయనతోపాటు ప్రొఫెసర్ బిందు, ఆయా కళాశాలలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ఫలితాలతో రైతు ఆదాయం పెంపు

### - ఎరువుల సమతుల వాడకంపై అవగాహన

### పిచ్చాటూరులో కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు : పిచ్చాటూరు మండలంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా నేలలోని పోషకాలు ఎలావున్నాయో తెలుసుకొని, ఆ ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేస్తే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. దీతో ఆహార భద్రత, ఆరోగ్య భద్రత సాధ్యమవుతుందని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సంజీవ రెడ్డి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష ఫలితాల కార్డుల ఆధారంగానే తమ పంటలకు ఎరువుల మోతాదులను నిర్ణయించుకోవాలని సూచించారు. ఇది పర్యావరణానికి మేలు చేసి, నేల శక్తిని కాపాడుతుందన్నారు. ఖరీఫ్-2025లో రైతులు తమ పొలాల మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా పరీక్షకు పంపిన వారు, సంబంధిత కేంద్రాల నుంచి భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక పొందాలని, వాటి ఆధారంగానే ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, తిరుపతి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.